PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA – Regd. No. H/HD 231 – Licenced to post Without prepayment — హైదరాబాదు – సోమవారం – 6-5-1985 సంపుటం – 72 – సంచిక: 35 – పుటలు: 8 – వెల: 70 పైసలు ★ HYDERABAD EDITION

అమృతాంజన్ గ్రేప్ మిక్స్చర్

కావలసుంది పూడిక రాళ్లపైకి తీయు క్రేను
* 60 మంది కూలీలు చేయు పని గంటలో చేయవచ్చు.
* 5 HP మోటారుచే గాని 5 HP ఆయిల్ యింజన్‌తో గాని నడుపవచ్చును.
రయాదు చేయువారు:
కర్షక్ ఇండస్ట్రీస్,
శత్రినాథ్, లాల్‌దర్వాజ, హైదరాబాద్.
ఫోన్స్: 521680 & 524038

ధరలు పెంచేవారిపైకఠినచర్య: ప్రధాని

న్యూఢిల్లీ, మే 5:

కాంగ్రెసు (ఐ) సోషలిస్టు విధానానికి కట్టుబడి ఉంటుందని ప్రభుత్వ రంగానికి ప్రాధాన్యతనిస్తుందని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఏ.ఐ.సి.సి. [ఐ] ముగింపు సమావేశంలో ప్రకటించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు ఆదివారంనాడు ముగిశాయి.

నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతున్న స్వార్థపరులను ప్రధాని గట్టిగా హెచ్చరించారు.

దారిద్ర్య నిర్మూలనకు మరింత చురుకైన ఆశించిన ఫలితాలనిచ్చే కార్యక్రమాలను ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలను ఎక్కువగా పనులను కేటాయిస్తామని ఆయన తెల్పారు.

తాను అధ్యక్షత వహిస్తున్న పార్టీయే అసలైన కాంగ్రెసు అని భారత్‌లోని 70 కోట్ల ప్రజలు నమ్మారు అసలైన కాంగ్రెసు అని భావిస్తున్నారని ఆయన నొక్కి చెప్పారు.

ఈ పార్టీయే అసలైన కాంగ్రెస్‌గా ఉంటుందని ఆయన ప్రకటించినప్పుడు సభలో పెద్దపెట్టున హర్షధ్వానాలు చెలరేగాయి.

శ్రీమతి ఇందిరాగాంధీ పేరిట ఈ ఏడాది నుండి జాతీయ సమైక్యతా అవార్డును ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీ గాంధి సభికుల హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. అంతకు ముందుమాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. బ్రహ్మానందరెడ్డి ఇటువంటి అవార్డును ఏర్పాటుచేయాలని మానిచి ఉన్నారు.

పార్టీ ఎన్నికలు

పార్టీ వ్యవస్థాగత ఎన్నికలు సత్వరం కొత్త జాతీయ ఆదారంగా వచ్చే ఏడాది ప్రారంభంలో జరుగుతాయని శ్రీ రాజీవ్ ప్రకటించారు.

కాంగ్రెస్ (ఐ) సోషలిస్టు వంథానుండి ఎన్నడూ వెనక్కి మళ్ళదని ఆయన తెల్పారు. కాంగ్రెస్ దళితవర్గాల స్థితిగతులను మెరుగుపరచడానికి గరిష్టస్థాయిలో చేయగలిగినదంతా చేసిందని, ఇకముందు కూడా తన కృషిని కొనసాగిస్తుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వరంగంలో అనేకలోపాలున్నయని ఆయన తెల్పారు. ఆ లోపాలను తొలగించి ప్రజలకు ప్రయోజనంచేకూరే విధంగా ప్రభుత్వ రంగాన్ని మరింత సమర్థవంతంగా పని చేయించడానికి ఆయన బద్ధానం చేశారు.

ఇటీవలి ధరల పెరుగుదలకు కారణం చేసే కనబడుతున్నారు. ఇందుకు బాధ్యులైన వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

దారిద్ర నిర్మూలన కార్యక్రమాలను చురుకుగా అమలుచేయిస్తామని ప్రధాని బాగ్దానం చేశారు. వీటిలో అనేకం రాష్ట్రాల పథకాలని, రాష్ట్రాలు వాటిని పంచగానే కేంద్రం ఎక్కువగా నిధులను కేటాయిస్తుందని చెప్పారు.

ఈ కార్యక్రమాలు గతంలో కన్నా బాగా పెద్దవిగా ఉంటాయన్నారు.

అంతకుముందు ఎ.ఐ.సి.సి. (ఐ) ఆర్థిక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ తీర్మానం పోషణ, ప్రభుత్వరంగం భూమికపై ప్రధాని అభిప్రాయాలను ప్రతిబింబిస్తున్నది.

సౌకర్యవంతమైన స్వావలంబన లక్ష్యాన్ని సాధించే వ్యూహానికి అభివృద్ధి కృషిలో ప్రభుత్వ రంగానికి కీలకమైన భూమిక నిర్వహించాలని తీర్మానం తెల్పింది.

7వ ప్రణాళిక విధానపత్రంలో సూచించబడిన స్థాయిలో ప్రభుత్వ రంగం పెట్టుబడి ఉండేట్లు చూడాలని ఏ.ఐ.సి.సి (ఐ) ప్రభుత్వాన్ని అదేశించింది.

తీర్మానంపై జరిగిన చర్చలో జోక్యం కలిగించుకుంటూ ఆర్థిక, వాణిజ్య శాఖల మంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రభుత్వ రంగం భూమికకు పిలుపు కార్యక్రమం ఉండదని స్పష్టం చేశారు. సంస్థల ద్వారా ఇచ్చే బహుమతులు, ప్రియ చేయరంగానికి విదేశీద్రవ్యం విడుదల చేయడాన్ని ముఖ్యమైన రంగాలకు మాత్రమే పరిమితం చేయవలసి ఉంటుందన్నారు.

మహిళలు యువజనులకు సంబంధించిన తీర్మానాలపై చర్చలు చురుకుగా సాగాయి. మహిళలకు భాగస్వామ్యం కాపాడటంలో 20 శాతం స్థానాలను కేటాయించడానికి పార్టీ బాగ్దానం చేసింది ఆ బాగ్దానాన్ని త్వరలో సమర్థంగా అమలు పరిచాలని డెలిగేట్లు డిమాండ్ చేశారు. రాష్ట్రాలలో మహిళా నమేసు మంత్రిత్వశాఖలను ఏర్పాటు చేయాలని కూడా వారు కోరారు.

యువజనులకు సంబంధించిన తీర్మానం దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువకులు నిర్వహించవలసిన భూమికను నిర్వహించడానికి వీలుగా వారికి విస్తృత మయిన అవకాశాలను ఇవ్వడం అవసరమని గొక్కి చెప్పింది. ఏఐసిసి (ఐ)లో యువజనులకు సంబంధించిన తీర్మానం ఆమోదింపబడటం ఇదే మొదటిసారి.

రెండు రోజులపాటు జరిగిన చర్చలలో అనేకమంది డెలిగేట్లు పాల్గొన్నట్టు ప్రధాని తమ ప్రసంగంలో వెల్లడిచేశారు. వివిధ మతాలవారు, వివిధ ప్రాంతాలవారు పేర్కొన్న దానలు మాట్లాడేవారు ఒకచోట గుమికూడే చోటు కాంగ్రెస్ మాత్రమేనని ఆయన తెల్పారు. కాంగ్రెస్‌ను పటిష్టం చేయవలసిఉన్నదని ఆయన చెప్పారు.

దారిద్ర్య నిర్మూలన, దళితవర్గాల సమున్నతి కాంగ్రెస్ లక్ష్యమని, ఈలక్ష్యాన్ని సాధించాలంటే దేశభద్రత, సమైక్యత, సమగ్రతలకు ఇంటా బైటా ఎదురౌతున్న ప్రమాదం నుండి కాపాడటంవంటి అనేక పనులు చేయవలసి ఉన్నదని ప్రధాని తెల్పారు.

కాంగ్రెస్ శత జయంత్యుత్సవచిహ్నం, ఉత్సవ సందర్భంగా ఢిల్లీలో వెలసిన బానర్లు, హోర్డింగులు.

రాజీవ్ ప్రభుత్వ ఆర్థిక విధానానికి ఎ.ఐ.సి.సి. (ఐ) సమావేశం మద్దతు

న్యూఢిల్లీ, మే 5:

కాంగ్రెస్ (ఐ) ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థిస్తున్నవారిని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ తూర్పార పట్టారు. ఎ.ఐ.సి.సి. (ఐ) రెండవ రోజు సమావేశంలో ఆదివారంనాడు ఆర్థిక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, సోషలిజం, సమానంలో అన్ని వర్గాల ఆర్థిక ప్రగతి అనే లక్ష్యంను ప్రభుత్వం విస్మరించిందనడం సరికాదని ఆయన అన్నారు.

అవసరీకరణ పాదించి, 21వ శతాబ్దానికి దేశాన్ని సిద్ధం చేయడంకు కొత్త ప్రభుత్వం చేపట్టిన కర్యలను పూర్వ ఆర్థిక విధానాన్ని నాను కార్యక్రమం భావించ రాదని శ్రీ ప్రణబ్ ముఖర్జీ అన్నారు.

ఇటీవల బడ్జెట్‌ను ప్రస్తావిస్తూ పేదల సముద్ధరణకు పన్నులభారం తగ్గించుటే అందులో ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చారని ఆయన చెప్పారు. పూర్వ అనుభవం దృష్ట్యా సంపన్నవర్గ ప్రణాళిక అమల్లోను ప్రభుత్వ దృష్టికి వచ్చిన లోపాలు లోటుపాట్లు సవరించడానికి కొత్త ఆర్థిక కార్యక్రమంలో చర్యలు ఉద్దేశించబడ్డాయని శ్రీ ముఖర్జీ అన్నారు.

కొత్త ఆర్థిక కార్యక్రమంలో ప్రభుత్వ రంగానికి తక్కువ ప్రాధాన్యత ఇచ్చారనే విమర్శను ప్రస్తావించి. మొదటి పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వరంగ పరిశ్రమల్లో ప్రభుత్వ పెట్టుబడి పదోశాతంకాగా అరవ ప్రణాళికలో ఇది 78 శాతమని ఆయన సూచ్చ చేశారు. ప్రభుత్వరంగంలో పెట్టిన పెట్టుబడులు మరింత వలప్రదం కావడానికి కొత్తచర్యలు గైకొంటున్నదని ఆయన అన్నారు.

ఒక మెగావాట్ విద్యుత్తు ఉత్పత్తికి కోటి పదిలక్షలరూపాయలు ఖర్చవుతుందని. కొత్త విద్యుదుత్పత్తి కేంద్రంలో నెలకొల్పే బదులు ఉన్నవాటిని అధునికరం చేయడానికి రు. 500 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం సమంజసం కర్య అని శ్రీ ప్రణబ్ ముఖర్జీ ఈ సందర్భంగా ఉదాహరించారు.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఎంత బలంగా వున్నదో చెప్పుతూ. అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేసే ప్రతి వంద రూపాయల్లో 93 రూపాయలు దేశీయ వనరులనుండి లభిస్తున్నాయని ఆయన చెప్పారు. ప్రపంచంలో ఏ వర్ధమాన దేశమూ ఈ అంశంలో మనతోసాటి రాదని ఆయన అన్నారు.

భారతదేశం అనుసరిస్తున్న ఆర్థికవిధానాలు ఎవరికీ అనుచించి కియాడు చేసినవికావని, రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక దాపిణత్వానికి వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం సాగించిన కోట్లాది ప్రజలు, వారి నాయకుల ఆలోచనలు, ఆశయాలకు అనురూపాలని శ్రీ ప్రణబ్‌ముఖర్జీ చెప్పారు.

సోషలిజానికి తమపార్టీకి కట్టుబడివున్నదని ఎ.ఐ.సి.సి. (ఐ) ర్యవందంగా ప్రకటించింది.

మాజీ ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ప్రతిపాదించిన ముసాయిదా ఆర్థిక తీర్మానంలో భారతదేశపు సాంఘిక, ఆర్థిక పరిస్థితుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి సోషలిజంవైపు మరింత పయనించడానికి పిలుపునిచ్చారు.

దేశస్వాతంత్ర్యానికి-తీవ్ర పోరాటం సాగుతున్న రోజుల్లోనే సోషలిజం, దారిద్ర్య నిర్మూలన అనే లక్ష్యాలను జవహర్‌లాల్ నెహ్రూ దేశప్రజల ముందుంచారని, స్వార్థ శక్తులు గట్టిగా ప్రతిపనిచేసినా భారత జాతీయ కాంగ్రెస్ ఈ మార్గంలోనే ముందుకు సాగిందని తీర్మానంలో తెలిపారు.

స్వావలంబన విధానం దేశాభివృద్ధి కృషిలో ప్రభుత్వ రంగానికి కీలకపాత్ర కివ్వడం అనేవి ముమ్మరంగా కూడా కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వ విధానాలకు కార్యక్రమాలకు మార్గదర్శకం కాగలవని తీర్మానంలో పునరుద్ఘాటించారు.

ప్రైవేటు రంగం తన సామర్థ్యాన్ని పరిశీలించి చూపాలని, ధరల తగ్గింపు, నాణ్యత పెంపు, వినియోగదారులకు మరింత సంతృప్తి భవిష్యత్ పెట్టుబడులకు కావలసిన వనరుల వృద్ధి ద్వారా ప్రైవేటు రంగం తన సామాజిక బాధ్యతలు నిర్వహించాలని తీర్మానంలో కోరారు.

ప్రైవేటు రంగం అభివృద్ధికి ప్రభుత్వం తగిన పరిస్థితులు కల్పించిన విషయం తీర్మానంలో ప్రస్తావించారు.

వస్తువుల ఎగుమతి, ఇందుకు సంబంధించిన ఇతర దురలవాట్లు అరికట్టడానికి ప్రైవేటు రంగం ప్రభుత్వంతో సమన్వయంగా సహకరించాలని ఎ.ఐ.సి.సి.(ఐ) కోరింది.

బ్రిటన్‌లో చాలామంది సిక్కులు ఖలిస్తాన్ వద్దంటున్నారు: స్వరణ్

లండన్, మే 5

అక్కడ చాలా మంది సిక్కులు ఖలిస్తాన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉన్నారని భారత విదేశాంగశాఖ మాజీ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు చెప్పారు. గత వారం రోజులుగా ఆయన బ్రిటన్‌లోని సిక్కు నాయకులను కలిసి వారితో చర్చలు జరుపుతున్నారు.

శాంతియుత పద్ధతుల ద్వారా సర్వతోముఖాభివృద్ధి మాత్రమే పంజాబ్ సమస్యకు తుది పరిష్కారం దొరుకుతుందని ఈ దేశంతో సిక్కులు క్రమంగా గుర్తిస్తున్నారని ఆయన చెప్పారు. శ్రీ సింగ్ ఈ రోజు ఉదయం ఢిల్లీ బయల్దేరి వెళ్ళారు.

ఇక్కడ సేకర్, బర్మింగాం నాటింగుహిల్‌లో జరిగిన సిక్కు సమావేశంనుంచి ఆయన ప్రసంగించారు. అంతేగాక ఆయన సిక్కులలోని కొన్ని వర్గాలను ప్రముఖ వ్యక్తులను కలిసి పంజాబ్ విషయంపై వారితో చర్చించారు.

బ్రిటన్‌లో ఉంటున్న సిక్కులలో గొంతుచించుకోగలిగిన వాళ్ళంతా ఖలిస్తాన్ కోసం కేకలు వేస్తున్నారనీ, కానీ నిజానికి నేడు మెజారిటీగా ఉన్న అత్యధిక సంఖ్యాక సిక్కులు దీనిని వ్యతిరేకిస్తున్నారని శ్రీ స్వరణ్ వివరించారు. వీరి సంఖ్య గణనీయంగా ఉంటుందని కూడా ఆయన అన్నారు.

తన జరిపిన చర్చలను బట్టి ప్రస్తుతం అక్కడ ఉన్న పరిస్థితి ఒక్కదినిక్కొకటి మారుతూ వస్తోందని ఆయన అన్నారు. అయితే దీనికి ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలని ఆయన అన్నారు.

మొత్తంమీద తాను ఒక సదభిప్రాయంతో వెడుతున్నట్టు శ్రీ సింగ్ చెప్పారు.

తన పర్యటన వ్యక్తిగతమైనదని ఆయన చెప్పారు.

ఈ సమావేశంలో శ్రీ స్వరణ్‌సింగ్ పంజాబ్ పరిస్థితిపై చాలసేపు ప్రసంగించారు. అధిక సంఖ్యాకులు హాజరయిన ఈ సభలో ప్రేక్షకుల ప్రశ్నలకు కూడా శ్రీ సింగ్ జవాబిచ్చారు.

అకాలీ డిమాండ్లన్నికూడా సంభాషణల ద్వారా సాధించుకోగలిగేవేనని. వాటికి పరిష్కారం అసాధ్యమేమీకాదని ఆయన అన్నారు. అయితే దీనికి ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలని ఆయన అన్నారు.

విల్లులో లేని ఇందిర ఆస్తి రహస్యం

స్వర్గీయ ఇందిరాగాంధీ పేరిట 1982 సంవత్సరం 5వ తేదీ నాటికి రు. 2909100 విలువగల భారత్ స్టీల్ [illegible] కంపెనీ డిబెంచర్లు వున్నాయి [illegible] ఈ డిబెంచర్లను [illegible] లేదు. విలువామాలో [illegible] 2102, అందులో నికర [illegible] విలువ రు. 176701 [illegible]

విలువామా ప్రకారం శ్రీమతిగాంధీ స్థిర ఆస్తుల మొత్తం విలువ రు. 2168291. ఈ స్థిర ఆస్తుల విలువ మొత్తంలోని భారత్ స్టీల్ ట్యూబ్‌లో ఆమె పేరిటగల డిబెంచర్ల విలువ దాదాపు 8 లక్షలు ఎక్కువ.

ఇంత పెద్ద ఆస్తి విలువామాలో కలిపించక పోయే సరికి అనుమానాలకు అనేక విధాలైన తికమకలకు అవకాశం సహజంగానే ఏర్పడుతుంది.

విలువామా ప్రకారం నేనాటికి ఆమె ఈ డిబెంచర్లను కొనలేదా, లేదు-తన కొనుగోలు చేసిన తేదీ అంత మొత్తం ఎక్కడి నుండి వచ్చింది. ఆ ఎర్పాటు ఆమె ఆడి పెంచర్లను ఎవరికైనా కంపెనీ నిర్ణయాన్ బహుమతిగా ఇచ్చారా, బహుమతి గాయిస్తేబహుమతి పన్ను [illegible] వారు [illegible] బహుమతిపొందినవారికి [illegible] యివ్వబడినదా లేదా [illegible] ఆర్థిక సంవత్సరాలలో యిన్ని [illegible] ఎవరన్న [illegible] ఎవరికైనా [illegible] అనేది ప్రశ్న [illegible] ప్రతిపక్షాలు [illegible]

ఈ దిశలో నెహ్రూ స్మారకనిధి [illegible] అనేది విషయం బయటపెట్టారు. ఆమె కొందరు శ్రీమతి గాంధీ పేరిట ఉన్న యోగదానమేకిరావు. నెహ్రూస్మారక నిధి దర్శకత్వంగా శ్రీమతిగాంధీ పేరిట అవి డెంబర్లు వున్నాయి. అందుకే అంత పెద్దఆస్తి ప్రసావన ఆమె పేరిట నాహాలో లేదు.

నెహ్రూ స్మారకనిధి విడుదలను అనుసరించి పెట్టుబడి పెట్టడగిన నిధులను దర్శకత్వపు పేరిట పెట్టుండి పెట్టడలని పుంటుందని 1981 లో స్మారకనిధి ఎర్పాటైన నాటినుండి ఇదే పద్ధతిలో పెట్టుబడులు పెట్టటం జరుగుతున్నదని నిధి కార్యాలయం ఒక ప్రకటనలో వివరించింది.

1981 లో భారత్ స్టీల్ ట్యూబ్స్ డిబెంచర్లను ఉచితంగా మరియు పేరిన తరువాత కొనుగోలు చేయటం జరిగిందనీ, ఈ డిబెంచర్లను నిధి దర్శకత్వపైన శ్రీమతి గాంధీ శ్రీ జి. పార్థసారథి పేరిట క్రమం చేశారనీ. ఆనాటినుంచి బి. ఎస్. టి. సుండి నెహ్రూ స్మారక నిధికి క్రమంగా వడ్డీ అందుతున్నదనీ ఆ ప్రకటన తెలియచేసింది.

"మాదే అసలు కాంగ్రెసని రుజువైంది"

న్యూఢిల్లీ, మే 5:

అసలు కాంగ్రెస్‌ను 70 కోట్ల భారతీయులు స్పష్టంగా గుర్తించినప్పుడు మిగిలిన వాదాలన్నీ తేలిపోయినట్లేనని ఇం.కాం. అధ్యక్షుడు, ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ నేడు నొక్కి చెప్పారు.

రెండు రోజులపాటు జరిగిన ఏఐసిసి సమావేశాల ముగింపు సందర్భంగా ప్రధాని ఈ వాఖ్య చేశారు. కాంగ్రెస్‌ను గురించి వారి అభిప్రాయాలను కొందరు మాజీ కాంగ్రెస్ వాదులు లేదా కాంగ్రెస్ పాతకాపులయిన కొందరు వెల్లడించిన అభిప్రాయాలను తాను ఈ ఉదయం చూశానని ఆయన తెలిపారు.

చాలా ఇనే విషయంపై శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పిన విషయాన్ని కూడా ప్రధాని తన ప్రసంగంలో పరోక్షంగా ప్రస్తావించారు. "నిజమయిన కాంగ్రెస్ ఎవరన్న విషయంపై సుప్రీంకోర్టు ఎన్నికలసంఘం కూడా తమ అభిప్రాయాలు వెల్లడించాయని మొదట మాట్లాడిన ఒక సీనియర్ కాంగ్రెస్ సభ్యుడన్నారు. అయితే ఇవన్నీ అనవసరం అనవసరమయిన అంశం ఒక్కటే. అదే భారతీయుల అభిప్రాయం. వాళ్ళు ఇచ్చిన తీర్పు ఇదే విధంగా కాంగ్రెస్ గెలిచిన తరువాత కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

ఈ సమావేశాలు ఇంతకంటే ఎక్కువ రోజులు జరగవలసి ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశాలు ఇంకా

భూసేకరణ నోటిఫికేషను సవరణ ప్రతిపాదన

గవర్నమెంటు మెమో నం. 176/టిఐసి_11/85_1 తేది. 20_2_85

1923వ సంవత్సరము భూ సేకరణ చట్టము అనుసరించబడిన 1894 భూసేకరణ చట్టము 6 సెక్షను నిబంధనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి తమ తమ మెమో నం. 176/టిఐసి. అ11/85_1 తేది. 20_2_85 ప్రకారము ఆమోదించి ఆంధ్రప్రదేశ్ గెజిట్, తేది. 9_4_85 ఇస్యూనం. 190 ప్రత్యేక సంచిక భాగములో ప్రచురింపబడిన నోటిఫికేషను షెడ్యూలు నందు ఈ క్రింది చూపబడిన సవరణలను ప్రతిపాదించడమైనది.

జిల్లా : చిత్తూరు
తాలూకా : శ్రీ కాళహస్తి
గ్రామము : కల్లిపూడి

కారణ	తదుపరి
సర్వే నం. 40/9ది	సర్వే నం. 40/9

(సం) కె. క్రిష్ణయ్య,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు, భవనాలశాఖ

టెండరు నోటీసు

క్రింద పేర్కొనబడిన పనులకు అర్హతగల కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. (యల్. యస్. పద్ధతిలో)

I. పనుల వివరము: 1 పెనుకొండ_ముదిగుబ్బ రోడ్డులో కి. మి 0/0 నుండి 226 వరకు కాలక్రమ మరమ్మతులు 2. హిందూపురము-బెంగుళూరు రోడ్డులో కి.మి. 0/0 నుండి 13/2 వరకు కాలక్రమ మరమ్మతులు 3. పాలూరు-కలిదేవనహళ్ళి రోడ్డులో కి. మి. 0/0 నుండి 12/0 వరకు 0/0 నుండి 6/0 వరకు ఉపరితలము బాగుచేయుట, తారు రోడ్డు వేయుట 4. కదిరి-హిందూపురము రోడ్డులో కి. మి. 45/0 నుండి 53/0 వరకు ప్రత్యేక. కాలక్రమ మరమ్మతులు 5. మామిళ్ళకుంట_పుట్టపర్తి రోడ్డులో కి. మి. 0/0 నుండి 9/2 వరకు (కి మి 0/0 నుం. 5/0 వరకు) రోడ్డును వెడల్పు చేయుట మరియు బలపరచుట 6. అదే రోడ్డులో కి. మి. 5/0 నుండి 9/2 వరకు రోడ్డును వెడల్పు చేయుట మరియు బలపరచుట 6. అదే రోడ్డులో కి. మి. 5/0 నుండి 9/2 వరకు రోడ్డును వెడల్పు చేయుట, బలపరచుట 7. కోడూరు ధర్మవరము రోడ్డులో కి. మి. 39/0 నుండి 63/10 వరకు కాలక్రమ మరమ్మతులు 8. ధర్మవరము-ముక్తాపురము రోడ్డులో కి. మి. 0/0 నుండి 10/8 వరకు కాలక్రమ మరమ్మతులు 9. సంధ్యాల_నంది కొట్కూరు రోడ్డులో కి. మి. 0/0 నుండి 26/0 వరకు కి. మి. 12/0_19/0 వరకు) కాలక్రమ మరమ్మతులు 10. చిత్తూరు_కర్నూలు రోడ్డులో కి. మి. 310/0 315/0 వరకు రోడ్డు వెడల్పు చేయుట 11. నెల్లూరు_బళ్ళారి, బొందాయిరోడ్డు కి. మి. 336/0 నుండి 351/5 వరకు కాలక్రమ మరమ్మతులు 12. అదే రోడ్డులో కి. మి. 322/0 నుండి 336/0 వరకు కాలక్రమ మరమ్మతులు చేయుట.

II అందిన కట్టబడినవిలువ (సుమారుగా లక్షలలో వరుసగా) (1) రు. 8.70 (2) 8.20 (3) 9.00 (4) 2.40 (5) 9.00 (6) 5.50 (7) 6.90 (8) 6.50 (9) 5.20 (10) 8.80 (11) 6.80 (12) 3.60.

III టెండరు షెడ్యూలు ఖరీదు నేల్సు టాక్సుతోసహా: రు. 52.15 ఒక్కొక్కటి. చలానా/డి. డి. ద్వారానే. వారిను ఇవ్వబడును.

IV టెండరు షెడ్యూళ్ళను 15_5_85 నుండి 16_5_85 వరకు స్వయంగా పొందవచ్చు.

V టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తులు పంపుటకు చివరి తేది: 7_5_85

హెడ్ అఫ్ అకౌంటు: "882 వర్క్స్ రిమిటెన్సెస్-III అదర్ రిమిటెన్స్" పద్దుక్రింద పనులు 1, 2, 4, 5, 6, 7, 8 లకు ఇ. ఇ. ఇ (ర&భ) ధర్మవరం. పనులు 3, 11, 12 లకు ఇ. ఇ. (ర&భ) అనంతపురము. పనులు 9, 10 లకు ఇ. & ఇ. (ర&భ) సంధ్యాల వారి ఖాతాలో జమచేయాలి.

IV పని పూర్తిచేయవలసిన కాలము. కాంట్రాక్టర్ల అర్హత: 1 నుండి 4 పనులకు 9 నెలలు మిగిలిన వాటికి 6 నెలలు. 1, 2, 3, 5, నుండి 11 పనులవరకు 2 వ తరగతి ఆ పైస్థాయి సివిల్ కాంట్రాక్టర్లు, 4 వ పనికి నాల్గవ తరగతి ఆ పైస్థాయి 12 వ పనికి తృతీయ స్థాయి ఆ పై సివిల్ కాంట్రాక్టర్లు అర్హులు.

VII. టెండర్లు స్వీకరించుటకు చివరి తేది: 20_5_85.

VIII. టెండర్లు తెరచు తేది సమయం: 20_5_85. మ. 3_30 గం.

IX. ఇతర అన్ని వివరాలకు:_క్రింద పేర్కొన్న వారిని కలవండి.

దరఖాస్తుతోపాటు తమ రిజిస్ట్రేషన్ ధృవపత్రము కూడ జతపర్చాలి.

నూపరింటెండింగ్ ఇంజనీర్ (ర & భ)
కర్నూలు సర్కిల్ "బి" క్యాంపు, కర్నూలు.

DIPR No. 1299/Adl/C2/85

ఆంధ్రచిత్రవారపత్రిక

3-9 మే 85 సంచిక

ముఖ చిత్రం:
శ్రీదేవి

కథలు: ఆశా నిరాశలు
చిక్కావు చేతిలో చిలకమ్మ
తరాల అంతరం
నిన్ను నీవు తెలుసుకో

సీరియల్స్: మల్లిక (ప్రారంభం)
పడమట సంధ్యారాగం
రాగ సంధ్య
ప్రేమించవే మనసా....

వ్యాసాలు, శీర్షికలు:
బయోగ్యాస్ పరిచయం, ప్రపంచంలోకెల్లా లోతైన రంధ్రం, న్యూఢిల్లీ లేఖ, సినిమా విశేషాలు, ధర్మపథం, ఎండాకాలం పెళ్ళి (కార్టూన్ పేజి), సుభాషితాలు... మొ॥

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలికి పతీ వియోగం

న్యూఢిల్లీ, మే 5:

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) నూతన అధ్యక్షురాలు శ్రీమతి కాశ్దార్ బిబ్బర్ భర్త శ్రీ పలీ మహ్మద్‌ఖాన్ శనివారం ఇక్కడ మరణించారు.

ఆయన వయస్సు 62 సంవత్సరాలు. ఆయన ఆకాశవాణి పుష్టు విభాగంలో పని చేసి రిటైరయ్యారు.

శ్రీమతి బిబ్బర్ ఎ. ఐ. సి. సి. (ఐ) సమావేశం ఆహ్వాన సంఘానికి అధ్యక్షురాలిగా ఉన్నారు. సమావేశంలో ఆమె స్వాగతవచనాలు పలికారు. ఆమె మాట్లాడటం పూర్తయిన కొద్ది సేపటికే ఆమెకు భర్త మరణ వార్త తెలియజేయబడింది. ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ వెంటరాగా శ్రీమతి బిబ్బర్ ఇంటికి వెళ్ళి తమ సంతాపాన్ని తెలియజేశారు.

దక్షిణ మధ్య రైల్వే కొత్త జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. దత్తా.

కావలెను

క్లర్కు ఉద్యోగానికై అభ్యర్థులు కావలెను. అర్హత 10th పాస్ లేక ఇంటర్ పాస్ లేక ఫెయిల్. దరఖాస్తుపారమునొకటి సొంత చిరునామా గల కవరుతో ఈ క్రింది అడ్రసుకు వ్రాయగలరు.

Director, B.T.T.E. Society,
Chilakaluripet-522 616
Guntur (Dt)

కమీషనరువారి కార్యాలయం

దేవాదాయ ధర్మాదాయశాఖ
ఆం. ప్ర. హైదరాబాదు.

ఉద్యోగ ప్రకటన

దేవాదాయ ధర్మాదాయశాఖ, కమీషనరు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారి కార్యాలయములో ఒక గోల్డస్మిత్ పోస్టు ఖాళీగా వున్నది. ఆశక్తిగల, ఈ క్రింది అర్హతలుకల అభ్యర్థులు ఈ ప్రకటన వెలువడిన 15 రోజుల లోపల పై అధికారిగార్కి తమ విద్యార్హతలు తెలుపుతూ దరఖాస్తులు పంపుకొనవచ్చును.

1. కావలసిన అర్హతలు: భారతదేశ ప్రభుత్వపు ఆర్థిక మంత్రిత్వశాఖవారిచే ఇవ్వబడిన లైసెన్సుకలిగియుండి నలభై అయిదు సంవత్సరముల వయస్సుమించని బంగారు, వెండి, మరియు విలువైన రాళ్ళమొక్క విలువ. నాణ్యత కట్టడములో పూర్వానుభవము. నైపుణ్యము గలవాడు ఇందుకు అర్హులు.

2. పనిచేయవలసిన స్థానము: తెలంగాణా ప్రాంతముప్రధాన కార్యాలయము, హైదరాబాదు.

3. జీతం స్కేలు: రు. 410_10_460_15_625.

(సం) బి. వి. కృష్ణమూర్తి,
వ్యక్తిగత సహాయకుడు

DIPR No. 1251/Adl/C2/85

నేవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లేబొరేటరీ

విశాఖపట్నం

టెండరునెం. NSTL/301/85_86/CHEM/OT/01.

టెండరు డాక్యుమెంట్లతోపాటు సరఫరా చేయుబడు ఎన్ ఎస్ టి ఎల్ స్పెసిఫికేషన్ల ప్రకారం ఎడ్డీ కరెంట్ డైనమోమీటర్ (Eddy CurrentDynamometer) మరియు అనుబంధములు ఫాబ్రికేట్ చేసి మరియు సరఫరా చేయుటకుగాను టి టి ఎస్ & టి/మిలిటరీ మరియు ప్రభుత్వ శాఖల ఆధీనాలోగల అమోదిత కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు డైరెక్టర్ ఎన్ఎడ్‌టిఎల్, విశాఖపట్నం_530006 వారిచే కోరబడుచున్నవి.

అశక్తిగల టెండరుదారులు టెండరు డాక్యుమెంట్ల సరఫరాకై ఈ ప్రకటన ప్రచురింపబడిన 15 రోజులలోగా డైరెక్టర్, ఎన్ ఎస్ టి ఎల్ వారి పేర్న రూ. 10/-లకు డిమాండు డ్రాఫ్టును స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, మహారాణి పేట బ్రాంచి, విశాఖపట్నం వారి పేర్న పొంది పంపవలెను.

davp 686 (33) 85

అటవీశాఖలో లంచాలు మామూలేనట

కరీంనగర్, మే, 5:

లంచం తీసుకోవడం నేరమని హితబోధచేసే అధికారితో చీవాట్లు తిన్న కానన సభ్యుని గురించి తెలియవచ్చింది.

అడవినుంచి చింత కలప రవాణా చేస్తున్న ఆసామిని మందని అటవీశాఖాధికారి రు. 500 లు లంచం అడిగాడు ఆ ఆసామి లంచం యివ్వడానికి నిరాకరించి ఆ విషయాన్ని ఎమ్మెల్యే శ్రీ శ్రీపాదరావుకు చెప్పాడు. శ్రీ శ్రీపాదరావు ఆ అధికారి వద్దకు వెళ్ళి విషయం కదిపాడు ఆడవినుంచి దొంగ తనంగా కలపను రవాణా చేస్తుంటే పట్టుకున్నానని అధికారి చెప్పాడు. కేసు పెట్టకుండా లంచం అడగటం భావ్యం కాదని ఎమ్మెల్యే హితవు చెప్పాడు.

తానుకూడా పై అధికారులకుమామూళ్లు ముట్టజెప్పుకోవాల్సి వుంటుందని అధికారి చెప్పాడు. ఈ ఉద్యోగంలో లంచం తీసుకోకుండా బతకలేమన్నాడు. అయినా ఎమ్మెల్యే లంచం తీసుకోవడంవల్ల అవినీతికి ఆస్కారం ఇచ్చినట్లవుతుందని మళ్ళీ హితవు చెప్పబోయాడు. దాంతో ఆ అధికారి మండిపడుతూ ఎమ్మెల్యేను చీవాట్లు పెట్టాడు. పై అధికారులతో తనకు దగ్గరి సంబంధాలు ఉన్నాయన్నాడు తనను ఎవరూ ఏమీ చేయలేరన్నాడు.

ఎమ్మెల్యే శ్రీ శ్రీపాదరావు సన్నిహిత సహచరుడొకడు ఈ విషయం బయట బయట పెట్టి తెలుగుదేశం ప్రభుత్వంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు గడ్డిపోచపాటి విలువ కూడా లేకుండా పోయిందన్నాడు. ఎమ్మెల్యేలకు ఎదురు తిరిగిన అటవీశాఖాధికారి గతంలో ఒకసారి సస్పెండయ్యాడని చెప్పాడు. మందనిలో అటవీ శాఖాధికారిగా పనిచేస్తూ పరంగల్‌లో భవనం కట్టుకున్నాడని పేర్కొన్నాడు.

మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగం అగచాట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 5:

మహమూబ్‌నగర్ జిల్లాలో వరుసపొలాలు ఎండిపోవడమే కాదు, రైతన్న గుండెలు బీటలువారాయి. ఒక్కమాటలో చెప్పాలంటే కడుపు రగ్గుని కరాళనృత్యం చేస్తోంది.

జిల్లాలో సాగవుతున్న 28 లక్షల ఎకరాల భూమి ప్రధానంగా వర్షాధారమైనదని. ఇందులో 10 వేల ఎకరాలభూమి ఎంటకాల్వల క్రింద, 2 లక్షల 60 వేల ఎకరాలు చెరువులు - బావులక్రింద సాగవుతుంటే మిగిలిన 19 లక్షల 69 వేల ఎకరాలు మెట్టసాగు క్రింద వుంది. జిల్లాలో తరచుగా కరువు రావటానికి ప్రధాన కారణమిదే అంటారు రైతులందరూ

705 మిల్లీమీటర్లు వల్లలో సగటు వార్షిక వర్షపాతమయితే 1984 లో కేవలం 440 మి. మీ. వర్షం మాత్రమే కురిసింది. అ కురిసిన కొద్దిపాటి వర్షంకూడ తొలకరిలోనే కురవటం, ఆ తర్వాత పరక పోవటంతో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. వ్యవసాయకూలీలందరూ పనులు దొరకక వలసపోయారు. సంతల్లో తమ తమ పశువుల్ని అమ్ముకొని కష్టాలని తీర్చుకునేందుకు రైతులు పాట్లు పడుతున్నారు. ఇది వొక్కసారిగా ఎర్పడిన కరువుకాదు. భూగర్భజలాలు ఇంకిపోయి నీటిఎద్దడి తీవ్రరూపం దాల్చటంతో పెట్టిన పెట్టుబడులు, నాటిన మొక్కలు చేతికి రాక రైతులు క్రుంగిపోయారు. "పొలాలు నన్నీ, హలాలదున్ని ఇలా కలంలో హేమంలో" పిందార్లిన ప్రభుత్వం కన్నీటి తుడుపుగా సహాయకచర్యలు అందిస్తోంది.

రెండులక్షల 33 వేల జనాభా కలిగిన వనపర్తి తాలూకాలో కడుపు సహాయక చర్యలు అందించే నిమిత్తం రోడ్డు నిర్మాణం, కమ్యూనిటీ ఇరిగేషన్ బావులు, చెరువుల మరమ్మతులకోసం ప్రభుత్వం రు. 6,11,900 కేటాయించింది. ఇందులోంచి 41,750 పనిదినాలు కల్పించబడతాయని ప్రభుత్వం రూపొందించినప్పటికీ పదివేలమందికి కేవలం 4 రోజుల పని మాత్రమే కల్పించబడుతుంది. సహాయక చర్యలకీ, దుర్భిక్ష పరిస్థితులకీ ఎంతమాత్రం పొంతన కుదరటం లేదనే విషయం స్పష్టంగానే కనిపిస్తోంది.

రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం జిల్లాలో పుంటి నడక నడుస్తోంది. వనపర్తి తాలూకా విషయానికొస్తే 9300 క్వింటాళ్ళ బియ్యం అవసరమైతే 5500 క్వింటాళ్ళ బియ్యం గత జనవరి నుండి సరఫరా చేస్తున్నారు. కడపులో అధికంగా సప్లయి చేయాల్సిన బియ్యంలో ప్రభుత్వం కోత విధించటం శోచనీయమని ప్రజలు వివరిస్తున్నారు.

సి. పి. ఎం. విజ్ఞప్తి

జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితుల నివారణకు వెంటనే చర్యలు తీసికోవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. రామారావుకు సి. పి. ఎం. రాష్ట్రకార్యదర్శి శ్రీ తుంబాక వెంకటపతి, రాష్ట్ర కైస్తవ సంఘం సహాయ కార్యదర్శి శ్రీ మధు, తాలూకా రైతు సంఘానికి చెందిన శ్రీ ఈశ్వర్ వారు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

60 గ్రామాల్లో వెంటనే బోరింగులు వేసి నీటి ఎద్దడిని నివారించాలనీ, కడపు సహాయక కార్యక్రమాలని వెంటనే పూర్తి చేయాలనీ, వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చి విద్యుత్ కనెక్షన్ల కొరకు అనుమతి చేసిన వారందరికీ కనెక్షన్లు ఇవ్వాలని శ్రీ వెంకటపతి కోరారు.

తరచుగా జిల్లా కరువుకు గురి అవుతున్నందు వల్ల జిల్లాల ప్రాముఖ్యతనుమరో అయిదేళ్ళకు పొడిగించేందుకు తగిన నిధులను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నూటి ఇరవై గ్రామాల్లో నీటి ఎద్దడి:

వనపర్తి తాలూకాలో సుమారు 120 గ్రామాల్లో తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడినట్లు ప్రభుత్వ రికార్డులే సూచిస్తున్నాయి. 120 బోరింగు పంపులను వేయమని ప్రజాప్రతినిధులంతా ప్రభుత్వాన్ని కోరితే కేవలం 6 మాత్రమే మంజూరు చేశారు. బోరింగులు వేసినా 7 గ్రామాల్లో నీటి ఎద్దడి ఎంతమాత్రం తీరలేదు. ఆ గ్రామాలకు కనీసం ట్యాంకర్ల ద్వారా కూడ నీటిని సరఫరా చేయటంలేదు, కొట్టాడు. పంకిరెడ్డిపల్లి, బలిజేపల్లి గ్రామాల్లో వాళ్ళ వ్యవసాయ బావిలో నీరు లభ్యమవుతోంది. పెబ్బేరులో పరిస్థితి మరీ దారుణంగా వుంది.

కల్తీసారా విక్రయ నిరోధానికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్ మే 5

ఇంటనగరాలలో కల్తీసారా అమ్మకాలు విపరీతంగా పెరిగిపోతున్నందువల్ల వీటిని వెంటనే అరికట్టాలని ఇంటనగరాల్లో ప్రభుత్వ మద్యం కాంట్రాక్టు పొందిన బాలాజీ భవానీ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

కల్తీసారా అమ్మకాలు పెరగడంవల్ల ప్రభుత్వ సారాను అమ్మడానికి కాంట్రాక్టు తీసుకొన్న వ్యాపారులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారని, అదీగాక ప్రభుత్వానికి వచ్చే ఆదాయంకూడా దెబ్బతింటున్నదని ఈ సంస్థ యాజమాన్య భాగస్వామి శ్రీ బి. వరహాలరాజు విన్నవించుకుని ప్రతిపక్షాలకు తెలియచేశారు.

ఒక వైపక్క కల్తీసారా అమ్మకాలను అదుపుచేయక పోగా, ప్రభుత్వం ఏటా వేలంపాట రేటును పెంచేస్తున్నదని ఆయన అన్నారు. ఇంటనగరాలకు కిందటి సంవత్సరం దు 62 లక్షలకు పాడిన పాట ఈసారి రు. 18 లక్షలకు ప్రభుత్వం పెంచిన్లు ఆయన తెలిపారు.

అదీగాక నగరానికి దుష్టప్రక్కల ప్రాంతాలకు ప్రభుత్వ సారా కాంట్రాక్టు తీసుకొన్న వ్యాపారస్థులు అక్రమంగా ఇంటనగరాల్లో అతి తక్కువ ధరలకు సారా అమ్ముతున్నారని ఆయన అరోపించారు.

ప్రభుత్వం రయాదుచేసే పరుకు సరఫరాల్లోకూడా బాగా జాప్యం చేస్తున్నదని గత అర్థ సంవత్సరం నుండి మాసాల్లో మూడు లక్షల లీటర్ల తక్కువ సరఫరా అయిందని ఆయన అన్నారు.

గూఢచారి కేసు: 16 వరకు ముద్దాయిలకు జుడీషియల్ కస్టడీ

న్యూఢిల్లీ, మే 5:

గూఢచారి కేసులో ఎస్. ఎల్. ఎం. మానెక్‌లాల్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరక్టరు శ్రీ యోగేష్ టి. మానెక్‌లాల్, కుమార్ నారాయణ్, వరోలు 16 మంది నిందితులకు జుడీషియల్ కస్టడీని మే 16 వరకు పొడిగిస్తూ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ భాల్‌భూషణ్ ఉత్తరువు చేశాడు.

కాశ్మీర్‌లో పాక్ గెరిల్లాల పట్టువేత

జమ్మూ, మే 5

సరిహద్దులోని రాజౌరీజిల్లాలో సరిహద్దు దాటిమనదేశంలోకి ప్రవేశిస్తున్న నలుగురు పాకిస్తాన్ గెరిల్లాలను భద్రతాదళాలు పట్టుకున్నట్లు అధికార్లు తెలిపారు.

అరెస్టయిన నిలుగురివద్ద అధునాతన ఆయుధాలు వున్నాయట. వీరు కాశ్మీర్ లోయలో అల్లర్లసృష్టించేందుకు పాకిస్తాన్ ఏర్పరిచిన ప్రత్యేకబృందంలోని వారిట. ఈబృందానికి చెందినవారిని గెరిల్లాయుద్ధ నిపుణులు ఇచ్చారు.

శిథిల దేవాలయాల పునరుద్ధరణకు సూచన

కడప, మే 5:

అధ్యాత్మిక సంపదకు నిలయాలైన దేవాలయాల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ కమిటి అధ్యక్షుడు శ్రీ చల్లా కొండయ్య అభిప్రాయపడ్డారు. పురాతన దేవాలయాలు పూర్తిగా శిథిలం కాకముందే వాటిని పునరుద్ధరించాల్సిన అవసరకతను ఉద్ఘాటించారు.

కడపజిల్లా సిద్ధవటం తాలూకా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి అనంతపురం జిల్లాలోని లేపాక్షి తాడిపత్రి శ్రీ రామలింగేశ్వరస్వామి చిత్రకల రామస్వామి దేవాలయాలు జీర్ణావస్థలో వున్నాయి వీటి పునరుద్ధరణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యిలోదిక చర్యలు తీసుకోవాలని శ్రీ కొండయ్య సూచించారు.

(కం)

ఇందిరాగాంధీ స్పీక్స్ గ్రంథావిష్కరణ

న్యూఢిల్లీ, మే 5

శ్రీ నవీన్ సూరి రచించిన "ఇందిరాగాంధీ స్పీక్స్" అనే గ్రంథాన్ని శుక్రవారం నాడు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఇక్కడ జరిగిన ఒక సభలో ఆవిష్కరించారు.

శ్రీమతి గాంధీ గొప్పతనాన్ని బహుముఖ వ్యక్తిత్వాన్ని ఈ సందర్భంగా శ్రీ రాజీవ్‌గాంధీ పేర్కొన్నారు. గ్రంథ రచయిత శ్రీ సూరి "డెయిలీమిలాప్" పత్రిక సంపాదకుడు గ్రంథ ప్రచురణకు అనుమతి ఇచ్చిన శ్రీమతి గాంధి జీవిత కాలంలోనే దీనిని వెలువరించలేకపోవడం విషాదకరమని ఆయన అన్నారు.

అతిథి క్రమంలో దారావురం వివిధ అంశాలపై శ్రీమతి గాంధీ భావాలను ఈ గ్రంథంలో పొందు పరిచారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ హెచ్. కె. యల్. భగత్ సమాచార శాఖ సహాయమంత్రి శ్రీ వి. యన్. గాడ్గిల్ కూడా ఈ సభకు హాజరైనారు.

లంచం పట్టిన ఇంజనీరు పట్టివేత

హైదరాబాద్, మే 5:

నల్గొండజిల్లా భువనగిరి తాలూకా ఇరిగేషన్ బ్రాంచి అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వి. రామచంద్రరావు చీరటి మామిడి గ్రామస్థుడిదగ్గర రు. 200 లంచం అడిగి పుచ్చుకొంటున్నప్పుడు అవినీతి నిరోధక శాఖ వారు పట్టివేశారు. స్వంత పూచీమీద శ్రీ రామచంద్రరావుని వదిలి వేశారు. ఈయనను సస్పెండు చేయవలసిందిగా సిఫార్సు చేయడం అయింది. దర్యాప్తు జరుగుతోంది.

విద్యుత్ ఇంజనీర్ల హెచ్చరిక

హైదరాబాద్, మే 5

సమర్థులైన ఇంజనీర్లకు ప్రమోషన్లు ఇవ్వకుండా రిటైరైనకొందరు ఇంజనీర్లను తిరిగి రిక్రూట్ చేస్తున్నందుకు విద్యుచ్ఛక్తి బోర్డు చర్యను బోర్డు ఇంజనీర్ల సంఘం ఒక ప్రకటనలో ఖండించింది.

ఏప్రిల్ 2వ వారంలో సంఘం సభ్యులు ముఖ్యమంత్రిని విద్యుచ్ఛక్తి మంత్రిని కలుసుకుని ఈ విషయం నివేదించగా రిటైరైన వారిని నియమించబోమని వాడ్డు హామీ ఇచ్చారని అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉల్లంఘించడానికి బోర్డు ప్రయత్నిస్తున్నదని ప్రధాన కార్యదర్శి శ్రీ సి.ఎస్.ఆర్.శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటువంటి కొందరిని నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను బోర్డు ఉపసంహరించుకోకపోతే సత్వరచర్యకు తలపడగలమని సంఘం హెచ్చరించింది.

అలేరు తాలూకాకు కొత్తగా మరో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు

అలేరు, మే 5:

కేంద్ర ప్రభుత్వ గ్రామీణ విద్యుదీకరణ పథకం కింద తాలూకాలోని యాదగిరి గుట్ట, షాపాటిపేట గ్రామాలలో విద్యుత్ సబ్ స్టేషన్లు నుంజూరయ్యాయి దీనితో కలుపురుని తాలూకాలో సబ్ స్టేషన్ల సంఖ్య ఐదుకు పెరిగింది.

రాజాపేట సబ్ స్టేషన్ పని చురుగ్గా సాగుతోంది. కొలనుపాక, తురకపల్లి సబ్‌స్టేషన్లు యిప్పటికే పనిచేస్తున్నాయి. ఈ రెండు కొత్త సబ్‌స్టేషన్లు కూడా పూర్తయితే రైతులను కలకాలంగా పీడిస్తున్న తక్కువ వోల్టేజీ సమస్య తీరుతుంది. కొత్తకనెక్షన్లు యిచ్చే అవకాశం కూడా ఎర్పడుతుంది.

(కం)

ఐరోపాలో అణ్వస్త్ర రేడియోధార్మిక నిక్షేపాల ప్రసారాలు ప్రారంభం

లండన్, మే 5:

ఐరోపాలో నిక్కుల ప్రత్యేక రేడియో కార్యక్రమాల ప్రసారం ఒకటవ తేదీ రాత్రి ప్రారంభమైంది. ఎ. బి. సి. సి. ప్రసార కార్యదర్శి శ్రీ ఎ. కె. ఆంటోని ఈ విషయం వెల్లడించాడు.

ఒక అజ్ఞాత రేడియో కేంద్రంనుంచి అరగంటసేపు ఈ ప్రసారం జరిగింది.

ఈ ప్రసారంలో రాజకీయాలతో సంబంధంలేని అంశాలువున్నాయి. వీటిలో మేడేను గురించి, నిక్కులకు సంబంధించి మేడే ప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగాలు వున్నాయి. నిక్కుల పవిత్ర గ్రంథాల పారాయణ, పంజాబ్ జానపద వంగీతం ముస్లిం అంశాలుకూడ ప్రసారం చేయబడ్డాయి.

ఈ కార్యక్రమాలపై శ్రోతలు తమ అభిప్రాయాలను తెలియచేసేందుకు న్యూయార్క్‌లోని ఒక పోస్టు బాక్సు నందు యివ్వబడింది.

ఖాల్సా వాయిస్ పేరిట యిక్కడ రిజిస్టర్ చేయబడిన ఒక కంపెనీ కార్యక్రమాలను ప్రసారం చేయడానికి లక్షం పెట్టి రేడియో విరాకరించటంతో న్యూయార్క్ ఆధ్వర్యంగల ఒక కంపెనీ ఒక అజ్ఞాత రేడియో కేంద్రద్వారా ఈ ప్రసారాలను పూనుకుంది.

కాకినాడ మున్సిపల్ చైర్మన్‌పై ఆరోపణలు

హైదరాబాద్, మే 5:

కాకినాడ పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ తోటల సీతారామమూర్తిపై శ్రీ కె. సీతభద్రరావు చేసిన ఒక ఫిర్యాదును లోకాయుక్త దర్యాప్తుకు స్వీకరించారు.

పురపాలక సంఘానికి చెందిన భూమిలో ఒక మందిరం అక్రమ నిర్మాణంలో శ్రీ సీతారామమూర్తి ప్రమేయం కూడ వున్నదని ఈ ఆరోపణ. అంతేగాక పురపాలక సంఘంతో వ్యాపార లావాదేవీలున్న ఒక సంస్థకు శ్రీ సీతారామమూర్తి మేనేజరేగాక సబ్ పార్టనర్‌కూడా నని ఆరోపించారు.

కావలెను

9, 10 తరగతులకు లెక్కలు, ఇంగ్లీషు బోధించుటకు అనుభవము గల టీచర్లు కావలెను. వివరములకు ప్రిన్సిపాల్: జయ కోచింగ్ సెంటర్, తాడేపల్లి_522501 గుంటూరు జిల్లా.



5-5-1985 నాడు జడ్చర్ల సమక్షంలో జరిగిన 89 వ డ్రా ఫలితాలు

మొదటి బహుమతి (5) రూ. 1,00,000/- ఒక్కొక్కటి.
CT2259147 CU 1624003 CV 2976642 CX2966302 CZ 2026601

రెండవ బహుమతులు (20) రూ. 1000 ఒక్కొక్కటి. ఇతర సీరీసులలో మొదటి బహుమతిపొందిన అదే నంబర్లకు

రెండవ బహుమతులు (10) రు. 20,000 ఒక్కొక్కటి (ప్రతి సీరీసులో 2)
CT 1768161 CU2427499 CV 1090252 CX 2248066 CZ 2328538 CT2599043 CU1142634 CV 1315289 CX 2833002 CZ 2593675

మూడవ బహుమతులు (40) రు. 1000 ఒక్కొక్కటి (ఇతర సీరీసులలో 2 వ బహుమతి పొందిన అదే నంబర్లకు)

3 వ బహుమతులు (1000) రూ. 500 ఒక్కొక్కటి (ప్రతి సీరీసులో నాలుగు)
5 అంకెలతో అంతమయ్యే నెంబర్లు 07051 27190 25589 38256 35787 50052 50230 50405 85772 87456

4 వ బహుమతులు (10000) రూ. 50 ఒక్కొక్కటి (అన్ని సీరీసులలో ఈ క్రింది 4 అంకెలతో అంతమయ్యే నెంబర్లకు) 0605 1736 3607 4032 4303 7786 7852 8697 8895 9629

5 వ బహుమతులు (100000) రూ. 10 ఒక్కొక్కటి (అన్ని సీరీసులలో ఈ క్రింది 3 అంకెలతో అంతమయ్యే నెంబర్లకు) 032 103 271 330 418 534 647 742 859 946

6 వ బహుమతులు (100000) రూ. 5 ఒక్కొక్కటి (అన్ని సీరీసులలో ఈ క్రింది 3 అంకెలతో అంతమయ్యే నెంబర్లకు) 084 111 294 334 473 547 644 755 867 919

తమిళనాడు రాష్ట్ర 12-5-85 నాడు ఉ. 11 గంటలకు ఒక్కొక్కటి రూ 1,00,000 గల 5 మొదటి బహుమతులలో ఆంధ్ర మహిళాసభ, విద్యానగరు, హైదరాబాదు వద్ద జరుగును.

Check the result with the official register
Organising Agent
CHANDRA AGENCIES
C 89 South Extension Part II New Delhi
Sales office Hotel Continental Annexe Regal Building New Delhi
Issued by Convenor Durgabai Deshmukh Hospital Raffle Committee Vidyanagar Hyderabad
SUNDAY IS CHANDRA AGENCIES DAY

సంచలనం కలిగించిన ప్రేమ వివాహం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 5: ఉన్నతాధికారుల తోడ్పాటుతో ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో ఇద్దరు ప్రేమికులను విడదీయాలని ఎంత ప్రయత్నం జరిగినప్పటికీ, కాలపరీక్షకు నిలబడి, వారిద్దరూ సాహసంతో దంపతులయిన ప్రేమ వివాహ ఉదంతం తెలియవచ్చింది.

స్థానికంగా ఎట్లాబిపురంలోని మున్సిపల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న శ్రీ గడియారం రామకృష్ణ, రిటైర్డ్ జానీల్దార్‌గారి అమ్మాయి కుమారి కొత్తా రమణి పరస్పర ప్రేమించుకొని వివాహం చేసుకోవాలని నిర్ణయించుకొన్నారు.

కులపట్టింపులు లేకపోయినప్పటికీ హోదాల పట్టింపుతో ఈ వివాహానికి తల్లి తండ్రులు అంగీకరింపలేదు. పైగా పట్టభద్రురాలయిన కుమారి రమణికి సరాసరి సంబంధం నిర్ణయించి, బలవంతంగా నయినాసరే వివాహం చేయాలని తల్లి తండ్రులు సంకల్పించారు.

ఈ పరిస్థితులలో, విడిచిలేక ప్రేమికులిద్దరూ కలసి, కొంతమంది మిత్రుల సహకారంతో తమకు ఈ వివాహం చేసుకోవడానికి గుంటూరునుండి బయలు దేరి, ముహూర్తసమయంవరకూ ఒక మిత్రుడిని ఆశ్రయించి, అతని ఇంట్లో ఉన్నారు.

ఈ లోగా ఆమె కుటుంబ సభ్యులు రంగంలోకిదిగి ఉన్నత పోలీసు, అధికారులను రంగంలోనికి దింపి నానా బీభత్సం చేసినట్లు తెలిసింది. వారిద్దరి ఆచూకీ తెలుసుకోవడానికై శ్రీ రామకృష్ణ సహాధ్యాయులు ఒకరినిఅక్రమంగా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించి వేధించారు.

17వ తేదీ రాత్రి పట్టణంలోని పలు లాడ్జిలపై దాడులు జరిపారు. 18న శ్రీరామకృష్ణ సహాధ్యాయులిద్దరిని అక్రమంగా నిర్బంధంలోకి తీసుకొన్నారు. అనేక మంది అయిన మిత్రులను వేధించారు. చివరికి పోలీసులు విసిగిపోయి 19వ తేదీన వివాహం జరుగుకొని కానలిలో కాపురం పెట్టారనే నిశ్చయానికి వచ్చారు.

అయితే వాస్తవానికి 24 వ తేదీన ద్వారకాతిరుమలలో మిత్రుల సమక్షంలో వివాహం చేసుకొన్నారు.

అధికారికంగా ఎటువంటి నిర్బంధాలు లేకపోయినప్పటికీ ఉన్నత పోలీసు అధికారులు బీభత్సం సృష్టించి ప్రేమికులను విడదీసేందుకు పూనుకోవడం చాలమందికి ఆశ్చర్యం కల్గిస్తున్నది.

మేమే అసలు కమ్యూనిస్టులం మాదే ఎర్రజండా: సి.పి.ఎం.

బందరు, మే 5: ఎర్రజండా పట్టుకొనికల్స్, సర్వలైట్ల పేరుతో గూండాలు మార్క్సిస్టులపైబడి పేదలను ప్రజలంతా ఎదుర్కొనాలి. నిజమైన కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఎం. మాత్రమే. ఎర్రజండా తమ పార్టీదే, దేశంలో ప్రజల, కార్మికుల హక్కుల కొరకు పోరాడుతున్నది కూడా తమ పార్టీయే" నని సి.పి.ఎం. జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ పి. మురళికృష్ణమూర్తి మేడే బహిరంగ సభలో చెప్పారు.

రాష్ట్రంలోని బంటుమిల్లి తాలూకాలో పీర్చాలైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఒక్క ధాన్యంబస్తా కొనకుండా రైతులను బాధిస్తున్నాయి. కిలో రు. 2 లకు దియ్యం రాష్ట్రంలోని ప్రజలందరకు యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వమే దాన్యా పంట ధాన్యం కొనుగోలు చేపట్టాలని శ్రీ సుందరయ్య ఎన్.టి.ఆర్.కు సూచించిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రజలు కార్మికులు రైతులు ఐక్యంగా పోరాటానికి సమాయత్తం కావాలని శ్రీ మురళి విజ్ఞప్తి [illegible] మార్క్సిస్టు పార్టీ [illegible] శ్రీ కె. మధుసూదనరావు [illegible] పాలు.

[illegible] విద్యార్థి నాయకులు శ్రీ వి. [illegible] ప్రసంగానంతరం డా. కె. [illegible] మాట్లాడుతూ "గతంలో కూడా [illegible] ఆందోళన జరిగేది. యిప్పుడు కనీసం ప్రజలు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. ఆందోళన జరపాల్సినదస్థితి రాష్ట్రమంతటా ఏర్పడింది. పాలకులు ప్రజలకు కనీసం మంచినీటిని కూడా అందించలేక పోవటం పైపెచ్చు మంచినీటి వనరులకు రు. 10 కోట్లు కేటాయించినట్లు ప్రకటించి ప్రకటనలతో తృప్తిపడటాన్ని విమర్శించి ఈ వనరులు ఆచరణలోకి తేలేదు అని ఆరోపించారు.

సి.పి.ఐ.అధ్యక్షులు ఎ.ఐ.టి.యు.సి. వారు ఊరేగింపు అనంతరం డా. ఎం. వీ. పద్మనాభరావు అధ్యక్షతను జరిపిన బహిరంగ సభలో సర్వశ్రీ మోదుమూడి శ్రీహరి రావు, వి. గంగరాజు, డి. నిర్మల, కె. పాంబిబీవరావులు ప్రసంగించారు. (వి)

అక్రమ రవాణా అరికట్టు

హైదరాబాదు మే 5

మెదక్ జిల్లా నుండి వేడుకొనగను అక్రమంగా రవాణా చేస్తున్న లారీని విజాపేటవద్ద సిఘా విభాగంవారు పట్టివేశారు. ఆదేరోజున విశాఖపట్నంలో [illegible] విద్యాలయానికి చేరవేయ వలసిన 40 బస్తాల సిమెంటు ఒక కంట్రాక్టరు బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతూ ఉండగా లారీతోసహా 160 బస్తాల సిమెంటును స్వాధీనం చేసుకోవడం జరిగింది. మొత్తం మీద ఏప్రిల్ నెలలో రు. 1,12,79,263 రు. విలువయిన సాహార దాన్యాలు, సిమెంటు రీసెల్ అక్రమ వ్యాపారంలో స్వాధీనం చేసుకొనడమైంది.

గుజరాత్ ప్రభుత్వాన్ని రాజీనామా చెయ్యమంటే మేలు

న్యూఢిల్లీ, మే 5:

గుజరాత్‌లో మామూలు పరిస్థితుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అందుకు ప్రధాని తన పలుకుబడిని వినియోగించాలని భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి విజయరాజే సింధియా డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆమె ప్రధానికి ఒక లేఖ వ్రాశారు. ఇటీవల తాము అహమ్మదాబాద్ సందర్శించినప్పుడు అక్కడ చూచిన దానిని బట్టి శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందనే నిర్ణయానికి వచ్చామని అన్నారు. గుజరాత్ ప్రభుత్వానికి రాజీనామా యివ్వమని సలహా యిస్తే బాగుంటుందని అన్నారు.

సహాయ శిబిరాలలో జీవన పరిస్థితులు దుర్భరంగా వున్నాయని, నిర్వాసితులకు సహాయం చేయటానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

నౌకాబలం అధునీకరణ: తహిల్యానీ వివరణ

బొంబాయి, మే 5

భారత నౌకాబలాన్ని పూర్తిగా అధునీకరించి మిసైలీలు, రంపూటర్లను సమకూర్చడం జరుగుతోందని, తన దార్యతలను విజయవంతంగా నిర్వహించగలదని నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ఆర్. హెచ్. తహిల్యానీ అన్నారు.

ఎలాంటి సవాళ్లనయినా ఎదుర్కోడానికి నౌకాదళం సిద్ధంగా ఉందని ఇక్కడి నౌకాబలాధికారులు నాయకుల స్మారకోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు 93 మంది నౌకాబలం నిబ్బందికి సేనా పతకాలు విశిష్ట సేవా పతకాలను ఆయన బహూకరించారు.

సరిహద్దు రోడ్ల అభివృద్ధికి మండలికి రక్షణమంత్రి సూచన

న్యూఢిల్లీ మే 5:

కంప్యూటర్ సమాచారం, యంత్రాల సహాయంతో పని మెరుగుపరచమని సరిహద్దు రోడ్ల అభివృద్ధి మండలి రక్షణ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కోరారు.

ఈ మండలి 1984-85 సరిహద్దు రోడ్లు నిర్మాణం వాటికి తాకు చేయడంలో రికార్డు సాధించింది. రోడ్ల నిర్మాణంతో పాటు సైన్యానికి అవసరమైన విమానాశ్రయాలు హెలిపాడ్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థల సిబ్బంది. వివాసాలు తదితర భవనాల నిర్మాణం కూడా ఈ మండలి చేస్తోంది. శ్రీ పి. వి. అధ్యక్షతన గురువారం ఇక్కడ జరిగిన మండలి సమావేశంలో ఈ విషయం వెల్లడైంది.

లెక్క చెప్పని డబ్బు తెచ్చిన సిక్కు అరెస్టు

బొంబాయి, మే 5:

ఏమాత్రం సొమ్మో చెప్పకుండా రూ. 84.96 లక్షలు తీసుకుపోతున్న సిక్కు యువకుని శాంతాక్రజ్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. అతనిని 8వ తేదీ వరకు పోలీసు నిర్బంధంలో ఉంచమని పోలీసులను అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.

మాడు వేడుతో న్యూఢిల్లీ నుంచిబక్కడికి వచ్చిన అమృత్‌పాల్ స్వరూప్‌సింగ్ ఆ డబ్బును తీవ్రవాదులకు పంచేందుకు ఆ సొమ్ము తెచ్చినట్లు పోలీసుల కథనం.

'మే డే' దినోత్సవ సందర్భముగా ఆకాశవాణి కార్మికుల కార్యక్రమ విభాగం ఆధ్వర్యములో ఐ. డి. పి. ఎల్. కార్మిక కవులను కుమారి లైలా బొడేకర్ స్టేషన్ డైరెక్టర్, ఎ. ఐ. ఆర్.) అభినందిస్తున్నప్పుడు తీసిన ఫోటో. ఎడమనుంచి: డా॥ వల్లూరి కృష్ణారావు, శ్రీమతి కల్పన ప్రభాకర్, శ్రీ ఆర్. ప్రభాకర్ యాదవ్, శ్రీ చల్లా ధర్మప్రసాద్.

విద్యుత్ సమస్యలపై యువమోర్చా ఉద్యమం

వరంగల్, మే 5:

రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి 12 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వానికి ఏప్రిల్ 15 న సమర్పించామని బి.జె.పి. యువమోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ చంగల్‌రాయుడు యిక్కడి పత్రికల వారితో చెప్పారు. ఏప్రిల్ 30 లోగా సమస్యలను పరిష్కరించకపోతే ఆ తర్వాత ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించామన్నారు ఈ హెచ్చరిక మేరకు మే నెల ఒకటో తేదీ నుంచి ముఖ్యమంత్రికి రాష్ట్ర వ్యాప్తంగా పోస్టు కార్డుల విన్నపాల సంతకాల కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఆందోళనలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజులపాటు సాగుతుందన్నారు. ఈ వ్యవధిలో లక్ష 50 వేల పోస్టు కార్డులు ముఖ్యమంత్రికి చేరుతాయన్నారు.

మే 21 న రాష్ట్రంలోని అన్ని విద్యుత్ డివిజనల్ ఇంజనీరింగు కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని శ్రీ చంగల్‌రాయుడు చెప్పారు. ఆ తర్వాత ఆందోళనను తీవ్రతరం చేయనున్నారు.

వినతిపత్రంలోని డిమాండ్లు ఈ విధంగా వున్నాయి.

రాష్ట్రంలోని చిన్నకాడ రైతులకు నెట్లకు, పంచాయితీల వీధి దీపాలకు, మంచినీటి సరఫరా పథకాలకు ఉచితంగా కరెంటు సరఫరా చేయాలి. అన్ని పూరి గుడిసెలకు ఉచితంగా ఒక బల్బుకు కరెంటు సరఫరా చేయాలి. లోవోల్టేజి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. తెలంగాణ ప్రాంతంలో 220 కిలోవాట్ల లైన్‌ల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలి. విద్యుత్‌లోపం వల్ల కాలిపోయే వ్యవసాయ పంపుసెట్లకు నష్టపరిహారం యివ్వాలి. విద్యుత్‌కోసం దరఖాస్తు పెట్టుకునే రైతులకు 45 రోజుల లోగా కనెక్షన్లు యివ్వాలి.

ఓవర్‌లోడు ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి. రాష్ట్ర విద్యుత్ అవసరాలను రాబోయే ఐదేండ్లకు సర్వేచేసి కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లను సహాయం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలి. (వి)

అవినీతి నిర్మూలనకు త్రిముఖ వ్యూహం

న్యూఢిల్లీ, మే 5:

ప్రభుత్వ శాఖలనుంచి సంస్థలనుంచి అవినీతి నిర్మూలనకు ప్రభుత్వ కృషిలో భాగంగా ఒక త్రిముఖ వ్యూహాన్ని రూపొందించారు.

అవినీతి నిరోధక, నివారణ, కఠిన శిక్షలు ఈ వ్యూహంలోని మూడు అంశాలు. ఇందుకుగాను భారీగా వున్న 370 చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ల పోస్టులో 148 పోస్టులను అదనాన్లో భర్తీ చేయబోతున్నారు. వీరు మరింత సమర్థంగా పని చేసేట్టు చూడాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి.

అసలు దొంగ తప్ప అందరూ భిక్షగాళ్లు

జబల్‌పూర్, మే 5

ఢిల్లీ, కాన్పూర్‌లలోని జాతీయ బ్యాంకులను లక్షల రూపాయల మేరకు దగా చేసిన ఒక సకిల ద్రవ్య కుంభకోణంలో అసలు దొంగ తప్ప అందరూ పట్టుబడ్డారు

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల చేసిన ఫిర్యాదు ఆధారంగా కేంద్ర గూఢచార సంస్థ దర్యాప్తు జరిపి ఈ నేరానికి సంబంధించి చాలా అమాయకులను పట్టుకుంది.

గ్వాలియర్‌లోని సెంట్రల్ బ్యాంకుకు చెందిన బ్రాంచ్ మేనేజర్ చేసిన సకిలి ద్రవ్యపు బిల్లు, కాన్పూర్‌లోని చాలా జాతీయ బ్యాంకుల్లో నగదుగా మార్చుకోవడం జరిగింది.

బ్యాంకు అధికారులలోనూ, స్థానిక ప్రభుత్వాధికారులతోనూ పోలీసులతోనూ కుమ్మక్కయిన ఒక వ్యక్తి దీనికి కారకుడని గూఢచార సంస్థ అనుమానం వ్యక్తం చేసింది. గ్వాలియర్‌లోని అనుమానాస్పదంగా సోదాచేసి చాలా అక్రమ ఎత్తాలు స్వాధీనం చేసుకున్నది.

రూ. 7 లక్షల మేరకు సకిలీ ద్రవ్యపు నగదుగా మారాయి. ఈ కేసులో అసలు దొంగ పరారీలో ఉన్నాడు. గ్వాలియర్ బ్రాంచి మేనేజర్‌తో సహా అరు మంది సిబ్బంది ఉద్యోగులు సస్పెండ్ అయ్యారు.

అసలుదొంగ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

ఫాసిజంపై విజయం వార్షికోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 5

"ఫాసిజంపై చారిత్రిక విజయం" 40 వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 8 నుంచి 26 దాకా శాంతి యాత్రగా ఊరేగింపులు జరపాలని రాష్ట్ర సన్నాహక కమిటీ పిలుపు ఇచ్చింది.

శాసన మండలి చైర్మన్, కమిటీ అధ్యక్షులు శ్రీ సయ్యద్ ముకర్రిమ్ షా ఈమేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ శాంతి కార్యకర్తలు, కార్మికులు, రైతులు, ఉద్యోగులలో ఈ ఊరేగింపు జరిపాక 26 న గుంటూరులో బహిరంగసభ జరుగుతుందనీ మహిళా మండలులు, యువజన సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు వీటిలో హెచ్చు సంఖ్యలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు

కళ్యాణవేళ

ప్రకటనదారులకు మంచి అవకాశం

రోజు రోజుకు సాంఘిక వ్యవస్థ, వివాహ తీరు తెన్నులు మారుతున్నవి. మారుతున్న ధోరణులకు అనుగుణంగా వివాహ సంబంధాల గాలి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పట, వ్యయం అధికమవుచున్నవి. వధువరుల సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కాంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఈ దృష్టితోనే ఆంధ్రపత్రిక (దినపత్రిక) లో వధువరులను గూర్చిన ఒక ప్రకటనల వేరికను ప్రచురిస్తున్నాము. మామూలుగా అయ్యే చార్జీలపైబడి రు 60; దాయితోటు అంటే మామూలు సంగతి ప్రకటనలకు లైనుకు రు 8/- ల చార్జీకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున చార్జీ చెల్లించుంది (లైనులోనుమారు 15-16 అక్షరములు ఇమడగలవు)

నాణ్యత క్షేత్రము తక్కువ లేకుండా ప్రకటన చేయబడుతుంది.

ఈ ప్రకటన విషయము + చార్జీలను మనీ ఆర్డరు/డ్రాఫ్ట్ ద్వారా జతపరచి (బాక్స్ నంబరు కోరు కైరు అదనంగా రు 5/- ల చెల్లించాలి)

ఆంధ్రపత్రిక

గాంధీనగరం, విజయవాడ-3

లేదా

బషీర్‌బాగ్, హైదరాబాద్-29 కు పంపవచ్చును.

ద. మ. రైల్వే ఆంధ్ర లలితకళా అకాడమీ 18 వ వార్షికోత్సవాల సందర్భంగా మృదంగ సమ్రాట్ శ్రీ యల్లా వెంకటేశ్వరరావుకి సన్మానం జరపగా మెమెంటోను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ క్రాంతికుమార్ అందిస్తున్న దృశ్యం.

కళామంగళ

సాంస్కృతిక వ్యవహారాల శాఖ
ఆంధ్ర ప్రదేశ్ నృత్య అకాడమి
మరియు రవీంద్ర భారతి
సంయుక్త ఆధ్వర్యంలో

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి

సందర్భంగా

ది. 7-5-1985 మంగళవారం సా. 6.00 గం.లకు
రవీంద్ర భారతి, హైదరాబాదులో

ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమానికు
అందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాం

ప్రదర్శనానంతరం రవీంద్ర భారతి నుండి విశేష ప్రాంతాలకు రోడ్డు రవాణా సంస్థ బస్సులు ఏర్పాటు చేయబడినవి.

DIPR o 1206/Adl/C-/85

విత్‌డ్రాయల్ నోటిఫికేషను

జి. వో. నెం. 171 తేది: 21-2-85

1894 వ సంవత్సరము భూసేకరణ చట్టములోని సెక్షను 48 (1)లోని, 1923 వ సంవత్సరము 38 ప్రకారము సవరింపబడిన రీతిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు వారు యీ క్రింది భూములను భూసంపాదననుంచి తొలగించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసినారు. ఈ దిగువ భూములు చిత్తూరు జిల్లా సత్యవేడు తాలూకా వానెల్లూరు గ్రామమునకు సంబంధించి తెలుగుగంగ ప్రాజెక్టులోని తెలుగుగంగ కాలువకు అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే జి. ఓ. ఆర్. టి. నం. 799 (నీటి పారుదల) ప్రాజెక్టు శాఖ తేది 17-7-84 మరియు గవర్నమెంటు మెమో నం. 696 తేది 17-7-84 ఆమోదించబడి ఆంధ్రప్రదేశ్ రాజ పత్రము నం. 377 తేది 19-7-84 ప్రత్యేక సంచిక పేజీ 46 నుండి 51 వరకు ముద్రించబడినది.

షెడ్యూలు

జిల్లా : చిత్తూరు తాలూకా : సత్యవేడు
గ్రామము : వానెల్లూరు

సర్వే నంబరు	భూమి వివరము	విస్తీర్ణము యు. సెం.	పట్టాదారు లేక అనుభవదారు పేరు
1	2	3	4
75/3వి	పుంజ	0-08	కె. రామలింగారెడ్డి తండ్రి వీరాస్వామిరెడ్డి

(సం.) కె. కృష్ణయ్య,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

తిరుమల-తిరుపతి దేవస్థానము తిరుపతి

టెండరు నోటీసు

1. 1985-86 సంవత్సరములో క్రింది పెద్యూలులో తెలియపర్చిన విధంగా ప్రభుత్వ కూపులనుండి, తిరుపతి II వ కొత్త సత్రంవద్దగల టి. టి. డి. ఫ్యూయల్ డిపోకు ప్రయివేటు లారీలద్వారా వంటచెరకు రవాణా చేయుటకు కన్సర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్సు, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారు సీలువేసిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండర్లు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారికి సీలువేసిన కవర్లలో 17-6-85 సా. 12-00 (ఐ ఎస్ టి) వరకు అందచేయవలెను. వాటిని అదేరోజు సా. 12-15 గం.కు హాజరైన టెండర్ల సమక్షంలో తెరచెదరు.

2. టెండరు దాఖలుమెంట్లను కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారి నుండి ఆఫీసు పని వేళలలో, టెండరు దాఖలుమెంట్ల ఖరీదుకు చెలాన్ దాఖలుచేసుకొని పొందవలెను. రొఖము లేదా మనిఆర్డర్లు అంగీకరించబడవు.

3. టెండరు దాఖలుమెంట్లను పోస్టుద్వారా టెండరర్ల బాధ్యతపై పంపవచ్చును. అవి చేరుటలో ఆలస్యమునకు గాని, యితర ప్రావచ్చు కష్టనష్టములకుగాని డిపార్టుమెంటుకు బాధ్యతలేదు. కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, టి.టి.దేవస్థానములు తిరుపతి వారి పేర్న డ్రా చేసిన డిమాండు డ్రాఫ్టులు లేదా మనిఆర్డర్లను, టెండరు దాఖలుమెంట్లు పొందుటకై దాఖలు చేసుకొనవలెను.

4. ఈ డిపార్టుమెంటు సరఫరా చేసిన నిర్ణీత ఫారములలో టెండర్లను సీలువేసిన కవర్లలో వుంచి కవరుపైన "టెండరు" అని వ్రాసి కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారికి పంపవలెను. టెండర్ల అడ్రసు, పని పేరును కూడా టెండరు కవరుపై తప్పనిసరిగా వ్రాయవలెను.

5. టెండర్లు ధరావతును డిమాండు డ్రాఫ్టు లేదా పే ఆర్డరు ద్వారా మాత్రమే టెండరుతోపాటు చెల్లించవలెను.

వ. నెం.	కూపు పేరు	రవాణా చేయుటకు నిర్ణయించిన సుమారు పరిమాణం	టెండరుతోపాటు చెల్లించవలసిన ధరావతు	పని పూర్తి చేయవలసిన కాలము	అగ్రిమెంటు ఫారం	టెండరు దాఖలుమెంట్ల వెల
I. రాజంపేట డివిజన్						
1.	బాలపల్లి FC XIX & XX	1100 టన్నులు	రూ. 2000	1-4-85 నుండి 31-3-86	ఎల్. ఎస్.	రూ. 20
2.	పలివేంద్ల FC XX	340 టన్నులు	1350	1-4-85 నుండి 31-3-86	ఎల్. ఎస్.	20
3.	పుల్లంపేట FC XIX & XX	170 టన్నులు	875	1-4-85 నుండి 31-3-86	ఎల్. ఎస్.	20
4.	తుమ్మలబైలు FC XIX & XX	170 టన్నులు	875	1-4-85 నుండి 31-3-86	ఎల్. ఎస్.	20
II. చిత్తూరు తంపు డివిజన్						
1.	కోటకడుపల్లి FC XIII	170 టన్నులు	600	1-4-85 నుండి 31-3-86	ఎల్. ఎస్.	20
2.	సిద్దలగండి FC XIII & XIV	250 టన్నులు	900	1-4-85 నుండి 31-3-86	ఎల్. ఎస్.	20
3.	తలకోన తంపు FC XXV	250 టన్నులు	900	1-4-85 నుండి 31-3-86	ఎల్. ఎస్.	20
4.	తలకోనవెస్టు FC XXV	250 టన్నులు	900	1-4-85 నుండి 31-3-86	ఎల్. ఎస్.	20
5.	బాదుల FC XXVII	170 టన్నులు	800	1-4-85 నుండి 31-3-86	ఎల్. ఎస్.	20
III. చిత్తూరు వెస్టు డివిజన్						
1.	కందూరు కనుమ FC XXIII & XXIV	340 టన్నులు	2030	1-4-85 నుండి 31-3-86	ఎల్. ఎస్.	20

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధననామ సం. వైశాఖ బ. విదియ : సోమవారం

1985 వ సం. మే 6 సోమవారం బ. విదియ : సా. 6_29. అనూరాధ : సా. 7_06. వర్జ్యం : రా. 12_13 మొదలు 1_41 వరకు.

1985 వ సం. మే 7 మంగళవారం బ. తదియ : వ. 8_37, జ్యేష్ఠ : సా. 5_02. వర్జ్యం : రా. 12_33 మొదలు 2_03 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మవథములెల్లన్

[మహాభారతము]

శ్రీ క్రోధననామ సం. వైశాఖ బ. విదియ : సోమవారం



స్మృతి తప్పటం

మెదడు, నరాల సంబంధ రోగాలలో కొన్ని ప్రత్యేక లక్షణాలు కనబడుతాయని గతవారం తెలియజేశాను. వాటిలో ఒకటయిన తల తిరగటం అనే లక్షణాన్ని గురించి గతవారం తెలియజేశాను. ఈ వారం స్మృతి తప్పటం గురించి వివరించాలి.

స్మృతి తప్పటం అనే లక్షణం అందరికీ, వైద్యులకీ త్వరితంగా చికిత్స చేయాలనే విషయాన్ని ప్రస్ఫుటం చేస్తుంది. ఇలా ఒకటి రెండుసార్లు జరిగితే న్యూరాల కష్టాలకి చూపించవలసి ఉంటుంది.

ఫిట్లు రావటానికి, తెలివి తప్పటానికి గల వ్యత్యాసాన్ని తెలుసుకోవటం చాలా అవసరం. ఫిట్లు వచ్చినట్లు తెలిసిన తర్వాత రోగ నిర్ణయం సులభమవుతుంది. ఫిట్లు రావటం, రోగికి తెలియకుండా మూత్ర విసర్జన జరగటం. నాలిక కొరుక్కోవటం మొదలయినవని ఇతర రోగాలలో ఉండవు.

తీవ్రమయిన పాండురోగం (అనీమియా) ఉన్నవారు కూర్చోని ఉన్నప్పుడే తెలివి తప్పటం జరుగుతుంది. అర్థోస్టిక్ హైపోటెన్షన్ అనే హృద్రోగం ఉన్నప్పుడు శారీరకంగా శ్రమిస్తే తెలివి తప్పవచ్చును.

కొందరికి కూర్చొని లేవగానే తెలివి తప్పుతుంది. మరి కొందరు ఎక్కువసేపు ఎండలో నిల్చొని ఉన్నా, రక్తనాళాలలో నుంచి నెత్తురు తియ్యటానికి ప్రయత్నం చేసినా, నెత్తురు చూసినా తెలివి తప్పటం జరుగుతుంది.

పై వాటిలో తెలివి తప్పటం అనేది కొన్ని నిముషాలు మాత్రమే! మెదడుకి రక్త సరఫరా వృద్ధి చెందగానే రోగికి మెలకువ వస్తుంది.

రోగి తలభాగాన్ని క్రిందికి వంచటం మూలంగా రక్త సరఫరా వృద్ధి అవుతుంది. ఇలా జరిగే ముందు నిమిషంలో కళ్ళు బైర్లు కమ్మటం, తల తిరగటం మొదలైన లక్షణాలు రోగులకి కనబడుతాయి.

ఫిట్లు ఉన్నవారికి తెలివి తప్పినప్పుడు చాలా సేపటివరకు మెలకువ రాదు. ఉనికి పీల్చటం నిమ్మదిస్తుంది. శరీరం నీలంగా మారుతుంది. రోగికి మెలకువ వచ్చిన తర్వాత జరిగిన అన్ని సంగతులు జ్ఞాపకం ఉండవు. తలనెప్పి, వాంతులు అధికంగా ఉంటాయి. ఆరోజంతా రోగి ఏపని చేయలేడు.

రోగి రక్తంలోని గ్లూకోజ్ ప్రమాణం తగ్గటంవల్ల స్మృతి తప్పే అవకాశం ఉంది. అయితే ఈ రోగులలో ఫిట్లు రావటం జరగదు.

శరీరంలోని కాల్షియం ప్రమాణం తగ్గటం వల్ల తెలివితప్పే అవకాశం ఉంది. ఎక్కువ శ్రమలో చాలాసార్లు ఊపిరి వదలటం వల్ల కార్బన్ డయాక్సైడ్ ప్రమాణం తగ్గి తద్వారా రక్తంలోని కాల్షియం ప్రమాణంతగ్గి "టెటనీ" అనేరోగంవస్తుంది. అయితే రోగులకి కాళ్ళు వీక్కుపోవటం అనే లక్షణంవల్ల ఇతర రోగాలనుంచి గుర్తించవచ్చును.

మానసిక రోగాలవల్ల తెలివి తప్పటం చాలా అరుదు. ఇటువంటి వారి హృదయ స్పందన, శరీరపు రంగు మారవు. రోగి కదలకుండా ఉంటాడేకాని, స్పృహజ్ఞానం ఉంటుంది. ఇష్టంలేని వాతావరణం నుంచి పరిస్థితి నుంచి పారిపోవాలనే తపన రోగులలో ఎక్కువగా కనబడుతుంది. ఇలా చేయటం వల్ల ఇతరుల దృష్టిని తమవైపుకి తిప్పుకోవటానికి ప్రయత్నిస్తారు. వారి సానుభూతి పొందటమే ఇందులో ముఖ్యోద్దేశం. ఈ లక్షణం ఎక్కువగా స్త్రీలలో కనబడుతుంది.

- డాక్టర్
కె. వెంకటేశ్వరరావు



ఆ రోజు... వచ్చింది!

● అవకాశం వున్నంతవరకూ ప్రతిచిత్రం హైదరాబాద్‌లోనే పూర్తి చేస్తున్న నిర్మాత పి. శశిభూషణ్... తన కొత్త చిత్రం... శిక... ఎడిటింగ్ వర్క్ కూడా హైదరాబాద్‌లోనే పూర్తి చేసి... ఇప్పుడు నిర్మాత రాఘవ కొత్త కంప్యూటర్ ఇడియట్‌లో డబ్బింగ్

వర్క్ ప్రారంభించాడు. డబ్బింగ్ చెప్పడం కోసం... నటీనటులందరూ విమానంలో వచ్చి... విమానంలో వెళ్ళిపోతున్నారు... "మీకు ఈ విధంగా ఖర్చు పెరుగుతుందే మో..." అంటే... అయన... ఖర్చు సంగతి అటుంచి... క్వాలిటీ బాగుంటుందని అన్నాడు...

"చిత్రం ప్రారంభం నుంచీ... చివరి వరకూ... హైదరాబాద్‌లోనే పూర్తి చేయాలని కోరిక!... ఈ సారి రాఘవ డబ్బింగ్ డిపేటర్ రావడంతో... మరింత సులువు అయింది నా పని!... నా ఆలోచనలకు తగ్గట్టుగా... సెన్సార్ ఆఫీసు కూడా... ఈ నెలాఖరున వస్తుందంటున్నారు.. వచ్చేస్తే... సెన్సార్‌కూడా... ఇక్కడే చేయించేస్తాను! అన్నాడు ఆయన...

గత 20 సంవత్సరాలుగా... పరిశ్రమను హైదరాబాద్‌కు తరలించాలని పెద్దలంతా ప్రయత్నిస్తున్న సంగతి అందరికీ తెలుసు!... ఆ రోజు ఇక ఎంతో దూరంలేదు!

తమిళంలో డిస్కో సంగీతం

● మొన్న తమిళ ఉగాదికి 20 తమిళ చిత్రాలు విడుదల అవుతాయి అనుకున్నారు... వాటిలో 7 తమిళ చిత్రాలు ఉగాదినాడు విడుదల అయినాయి. విడుదలయిన ఏడుచిత్రాలలో రెండుమాత్రం బాగున్నాయి అన్నాడు. అందులో ఒకటి తెలుగులో వచ్చిన కథే! ఇన్ని చిత్రాలు వచ్చినా... అంతకు ముందే విడుదలైన నాగేష్ కొడుకు నటించిన డిస్కో డాన్సర్ తమిళ చిత్రం విజయవంతంగా నడుస్తోంది. ఒక్క చిత్రంలో నాగేష్ కొడుకు నెంబర్ హీరోల్తో సమానంగా విలువిస్తాడు!!

ఆందోళనకలిగిస్తున్న 'నక్షత్రయుద్ధాలు'

అణ్వస్త్రాలసమస్య ఇప్పటిదికాదు. కొన్ని వందేళ్ళరాలుగా ప్రపంచశాంతిని బాధించే వాళ్ళకి ఈ సమస్య దాడిస్తూనే ఉంది. అణ్వాయుధాల ఉయారీపై ఆంక్షలు విధించాలనీ, పరిమితులు ఉండాలనీ, లేకపోతే మానవాళికి ముప్పుతప్పదని శాంతికాముకులు హెచ్చరిస్తూనే ఉన్నారు. మాట వరసకి తప్పులే తడుగుతునే ఉన్నాయి కాని- అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలు తమ వంతాలని వదలిపెట్టడం లేదు. ఈ అంశాలని సంబంధించినంతవరకు ఆ రెండు రాజ్యాలకి చిత్తశుద్ధిలేదనే చెప్పాలి. ఇక పోతే అమెరికాకి పెంపొందేదేశాలు ఉన్నట్లే రష్యాకి వంతపాడే దేశాలుకూడా ఉన్నాయి! ఈ ఇరువర్గాలకి చెందిన దేశాలమధ్య సాగుతున్న ఈ బోటీ రుష్వ' కొనాలాక దారితీస్తుంది. ఆ పరిమాణాలకి ఈ దేశాలే కాక ప్రాంతానికి సహనానికి అవాటువడి కాస్తో కూస్తో మానవతావిలువలకి కట్టుబడి ఉన్న దేశాలుకూడా బలికాక తప్పవు.

అయితే ఈ మాటలని విసేవారెవ్వరు చెప్పడిక "స్టార్ వార్స్" రంగంలోకి వచ్చింది. రష్యావాళ్లు జీవజాతులని సజీవంగా తుడిచిపెట్టగల శక్తిన్న అతి ప్రమాదకరమైన క్షిపణులని అంతరిక్షంలోకి ప్రవేశపెడుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఈ క్షిపణులని సమూలంగా నాశనంచేయటానికి వీలుగా యునైటెడ్ స్టేట్స్‌కి చెందిన "స్ట్రాటెజిక్ డిఫెన్స్ ఇనిషియేటివ్" కొన్ని ఏళ్ళకాలపు అమలు పరచటంలోంది. ఈ ఏళ్ళకాల ప్రకారం శత్రువర్గానికి చెందిన క్షిపణులని కాని, వేధులనుకాని, ప్రమాదాన్ని గుర్తుతెచ్చే మరే విధమైన ఆయుధాలని కాని నాశనం చేయటానికి వీలుగా లేజర్ వ్యవస్థని రూపొందిస్తారు. ఈ లేజర్ వ్యవస్థకి అనుసంధానంగా అంతరిక్షంలో ఉపగ్రహాలూ, సాగరగర్భంలో జలాంతర్గాములూ, భూతలంలో ఉన్నతశ్రేణి పర్వతాలపై ఉంచే న్యూక్లియారీ కంప్యూటరైజింగ్ కేంద్రాలూ ఉంటాయి. ఇవి ఎంతో సున్నితంగా సంక్లిష్టంగా ఉంటాయి!

శత్రువులని భావించబడేవాడు ప్రయోగించే క్షిపణులని అంతరిక్షంలోని ఉపగ్రహాలూకూడా దృష్టిసారవ్యవస్థని అందించే సంకేతాలనట్టి పర్వతాలపై ఉన్న న్యూక్లియార్ కేంద్రాలులేసర్ ఆయుధాలని ప్రయోగిస్తాయి. ఇవి క్షిపణులని ధ్వంసం చేస్తాయి. అలాగే అంతరిక్షంలో కర్ణికమైన కక్ష్యలో తిరుగుతూ ఉపగ్రహాలపంపించే నేరుగా క్షిపణులని ఎదుర్కొటానికి కిరణ శకల ఆయుధాలని మరుపుగా ప్రయోగించే వ్యవస్థకూడా ఉంటుంది. నేలమీది ప్రయోగాలు విఫలమైనా ఈ ప్రయోగాలు విజయవంతం కావాలి. ఇలాగే జలాంతర్గాముల నుంచి క్షిపణులని ఎదుర్కొనే పద్ధతికూడా, ఎంతో వ్యయప్రయాసతో కూడుకొన్న ఈ పద్ధతులు కలిగించే ప్రమాదాలు ఎలాంటివోకూడా చెప్పలేనివి!

సోవియెట్ యూనియన్‌వాళ్లు ప్రయోగిస్తున్న క్షిపణులు అత్యంత శక్తివంతమైనవి. ఈ క్షిపణులని నాలుగుదశలలో ప్రయోగిస్తారని చెబుతున్నారు.

మొదటిదశని బూస్ట్ అంటారు రాకెట్ ఇంజన్లద్వారా క్షిపణి వాతావరణపరిధిని దాటుకొని అంతరిక్షం చేరుకొంటుంది. రెండవదశని పోస్ట్- బూస్ట్ అనవచ్చు. అయిదునిమిషాలకే అంతరిక్షాన్ని చేరుకొన్న క్షిపణి వ్యవస్థపంచి ఒక చిన్నసైజు బస్సు వంటిభాగం విడివడి అందులోనుంచి పది తక్కువకాకుండా స్వతంత్రంగా పనిచేయగల యుద్ధసంబంధ సూచనాకలలు చెలువడుతాయి. అంతేకాక సూటికిపైగా అల్యూమినియమ్‌లో చేయబడ్డ ప్రమాద కరమైన బెలూన్‌లుకూడా బయటికివస్తాయి. ఇక మూడవదశలో ఈ విడుదలైనవన్నీ పదినిమిషాలలోగా అంతరిక్షంలో బాగా వ్యాపించి నాలుగవదశకి వచ్చేసరికి వాతావరణపరిధిని ప్రవేశించి వాటి వాటికి నిర్దేశించబడిన లక్ష్యాలని చేదించే ప్రయత్నం మొదలు పెడుతుంది. ఇలాంటి ప్రయత్నాలని సోవియెట్‌యూనియన్ చేయడం సందేహం లేకుండా సత్ఫలితాలని ఇస్తుంది. దీనిని ఎదుర్కొనడానికి అమెరికా ప్రయత్నించడం కూడా విదారాన్ని కలిగించే అంశమే.

ఈ క్షిపణులని అంతరిక్షంలోనే పడగొట్టడానికి అమెరికావాళ్లు పన్నుతున్న వ్యూహం ప్రపంచపర్యంతంగా భయాన్ని, ఆందోళనని కలిగిస్తోంది. ఈ వ్యూహంలో వాడుతున్న లేసర్‌లు శివుని మూడోనేత్రం

డా గుమ్మనూరు రమేష్‌బాబు

నుంచి వెలువడే లయకిరణ పుంజాలని అనుకోవలసివస్తుంది. రసాయనిక లేసర్‌లు మొదటివి, హైడ్రోజన్, ఫ్లోరిన్ వంటి వాయువులమధ్య రసాయనిక చర్యని జరిపించి ఉపయోగించే లేసర్‌లని ఇలాంటి లేసర్ అయిదారుల 100 నుంచి 1000వరకు విరించే 100 టన్నుల బరువుగల క్ష్మత్రేమ



కలమైన బెలూన్‌లుకూడా బయటికివస్తాయి. ఇక మూడవదశలో ఈ విడుదలైనవన్నీ పదినిమిషాలలోగా అంతరిక్షంలో బాగా వ్యాపించి నాలుగవదశకి వచ్చేసరికి వాతావరణపరిధిని ప్రవేశించి వాటి వాటికి నిర్దేశించబడిన లక్ష్యాలని చేదించే ప్రయత్నం మొదలు పెడుతుంది. ఇలాంటి ప్రయత్నాలని సోవియెట్‌యూనియన్ చేయడం సందేహం లేకుండా సత్ఫలితాలని ఇస్తుంది. దీనిని ఎదుర్కొనడానికి అమెరికా ప్రయత్నించడం కూడా విదారాన్ని కలిగించే అంశమే.

ఈ క్షిపణులని అంతరిక్షంలోనే పడగొట్టడానికి అమెరికావాళ్లు పన్నుతున్న వ్యూహం ప్రపంచపర్యంతంగా భయాన్ని, ఆందోళనని కలిగిస్తోంది. ఈ వ్యూహంలో వాడుతున్న లేసర్‌లు శివుని మూడోనేత్రం అంటున్నారు. ఎక్స్-రే లేసర్‌ల సంగతైతే చెప్పనే అక్కరలేదు. రమారమి 1400 అటమిక్ బాంబులకి ఒక్క లేసర్ కిరణము సరితూగుతుందని జార్జ్ జె టర్స్ అనే జర్నలిస్టు "టయమ్"వారపత్రికలో రాసాడు! మరి ఇంతటి విపయాన్ని సృష్టించే ఈ "స్టార్‌వార్స్" ప్రతిపాదన ఎందుకోసమో అర్థంకాదు. అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ ఈ ప్రతిపాదనకి అనుకూలంగానే ఉండటం మరింత క్లేశాన్ని కలిగిస్తుంది.

యు. ఎస్ స్ట్రాటెజిక్ డిఫెన్స్ ఇనిషియేటివ్ వారి మీద రష్యా విరుచుకుని పడుతోంది కాని, రష్యామాత్రం క్షిపణులని ప్రయోగించటం సబబేనా అని యు. ఎస్. నిపుణులు అడుగుతున్నారు. ఆత్మరక్షణ కోసం "స్టార్‌వార్స్" ప్రతిపాదనని అంగీకరించటంలో నష్టమేమీలేదని వారంటున్నారు ఈ ప్రతిపాదనవల్ల ఎంత ప్రమాదం రామందో తెలిసికూడా అత్మరక్షణ పేరు మీదున అగ్రరాజ్యమిలా ప్రవర్తించడం ఎంతైనా మనస్తాపాన్ని కలిగిస్తుంది. సోవియెట్ యూనియన్ క్షిపణుల ప్రయోగాన్ని అపు చేయక మొత్తం వనిని 50 శాతమల లోపలే చేసిపెట్టగల క్షిపణులని తయారు చేయగలమా? ప్రకటించటం ఇప్పుకి గాలిని జరచేయడమే! యు ఎస్. కి చెందిన వివుణుడు విల్లియమ్ హూకర్ సోవియెట్‌యూనియన్‌కి తీసిపోని సామర్థ్యాన్ని అమెరికా చూపగలదని అనడం సమస్యని మరింత జటిలం చేస్తుంది.

"స్టార్‌వార్స్" ప్రతిపాదనపట్ల అగ్రరాజ్యాలు రెండూ వేటికవే తమ తన్నులేనట్లుగా భావిస్తూ సానుకూల్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. దినికయ్యేకడ్డు 100 బిలియన్ డాలర్లనుంచి 1 ట్రిలియన్ డాలర్లవరకు ఉంటుంది. ఊహించటానికి కూడా వీలు కానంత భారీవ్యయాన్ని సయితం కాలదన్ని "స్టార్ వార్స్"ని సృష్టించడం చేజేతులా మృత్యుదేవతని ఆహ్వానించడమే అవుతుంది. ఈ సమస్య ఈ రెండుదేశాల లేదా అదేశాలకి చెందిన మిత్రదేశాల సమస్య కాదు ఇది ప్రపంచ సమస్య. దీనిపై నిర్ణయాలు తీసుకొనే నైతికహక్కు అగ్రరాజ్యాలైనంతమాత్రాన అమెరికా, రష్యాలకి లేదు! అయితే ఆ దేశాలకి చెప్పేవారెవరు? చెప్పినా పట్టించుకోకపోతే జరిగే పరిణామాలకి బలి కాబోయేది ఎవరు? వారు మాత్రమేకాదు. మొత్తం జీవజాతి!

కనీసం ఈ క్షణంలోనైనా పరివర్తన తెచ్చుకొని ఈ దీపిని, ఈ శ్రమని, ఈ కర్చుని మానవ ప్రయోజనకరమైన కార్యాలకి వినియోగిస్తే ఎంతో సంతోషకరం కాదని అణుశాస్త్రవేత్తలే అంటున్నారు.

యుద్ధకాండ

యామినీబాల పద్మనాభస్వామి

107 వ సర్గ

—: శరచ్ఛేదం :—

తతః క్రుద్ధో మహాబాహుః రఘూణాం కీర్తివర్ధనః
సంధాయ ధనుషా వీరః శరమాశీవిషోపమమ్ 53
రావణస్య శిరోనచ్ఛిందన్ శ్రీమజ్జ్వలిత కుండలం
తచ్ఛిరః పతితం భూమౌ దృష్టం లోకైస్త్రిభిస్తదా 54

అలాగు అమానుషంగా, లోకభీకరంగా యుద్ధం జరుగుతూండగా- రఘువంశముక్తామణి జగదేకవీరుడు రాముడు కోపాతామసముతో విషసర్పాన్ని పోలిన బాణం వింతి సంధించి రావణ శిరస్సు లక్ష్యముగా ప్రయోగించాడు. అది రెప్పపాటులోనే శిరస్సును ఛేదించింది. ముల్లోకాలవారూ కుండలాలతో తళతళ మెరుస్తూ త్రెగిపడిన రావణుని తలను కళ్ళారా చూశారు.

తస్యైవ సదృశం చాన్యత్ రావణస్యోత్థితం శిరః
ఇలా తల త్రెగిపడ్డాది. తక్షణమే ఒకతల తెగినచోట పొడసూపింది.

తతోప్యస్త్రం క్షిప్రహస్తేన రామేణ క్షిప్రకారిణా 55
ద్వితీయం రావణ శిరః భిన్నం సంయతి సాయకైః
భిన్నమాత్రంతు తచ్ఛీర్షం పునరన్య త్ప్రదృశ్యతే 56

ఎంత వేగం శిరస్సు త్రెంచిందో అంతవేగంగా రాముడు నిశిత శరం ప్రయోగించి ఆ రెండవ తలను తెగవేశాడు. వెంటనే అక్కడ మళ్ళీ మరొక తల ప్రత్యక్షం.

తదప్య శని సంకాశైశ్ఛిన్నం రామేణ సాయకైః
ఏవమేకం శతం భిన్నం శిరసాం తుల్యవర్చసమ్ 57

ఆ తలనుకూడా రాముడు వజ్రానికి సాటికాగల దారుణ బాణాలచే తెగగొట్టాడు. అలాగూ నూరుతలలు రాముని బాణాలచే తెగివడటం జరిగింది.

నచైవ రావణస్యాంతో దృశ్యతే రావణక్షయే
తల తెగిన ప్రాణి బాధారికదా! అదే రావణుని విషయమై జరగలేదు. మరి వీని నాశం?

తతః స్వర్వాప్త విద్వేషః కౌసల్యానంద వర్ధనః 58
మార్గణైర్బహుభిర్ముక్తః చింతయామాస రాఘవః 59

అస్త్ర విద్యలో అందెవేసిన చేయి రాముడు. జగదేక ధనుర్ధరుడుగా ప్రసిద్ధుడైనవాడు. అన్నివిధాలబాణాలు వైవసమై ఉన్నాయి. అప్పుడు ఇలా విచారించాడు.

(సశేషం)

దినఫలం

6_5_1985 సోమవారం శక సం. 1907 _ వైశాఖం _ 16

* మేషం : బాలమందికి ఆరోగ్యలోపం ఏర్పడవచ్చు. బహుశాగ్రత్తగా పండరింపదగిన దినం. ఎంతోకాలంగా అందుబాటుకాని ద్రవ్యం అందగల సూచనలున్నాయి.
* వృషభం : ఉన్నది ఉంచుకోకుండా అవసరంగా యితరులకు డబ్బు అప్పుగానిచ్చి యిబ్బందులపాలు కానున్నాడు. బంధుమిత్రులకు సాయపడవలసిన అగత్యమున్నది.
* మిధునం : కళాసాహితీరంగాన మీ ప్రజ్ఞ బహుముఖంగా వికసించే మార్గమున్నది అవసరానికి తగినంత డబ్బు అయినా చేతికి అందుతుంది. గ్రహింపండి.
* కర్కాటకం: విధి విధానంలేకుండా శ్రమిస్తాడు, అయినా ఫలితం శూన్యం. బంధద్వేషానికి, స్నేహితులవలన ఈసడింపునకు గురికావలసిన దినం.
* సింహం : స్థితియందు పెంపు కనిపిస్తుంది. రాజకీయ మిత్రవర్గాన్ని కలిసికొని గలుగుట గమనింపదగిన అంశం. లాభాదేవిలో మానసికాందోళనకి గురికావలసిన దినం.
* కన్య : ఏ రంగంలో శ్రమించినా లబ్ధి అంతంతమాత్రమే. మీ మనసు ఏవిధంగా నెరవేరే మార్గంలేదు. మనసు యిబ్బంది ఏర్పడుతుంది.
* తుల : ఇంట దొంగతనం జరగవచ్చు. మతిమరపుమూలంగా వస్తువులు పోగొట్టుకోవచ్చు. ఎవరిని నిందించీ దినం మందిదికాదు.
* వృశ్చికం: చాలీచాలని అయివోజులతో ఎంతోకాలంగా యిద్దుండియడుతుంది. దినం మరీ ప్రయాసపడుతుంది. చాలమందికి ఆరోగ్యలోపం చెప్పదగిన దినం.
* ధనుస్సు : ఇతరులకై శ్రమించవలసిన దినం. స్వవిషయాలనుగూర్చిన ప్రాతులాటవెనకపడుతుంది. చేసే ఉద్యోగమందు ఏదో ఆటంకం రానున్నది గ్రహింపండి.
* మకరం : అవసరాలకు తగినంత రొఖం అందుతుంది. ఒకవొక విషయంలో ఎంతో శ్రమించి చివరకు వదలివేయటం సంభవం.
* కుంభం : అనుకొననివిధంగా హఠాత్తుగా ప్రయాణం చేయవలసిన అగత్యం ఏర్పడుతుంది. ఎన్నడో పోగొట్టుకొన్న వస్తువులనుగూర్చిన లోగట్టా తెలిసికొంటారు.
* మీనం : వత్రికా విలేఖరులవుగాని, కళారంగాన అనుభవంగలవారికిగాని, రచనా మార్గాన చాకచక్యం గలవారికిగాని యోగ్యమైన దినం, చక్కని అవకాశాలు లభ్యం కానున్నవని గ్రహించాలి.

ఆయుర్వేద సుభాషితాలు

(గతసంచిక తరువాయి)

స్పర్శాజ్ఞత్వ మతిస్వేదః
సవా వై వర్ష్యమున్నతిః
కోశానాంతో మహర్ష్ణ
కందూస్తోదః శ్రమక్లమః॥
(చరక సంహిత)

స్పర్శజ్ఞానం లేకపోవడం, చెమట ఎక్కువగా పట్టటం, చెమట అసలే పట్టకుండడం, చర్మంలో రంగుమార్పు దద్దుర్లు, ఉబ్బెత్తుగా మందుట, అకస్మాత్తుగా రోమాంచ మేర్పడుట, శరీరంలో దురద, నూదిలో పొడిచినట్లుండుట, కొంచెం పనిచేసి నప్పటికీ ఎక్కువ బడలిక, (ఇవి కుష్ఠురోగం సంభవించే ముందేర్పడు లక్షణాలు).

వ్రణానా మధికం శూలం
శీఘ్రోత్పత్తి శ్చిరస్థితిః
దాహః సుప్తాంగతా చేతి
కుష్ఠ లక్షణ మగ్రజమ్॥
(చరక సంహిత)

వ్రణాలలో నొప్పి ఎక్కువగా సుండడం, వ్రణం సులభంగా ఏర్పడడం, ఎక్కువ రోజులు దాటిండడం, శరీరంలో మంట, తిమ్మిర్లు ఇవి కుష్ఠు రోగం సంభవించేముందు ఏర్పడే లక్షణాలు.

మ్రియతే యది కుష్ఠేన
పునర్జాతో పి గచ్ఛతి
నాతః కష్టతరో రోగో
యథా కుష్ఠం ప్రకీర్తితమ్॥
(సుశ్రుత సంహిత)

కుష్ఠురోగం గలవాడు. ఆ వ్యాధి పూర్తిగా నివర్తించకముందే చనిపోయి నట్లైతే వాడు మరు జన్మలోగూడా కుష్ఠు రోగిగానే పుడుతాడు గాన కుష్ఠురోగానికన్నా మొండిరోగం వేరొకటి లేదు. (కుష్ఠు పాపవ్యాధి గాన దానికి సంహారం జరగకపోతే జన్మాంతరంలో గూడా ఆ పాపం ఆ మనిషిని వెంబడిస్తుందని భావం).

(సశేషం)

— ఆయుర్వేద శిరోమణి
- రాజరాజేశ్వరశర్మ, విజయవాడ

తణుకులో ఫోనులు: వీరాస్వామి విమర్శ

తణుకు, మే 5 : తణుకు వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీ గవిరిడి వీరాస్వామి తణుకులో టెలిఫోన్లు సహాయ నిరాకరణ, సిబ్బంది నిర్లక్ష్యాన్ని నిశితంగా విమర్శించారు.

ఫోను యెత్తితే ఎంతో కాలానికిగాని అటునుండి సమాధానం వుండదని. అప్పుడైనా కావలసిన నెంబరు యివ్వరని, ఆ నంబరు కావలసినది కానందువల్ల వారితో చిన్న పేచీలు సాధారణమయ్యాయని శ్రీ వీరాస్వామి చెప్పారు. యీ అశాకర్యత వల్ల పెద్ద మొత్తాలలో నడిచే వ్యాపారం దెబ్బతింటోందని, ప్రజా బహాళ్యం యీ పరిస్థితులవల్ల తీరని అశౌకర్యం అనుభవిస్తున్నారని విమర్శించారు. (క)

లేఖలు

అదుకోండి

అయ్యా, పశ్చిమగోదావరిజిల్లా యర్నగూడెం గ్రామంలో అగ్నికి ఆహుతి అయిన కుటుంబ సభ్యులను తలుచుకొంటూ కష్టాలితం పరుతురామ ప్రీతికాగా రేపటి భవిష్యత్‌పట్ల భయం శోకతప్తులయిన 15 కుటుంబాలను మానవతా దృష్టిలో అదుకోండి. కన్నకలలు అదిలోనే అగ్నిలో కరిగిపోగా, కన్నీళ్ల మాత్రమేమిగిలిన, రెక్కాడితేకాని డొక్కాడని సోదరులను మీ దొడ్డగుణంచూపి, నిరాశ్రయులను అదుకోవల్సిందిగా యువజన సంఘాలను, స్వచ్ఛంద సంస్థలను నా సోదరుల తరపున మనవి చేస్తున్నాను.

ఎ. వి. కె. రామారావు, (విపేక్)
దేవరపల్లి, 534313.

గ్రామ సమస్యలు

అయ్యా, కరంరాజు కొండూరులో "నిత్యావసర సరుకులు ఇవ్వడంలేదు" అనే నా లేఖను మీరు ప్రచురించిన చాలా రోజుల తర్వాతనాని పౌరసరఫరాల శాఖాధికారులకు మీపై దయ కలుగలేదు, ఎట్టకేలకు నిన్న శనివారం తేది 20.4.85న "పెనుమూలి" గ్రామ చౌక ధరల డిపో నిర్వహించుటకు ఎప్పటినుంచో ముందుకు రానందున ఈ విధంగా పొరుగు గ్రామానికి (పెనుమూలి) మా గ్రామం కోటా (కరంరాజుకొండూరు) కూడా కేటాయించినట్లు గుంటూరు జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వులో వున్నది. ప్రస్తుతానికి బియ్యం "కార్డుకు 25" కిలోలు చొప్పున ఇస్తున్నారు. పంచదార, నూనె, గోధుమలు కూడా ఇదే పద్ధతిలో ఇవ్వగలరని ఆశిస్తున్నాము. మా గ్రామ సమస్యను వెలుగులోనికి తెచ్చి మా గ్రామ సమస్య పరిష్కారమయ్యేలా చేసిన "ఆంధ్ర పత్రిక" దినపత్రికకు, మా గ్రామ ప్రజలందరి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు సమర్పించుకుంటున్నాము. అలాగే ఈ సమస్య విషయమున తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించిన మా గ్రామ సర్పంచ్‌గారు శ్రీ షేక్ అన్వర్‌కు ఈ సమస్యను ఇటీవలే మరొకసారి (22.4.85) వెలుగులోనికి తెచ్చిన గ్రామ యువకుల సంఘం అధినేత అబ్దుల్ రజాక్ గారికినీ మా శుభాకాంక్షలు.

(శ్రీ) అనంతశర్మ, శివాలయం, మహంకాళమ్మ దేవాలయం వీధి, కరంరాజు కొండూరు—522330.

కాలువ

అయ్యా, సెంట్రల్ డెల్టా మెయిన్ కాలువ నుండి వ్యాలి లాకుపైన తూము ఇచ్చి పంట కాలువ త్రవ్వినచో కట్టుంగనాకతిమిల్లి అంకంపాకా ఆయకట్టు భూములు 1700 యకరాలకు 9 లక్షల 33 వేల యస్టిమేట్ 1983 లోనే చేసిరి ఈ వేసవిలో కాలువ త్రవ్వు ప్రారంభించేదరని కట్టుంగనాకతిమిల్లి అంకంపాకా రైతులు ఎదురు చూస్తున్నారు.

కంటిపూడి వెంకటరావు శ్రీ సీతారామ రైతు సంఘం.

సినిమా కబుర్లు

అయ్యా! ఇటీవల మీరు కొత్తగా ప్రవేశపెట్టిన 'సినిమా కబుర్లు' న్యూ ఫీచర్ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకొంటున్నది.

ఆర్. కె. శ్రీధర్, రాజా క్రేడర్స్
16_6_58 సింధూపురం

ప్రజాసేవ

కొత్తకొత్తి నినాదాల బాకాలు దంచగలం
ఓటునాడు మాటలతో మోజులెన్నో
రేపగలం
ఏ ఓటరు దగ్గర ఆ పాట పాడగలం
ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి వచ్చెయ్యగలం
ప్రజాసేవకు పట్టాయిస్తే
అధిక దిగువది పంజులెన్నో పండించగలం
మంత్ర పదవి అప్పగిస్తే
ఏ చట్టంలో నయినా చుట్టరికం కలపగలం
కొన్నాళ్ళయినా మంత్రి హోదాలో
వెలగనిస్తే
మా దేశభక్తి అందరికి నిరూపించగలం
ఎన్నాళ్ళ నుంచో సరదా పడుతున్నాం
మమ్మల్ని ఒకసారి ప్రజాసేవ చెయ్యనియ్యండి

- ప్రేమ్‌జీవ్

బిమ్మంలో సరళాకుమారి బావయుక్త నృత్యాభినయం

బిమ్మం, మే 5: ఇటీవల బిమ్మం కళాపరిషత్ పునరుద్ధరించబడింది. నెలకొక్క ప్రదర్శన చొప్పున బిమ్మం రంగస్థలానికి వేదికయింది కళాకారులను పరిచయం చేసే తలంపుతో స్థానికంగా బిమ్మం కళాపరిషత్ మళ్ళీ ప్రారంభించబడింది.

వారి కార్యక్రమంలో భాగంగా ఇటీవల స్థానిక ఆంధ్ర బాలికోన్నత పాఠశాలలో కుమారి సరళా కుమారి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.

వివిధ భంగిమలలో, రాగతాళయుక్తంగా సాగిన ఈ నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకొన్నది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కె. నారాయణరెడ్డి (సూపరింటెండెంట్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు) వచ్చారు.

కిక్కిరిసిన ప్రేక్షకుల సమక్షంలో కుమారి సరళా కుమారి "కొలువైతివా రంగసాయి" శ్రీ దేవులపల్లి వారి రచన. శ్రీ రంగనాథస్వామిని కీర్తిస్తూ ఆ స్వామి సౌందర్య రూపం వర్ణిస్తూ ప్రేక్షకులు మెచ్చేలాగ కుమారి సరళ అభినయించారు అలువేలు మంగానివాసం. అన్నమాచార్యులు గానం చేసిన క

(గత సంచిక తరువాయి)

54 "నాయెడ్డు దొంగ యెద్దని ముందరే చెప్పానయ్యా! దానికి హుషారొస్తే దొడ్డు లేస్తుంది. సాయంత్రానికి వైకుంఠపురం చేరుకుంటాము దాబయ్యా. మీరోపని చేస్తారా?

రెండు క్రోసుల్లో "చెరువుపాళెం" వుంది. ఎద్దుని ఒక కాడికి కట్టేస్తా. అమ్మగార్ని, అమ్మాయిగార్ని బండిమీద కూర్చోపెట్టి, మీరిద్దరూ యిపక్కకాడి పట్టుకొని, అప్రక్క యెద్దుతో సమానంగా నడుస్తూవెళ్లిపోతే చెరువుపాళెంచేరుకుంటాం. అక్కడ మా దామ్మర్ది "సోదయ్య" వున్నాడు. ఈ కథకు పాత్రనెరిగే మాటలు హుటీ వాడు యిక్కడితన వస్తాడు. వాడు వకవైద్యంలో మహా నేర్పరి. ఎద్దుని లేపి డోలుకొస్తాం. తర్వాత చెరువుపాళెంనుంచి మా దామ్మర్ది బండితీసుకుని వైకుంఠపురం వెళ్ళిపోదాంబాబయ్యా. ఇంతకన్నా నాకు వేరే ఆలోచన తట్టడం లేదు. మీరు సెలవివ్వండి."

అన్నాడు కోటయ్య.

"ఛంపావుకదరా కోటయ్యా!! మేం ఎద్దులకాడి పట్టుకొని, అంతదూరం నడవాలన్నమాట! ఆపని నువ్వే చెయ్.

"నేను నెదిలే మీకు తెలియదు బాబయ్యా! యీ ఎద్దు దొంగెద్దు. వున్నట్టుండి పురకడం మొదలెడితే, దాన్ని మీరు పట్టుకోగలరా?

సమయం చాలా వృథా అయిపోయింది. దీన్ని వదలకుండా నేనొక్కడే పట్టుకొని వుంటా. మీరు నెప్పినట్టు నేస్తే, ప్రయాణం సక్కగా జరుగుతాది."

అన్నాడు కోటయ్య. సుబ్బావధాన్లకు కోపం వచ్చి.

"నే చెప్పినట్టు నువ్వు విను. ఆపలుతాడు ఈచెట్టుకు కట్టేద్దాం. అది యెక్కడికీ వెళ్ళదు. నేను యిక్కడే కాపలా వుంటాను. నువ్వు వెళ్ళిరా" అన్నాడు.

"మీ సలుగురూ ఇక్కడే వుంటారా బాబయ్యా!"

"కాదు, అమ్మగార్ని, అమ్మాయిగార్ని తీసుకెళ్ళు. వాళ్ళుకూడా వుంటారు. తర్వాత మీదామ్మర్ది బండిని కట్టించి, నువ్వూ మీదామ్మర్ది ఇక్కడికురండి. అప్పుడు ఎద్దును లేపుకొని వెళిపోదాము.

అన్నాడు సుబ్బావధాన్లు.

"ఎంత అపశకునం జరిగిందిరాబాబూ" అని బాధపడుతూ మూగగా నిలబడి ఉన్నాడు పూజారి.

"సరేలే బాబయ్యా! సామాన్లతో బండిని అవాకెద్దునుకట్టి . ఎలాగో తీసుకెళ్ళిపోతా. అమ్మగార్ని అమ్మాయిగార్ని ఇక్కడ వుంచండి. ఆబండి వాచ్చేసే అక్కడి నుండి ప్రయాణం సాగిద్దా"

అని ఆ వొక్క యెద్దునూ బండికికట్టి, కోటయ్య విసాదిగా. ఒకకాడ్ని పట్టుకొని, చెరువుపాళెం వెళ్ళాడు.

సోమయ్య బావరాకను చూసి,

"ఏవిటి బావయ్యా! ఒక యెద్దును కట్టుకొని ఒకకాడికి నువ్వు మోసుకుని కష్టపడి వచ్చావు! దానిజతఎద్దు యేమైంది?

దారిలో ఏమైనా ప్రమాదం జరిగిందా?" అన్నాడు

"నెబుతాను గాని. ముందర కానిన్ని నీళ్ళుయివ్వు. దాహంవేస్తోంది." అని [illegible]

[illegible] వాడు. [illegible] తోటే. లచ్చి నీళ్ళుపట్టుకొచ్చి. యిదిగో అన్నయ్యా! అంటూ [illegible]ది.

[illegible]య్య మొహం కడుక్కుని, దాహం తీర్చుకుని, ఆయాసం పోయేదాక, [illegible]మీద కూర్చున్నాడు. సోమయ్య మాట్లాడుతూనే, వున్నాడు, నేద తీరక. [illegible]య్య జరిగిన విషయాన్ని సోమయ్యకు చెప్పాడు.

అప్పుడు సోమయ్య తన బండినికట్టి, కోటయ్యతో సహా సుబ్బావధాన్లు కాళ్ళువున్నచోటికి వచ్చాడు.

అప్పటికే ఆఎద్దు లేచి. అటూ, యిటూ. రంకెలేసుకుంటూ పరుగెత్తడం, మొదలెట్టింది. చెట్టుకు కట్టి వుండడం వల్ల, అది అక్కడే వుండిపోయింది. ఎటూ పరిగెత్తడానికి వీలులేకపోయింది. ఆఎద్దు లేస్తుందని వూహించని సుబ్బావధాన్లుని. దగ్గరగా కూర్చునివున్న పూజారిని ఆయెద్దు ఒక్కసారి కాళ్ళతో త్రొక్కింది. కొమ్ము విసరడంకూడా జరిగింది. సుబ్బావధానికి ఎద్దుకొమ్ము కుడిచేతికి తగిలి. దూరంగా పడ్డాడు. సట్టె నెప్పెట్టింది.

అదే పూవులో పంచె సద్దుకుంటున్న పూజారిని దీపుమీద తన్నితే బోర్లికిలా పడ్డాడు. క్రిందిపళ్ళు కదలటం మొదలెట్టాయి. "కవకిబా" అని పైకిలేవబోయిమళ్ళీ బోర్లా పడ్డాడు. తనపళ్ళు వూడిపడ్డట్టు తనకే తెలియదు. పూజారికి పడిచేత్తో మూతినిబలా రాచి చూసుకున్నాడు. రక్తంతో బెందేలెత్తిపోయాడు.

ఆదృశ్యం చూసిన సుబ్బావధాన్లు భార్య. రామతిలకం. యిద్దరూ, ఎద్దుకందని దూరంలో పరోక్షెట్టుక్రింద నిలబడ్డానికి పరుగెత్తారు. ఆ పరుగులో సుబ్బావధాన్లుగారి భార్య చీరకుచ్చెళ్ళు కాళ్ళకు అడ్డుపడి క్రింద పడింది.

"అమ్మో వచ్చేసే రామతిలకం!" అంటూ పడింది చేది కూర్చుని, బాధపడ్డూ కూర్చుంది.

రోడ్డు వెంబడి అటు యిటు పోయేవాళ్ళు అయెద్దు భయికి ఆగిపోయారు. ఇంతలో కోటయ్య, సోమయ్య వచ్చారు. వచ్చి ఆఎద్దును జాగ్రత్తగా అదమాయించి అదుపులోకి తీసుకున్నారు.

తర్వాత కోటయ్య సుబ్బావధాని దగ్గరకొచ్చి,

"బాబయ్యా చక్కని బండి మంచిఎద్దులు మాదామ్మర్ది రోలుకొచ్చేశాడు. బండి ఎక్కండి మనం వైకుంఠపురం వెళ్ళిపోదాం" అన్నాడు.

కోటయ్యను చూసి, సుబ్బావధాన్లు.

ఒరే కోటయ్యా! వైకుంఠపురం కాదురా, వైకుంఠానికే పోయేవాళ్ళం. ఏమియెద్దురా నీయెద్దు, నా నట్ట విరగ్గొట్టింది, పూజారిగారి ముందుపళ్ళు వూడిపోయాయి, క్రింద పళ్ళు కదలుతున్నాయి మా అవిడకూడా కాళ్ళు నొప్పి పెట్టింది." అన్నాడు.

"నేను నెప్పానుగదా బాబయ్యా, నామాట వినుపన్నారా, లేదు, నాయెడ్డు సంగతి తెలిసే మీరెల్లండి బాబయ్యా. నేనిక్కడుంటాను అన్నాను మీరు కానీ కోపం వచ్చింది నేనేం సెయ్యను బాబయ్యా"

అంటూవచ్చి. "బండి ఎక్కండి" అన్నాడు కోటయ్య

దెబ్బమోపుగా తగిలిందేమో సుబ్బావధాన్లు.

"కాస్త .....ఆసరా వుండేసేగాని లేవలేను కోటయ్యా" అన్నాడు.

ఆమాట విని కోటయ్య, సోమయ్య, వచ్చి సుబ్బావధానిగారి చేరులు భుజం మీద వేసుకుని లేవనెత్తి బండివైపు నడుచ సాగాడు. "అమ్మో అల్పో" అంటూ నింపాదిగా అడుగులేసుకుంటూ సుబ్బావధాని బండిదగ్గరకెళ్లి వారిద్దరి ఆసరాతో బండి ఎక్కాడు. దెబ్బతిన్న సుబ్బావధాన్లుగారి భార్య, కుంటుకుంటూ బండి ఎక్కింది. ఈసందర్భంలో యేదెబ్బా తగలకుండా వున్నది. రామతిలకమే. రామతిలకంకూడా బండి ఎక్కికూర్చుంది. పూజారిగారు అతి బాధలో బండివద్దరు చేరి కోటయ్య ఆసరాతో బండి ముందు భాగంలో యెక్కి కూర్చున్నాడు.

బండి చెరువుపాళెం చేరింది. వెంటనే సోమయ్య వైద్యుణ్ణి పిలిపించి, వారికి, తగిలిన దెబ్బలకి చికిత్స చేయించాడు. తరువాత కోటయ్య తన బండిని ఎద్దును బావమర్దియింటిదగ్గరపెట్టి బావమర్ది బండి ఎద్దులను తీసుకొని, వైకుంఠపురానికి ప్రయాణం సాగించాడు.

(యింకా వుంది)

పంటనీటికి, మంచినీటికి ప్రకాశంజిల్లా ప్రజల పాట్లు

ప్రకాశం జిల్లా భౌగోళిక పరిమాణం 17 19,000 హెక్టారులు కాగా యిందులో 31 శాతం భూమి అడవి ప్రాంతం. అందులో 6.84 385 హెక్టారులు నేర్యపు భూమిగా వుంటే దానిలో 1 77 000 హెక్టారులు భూమి మాత్రమే కొద్దో గొప్పో నీటి పారుదలా సౌకర్యము కలిగి వుంది మిగిలిన 5,07,000 హెక్టారుల భూమి వరుణదేవుని దయమీదనే ఆధారపడివుంది. ఏ సవరంగా వ్యవసాయమునకు కావలసిన వర్షపాతం 762 మిల్లిమీటర్లు అయితే, యీ జిల్లా సాలుసరి వర్షపాతం 757 మిల్లిమీటర్లు మాత్రమే. కాగా దున్నపార్ కాలువ, మధ్యతరహా నీటిపారుదల సంస్థయితీరాజ్ మైనర్ యిరిగేషన్ మొదలగు మార్గాల ద్వారా నీటి వసతి వున్నది అయినా యీ జిల్లా రాజులకు నీటి కరువు సాధారణమైపోయింది. జిల్లాలో ఒంగోలు అద్దంకి, కందుకూరు సర్కారు ప్రజలు పంట నీటికి. మంచి నీటికి కూడా ఎన్నో యిబ్బందులు పడుతున్నారు.

ఒంగోలు పట్టణంలో బావులు వున్నా అందులో కొన్నిటిలో ఎప్పుడూ నీరు వుండదు. పోతే కాస్తో, కూస్తో నీరు వున్న బావులు ఎండాకాలం ప్రారంభంలోనే ఎండిపోతాయి. ఇక పట్టణంలో వున్న వొకే వొక చెరువు "రంగారాయుడు చెరువు" దీనిని యిటీవలి సంవత్సరాలలో సమ్మర్ స్టోరేజి చెరువుగా మార్చారు. దీనిలోకి గుండ్లకమ్మనీటిని పంపు చేస్తున్నారు అయినా యీ చెరువులోని నీరు, మామూలు రోజులలో పట్టణ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదు. యిక ఎండాకాలంలో ఆ నీరు ఏ విధంగాను సరిపోదు.

అద్దంకి తాలూకాలో దుద్దుకూరు, నూజేళ్ళపల్లి, కనగొండవారిపాలెం, పేరంపాటివారిపాలెం గ్రామాలలో యిప్పటికే త్రాగటానికి చుక్క నీరు దొరకటం లేదు. అసలు యీ ప్రాంతంలోని గ్రామవాసులకు వున్నసిరే గతి అయితే ప్రతి సంవత్సరము పమిడిపాడు రిజర్వాయరు ద్వారా యీ ప్రాంతంలోని కుంటలకు చెరువులకు నీరు సరఫరా అవుతూ వుండేది. ఈ సంవత్సరం పమిడిపాడు మేజరుచుట్టు వున్న రైతులు పంపుసెట్ల ద్వారా పొలాల్లోకి నీటిని మళ్ళించుకోటంవల్ల దానివలన పల్లపు ప్రాంతాలలోని గ్రామాలకు నీరు లభించటం కష్టంగా వున్నది. ఈ మేజరు కాల్వలోని నీటిమట్టం చాల తక్కువగా వుండటం వల్ల కుంటలలోను చెరువులలోను వున్న కొద్ది నీటినే ప్రజలు వడపోసుకొని మంచి నీరుగా త్రాగుతున్నారు. అట్లాగే యీ తాలూకాలోని రావిపూడి గ్రామంలోని తీరు. నెత్తిన కడవలు పెట్టుకొని మైళ్ళ దూరం నడచివెళ్ళి మండుటెండలో నీళ్లు తెచ్చుకుంటున్నారు. ఇక అద్దంకి పట్టణ ప్రజలుకూడా నీటి ఎద్దడికి గురి అవుతున్నారు ఈ పట్టణ వాసులను ఆదుకొనే వొకే వొక జీవధార "గుండ్లకమ్మ నది" అక్కడనుండి బండ్లమీద నీరు తెచ్చి అమ్మేవారు దిండెను రెండు రూపాయలకు అమ్ముకున్నారు. ఎండలతోపాటు రేటుకూడా పెరుగుతూంటుంది ఇక 1979 సంవత్సరంలో కందుకూరు పట్టణంలో మంచినీటి పథకం చేపట్టడం పూర్తి చేయటం కూడా జరిగింది. అయితే నీటి సరఫరాకు తక్కువ రకం పైపులు ఉపయోగించటం వలన నీటి పుంపడికి అవి పగిలిపోయి మరమత్తులకు కూడా పనికిరాకుండా పోయాయి.

పరుచూరు నమిలలోని 60 గ్రామాలలోని ప్రజలు ఎండాకాలం వస్తే కనిపిని ఎరుగని నీటి ఎద్దడికి గురి అవుతూంటారు. ఈ గ్రామాలకి నీటి ఎద్దడికి తీర్చేందుకుగాను 1967 సంవత్సరంలో వొక పథకం రూపొందింపబడింది. అయితే అది 1981 సంవత్సరంలో కార్యరూపం దాల్చింది. దాదాపుగాను జిల్లా యింజనీరింగు బోర్డు 6 కోట్ల రూపాయలలో అంచనా తయారు చేసింది. దీనిపైన అధికారులకు దయకలిగినా ప్రభుత్వానికి మటుకు దయరాలేదు.

ప్రకాశం జిల్లా వాసులు ప్రతి సంవత్సరం మంచినీటి ఎద్దడిని అనుభవిస్తూనే వున్నారు. ప్రభుత్వంవారు దాదాపు ప్రతి గ్రామంలో గొట్టపుబావులు వేయించినప్పటికి నీటి సమస్య మటుకు తీరలేదు. జిల్లాలో గత సంవత్సరం వర్షాలు లేక పంటలు నాశనమై పోవటమేకాకుండా కాస్తో, కూస్తో చేతికొచ్చిన ప్రత్తి పంటకు సరి అయిన గిట్టుబాటు ధరలేక రైతు ఎంతో నష్టపడి వున్నాడు

కొట్ల రూపాయల వ్యయంతోటి పథకాలను ప్రారంభించి వాటిని పూర్తిచేయకుండా మధ్యలో వదిలివేసినందే చిన్నచిన్న మొత్తాలతో పథకాలను ప్రారంభించి అవి ప్రజలకు ఉపయోగపడేటట్లు చేయటలేదు మంచిదనిపిస్తుంది

రావినూతలశ్రీరామప్రసాద్

చలపతి-గణపతి — కళాభి

మామిడి దివ్యౌషధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, మే 5 : మంచినీటి సమస్య పరిష్కారానికి తరతరాల వత్తాలు చేపట్టినట్లు మరిన్ని పథకాలు చేపట్టనున్నట్లు పురపాలక సంఘంవారు ప్రకటనలు చేయడమే జరుగుతోంది కాని, సమస్యా పరిష్కారం మాత్రం నేటివరకూ అవలేదు. పైగా ఈ సమస్య రాను రాను తీవ్రం అవుతోంది. అనేక ప్రాంతాలలో కొళాయిలలో రోజుల తరబడి చుక్క నీరు కూడా పడక పోవడం వలన ఆ ప్రాంతాల వారు బిందెలు భుజాన వేసుకొని రోడ్లపై వున్న బోరింగు దెల్సు వద్దకి, లేక పరిసర ప్రాంతాలలో వున్న నూతులవద్దకి పరుగులుతీస్తున్న దృశ్యాలు విశాఖపట్నంలో సర్వసాధారణం అయిపోయాయి.

సాధారణంగా ఇక్కడి కొళాయిలు రోజుకి ఒక గంట వదులుతారు. అదయినా ధార సమంగా రాదు. గంటలో నాలుగయిదు బిందెలు కూడా నిండవు. కష్టేఫలా మళ్ళీ మరునాడు అదే టయిముకి వస్తుంది. కాని ఈలోగా మరిరాదు. ఈ గంట సరఫరాకి కూడా దినదినగండం. ఒకరోజు పగలాయి విడిచేక కూడా నీరురాదు. చుక్కచుక్కగా పడి వూరుకుంటుంది. ఇదేమిటంటే, "ఈరోజు వాటర్ లెవెల్ సరిపోలేదు" అంటారు. మరొకరోజు కొళాయి అసలే నిప్పరు. అదేమిటంటే," కాటి పూడి రిజర్వాయరు దగ్గర మరమ్మత్తు వచ్చింది" అంటారు. మరొక రోజున కొళాయి విప్పేసరికల్లా బురద నీరు వస్తుంది. ఇదేమిటి అని ప్రశ్నిస్తే "గొట్టం చాలాకాలం క్రింద పేసినది కదు. అక్కడక్కడ పగిలిపోయి బురద వస్తూ వుంటుంది" అంటారు.

విశాఖపట్నంలో నీటి సరఫరా కూడా ఇదే విధంగా వుంది. మంచినీళ్లు సక్రమంగా సరఫరా చేయక పోయినా, సరఫరా అవక పోవడానికి రోజుకి ఒక కారణం చెప్పడంలో పురపాలకులు ప్రావీణ్యం సంపాదించారు. ప్రజలు మంచినీటికి ఇంత కటకట పడడానికి కారణం ప్రకృతివల్ల వచ్చిందా, పరిపాలకుల వల్ల వచ్చిందా అనే సందేహం, ఒకవేళ పరిపాలకులే బాధ్యులు అని తేల్చినా, ఇందుకు పురపాలన చేస్తున్న బి. జె. పి. కారకులా, రాష్ట్రపాలన చేస్తున్న తెలుగు దేశంపార్టీ కారకులా, దేశపాలనచేస్తున్న కాంగ్రెసుపార్టీ కారకులా అనేది ఎవరు చెప్పలేక పోతున్నారు.

విశాఖపట్నంలో నీటివనర్ను పెంచడానికి అదనపు నీటివనర్లు చేపు, శరవేగంగా విస్తరిస్తున్న విశాఖప్రాంతం నీటి అవసరాలు తీరాలన్నా, ఇందుకు ఒక శాశ్వత పరిష్కారం కావాలన్నా గోదావరి జలాలని తరలించడం తప్ప మరొక పరిష్కారమార్గం లేదని మూడుదశాబ్దాల క్రింటటే పెద్దలు చెప్పడం జరిగింది. అయితే విశాఖప్రాంతంనుంచి నీటి సమస్యా పరిష్కారానికి పురపాలకులు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. ఇది పరిపాలకులు అంగీకరించరు. ఏదేవో చర్యలు తీసుకున్నట్లు ఏకరువు పెడతారు. ఈ చర్యలు అన్నీ పరిష్కారమార్గాలే అవుతే, నీటి సమస్య రోజురోజుకు తీవ్రం అవడానికి కారణం ?

రాష్ట్రంలో రాజధాని తరువాత అత్యంత ప్రాధాన్యం కలిగిన పట్టణంవిశాఖపట్నం. ఇక్కడి ప్రజల నీటి సమస్యా రూ.8 వేల కోట్లతో నిర్మాణంలో వున్న ఉక్కుకర్మాగారం నీటి అవసరాలు ఒకమూల వికృత రూపం దాలుస్తూవుంటే, ఈవిషయం విపరయిన పట్టించుకోకుండా రాష్ట్ర పాలకులు కృష్ణా జలాల్ని మదరాసు తరలిందదానికి పడుతున్న తాపత్రయం చూస్తూవుంటే, ఈ కర్యని ఎలా అభివర్ణించాలో విశాఖ పౌరుడికి తెలియడం లేదు. విశాఖ నీటి సరఫరాకి చేపట్టవలసిన కొన్ని ప్రాజెక్టులకి రాష్ట్ర ప్రభుత్వం ముందుకి రావడం లేదని విశాఖ పురపాలకులు ఫిర్యాదులు చేస్తూవుంటే, మరికొన్ని నీటి సరఫరా ప్రాజెక్టులకి కేంద్రం అనుమతినివడంలేదని రాష్ట్ర పాలకులు ఫిర్యాదులు చేస్తూ వున్నారు. మొత్తానికి ప్రజా సమస్యలు రాజకీయ పక్షాల కీచులాటలకి గురి అయి అపరిష్కృతంగా వుండిపోతున్నాయి.

విశాఖలో తీవ్రరూపం దాలుస్తున్న మంచినీటి సమస్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, మే 5 : మంచినీటి సమస్య పరిష్కారానికి తరతరాల పథకాలు చేపట్టినట్లు మరిన్ని పథకాలు చేపట్టనున్నట్లు పురపాలక సంఘంవారు ప్రకటనలు చేయడమే జరుగుతోంది కాని, సమస్యా పరిష్కారం మాత్రం నేటివరకూ అవలేదు. పైగా ఈ సమస్య రాను రాను తీవ్రం అవుతోంది. అనేక ప్రాంతాలలో కొళాయిలలో రోజుల తరబడి చుక్క నీరు కూడా పడక పోవడం వలన ఆ ప్రాంతాల వారు బిందెలు భుజాన వేసుకొని రోడ్లపై వున్న బోరింగు దెల్సు వద్దకి, లేక పరిసర ప్రాంతాలలో వున్న నూతులవద్దకి పరుగులుతీస్తున్న దృశ్యాలు విశాఖపట్నంలో సర్వసాధారణం అయిపోయాయి.

సాధారణంగా ఇక్కడి కొళాయిలు రోజుకి ఒక గంట వదులుతారు. అదయినా ధార సమంగా రాదు. గంటలో నాలుగయిదు బిందెలు కూడా నిండవు. కష్టేఫలా మళ్ళీ మరునాడు అదే టయిముకి వస్తుంది. కాని ఈలోగా మరిరాదు. ఈ గంట సరఫరాకి కూడా దినదినగండం. ఒకరోజు పగలాయి విడిచేక కూడా నీరురాదు. చుక్కచుక్కగా పడి వూరుకుంటుంది. ఇదేమిటంటే, "ఈరోజు వాటర్ లెవెల్ సరిపోలేదు" అంటారు. మరొకరోజు కొళాయి అసలే నిప్పరు. అదేమిటంటే," కాటి పూడి రిజర్వాయరు దగ్గర మరమ్మత్తు వచ్చింది" అంటారు. మరొక రోజున కొళాయి విప్పేసరికల్లా బురద నీరు వస్తుంది. ఇదేమిటి అని ప్రశ్నిస్తే "గొట్టం చాలాకాలం క్రింద పేసినది కదు. అక్కడక్కడ పగిలిపోయి బురద వస్తూ వుంటుంది" అంటారు.

విశాఖపట్నంలో నీటి సరఫరా కూడా ఇదే విధంగా వుంది. మంచినీళ్లు సక్రమంగా సరఫరా చేయక పోయినా, సరఫరా అవక పోవడానికి రోజుకి ఒక కారణం చెప్పడంలో పురపాలకులు ప్రావీణ్యం సంపాదించారు. ప్రజలు మంచినీటికి ఇంత కటకట పడడానికి కారణం ప్రకృతివల్ల వచ్చిందా, పరిపాలకుల వల్ల వచ్చిందా అనే సందేహం, ఒకవేళ పరిపాలకులే బాధ్యులు అని తేల్చినా, ఇందుకు పురపాలన చేస్తున్న బి. జె. పి. కారకులా, రాష్ట్రపాలన చేస్తున్న తెలుగు దేశంపార్టీ కారకులా, దేశపాలనచేస్తున్న కాంగ్రెసుపార్టీ కారకులా అనేది ఎవరు చెప్పలేక పోతున్నారు.

విశాఖపట్నంలో నీటివనర్ను పెంచడానికి అదనపు నీటివనర్లు చేపు, శరవేగంగా విస్తరిస్తున్న విశాఖప్రాంతం నీటి అవసరాలు తీరాలన్నా, ఇందుకు ఒక శాశ్వత పరిష్కారం కావాలన్నా గోదావరి జలాలని తరలించడం తప్ప మరొక పరిష్కారమార్గం లేదని మూడుదశాబ్దాల క్రింటటే పెద్దలు చెప్పడం జరిగింది. అయితే విశాఖప్రాంతంనుంచి నీటి సమస్యా పరిష్కారానికి పురపాలకులు తీసుకున్న చర్యలు శూన్యం. ఇది పరిపాలకులు అంగీకరించరు. ఏదేవో చర్యలు తీసుకున్నట్లు ఏకరువు పెడతారు. ఈ చర్యలు అన్నీ పరిష్కారమార్గాలే అవుతే, నీటి సమస్య రోజురోజుకు తీవ్రం అవడానికి కారణం ?

రాష్ట్రంలో రాజధాని తరువాత అత్యంత ప్రాధాన్యం కలిగిన పట్టణంవిశాఖపట్నం. ఇక్కడి ప్రజల నీటి సమస్యా రూ.8 వేల కోట్లతో నిర్మాణంలో వున్న ఉక్కుకర్మాగారం నీటి అవసరాలు ఒకమూల వికృత రూపం దాలుస్తూవుంటే, ఈవిషయం విపరయిన పట్టించుకోకుండా రాష్ట్ర పాలకులు కృష్ణా జలాల్ని మదరాసు తరలిందదానికి పడుతున్న తాపత్రయం చూస్తూవుంటే, ఈ కర్యని ఎలా అభివర్ణించాలో విశాఖ పౌరుడికి తెలియడం లేదు. విశాఖ నీటి సరఫరాకి చేపట్టవలసిన కొన్ని ప్రాజెక్టులకి రాష్ట్ర ప్రభుత్వం ముందుకి రావడం లేదని విశాఖ పురపాలకులు ఫిర్యాదులు చేస్తూవుంటే, మరికొన్ని నీటి సరఫరా ప్రాజెక్టులకి కేంద్రం అనుమతినివడంలేదని రాష్ట్ర పాలకులు ఫిర్యాదులు చేస్తూ వున్నారు. మొత్తానికి ప్రజా సమస్యలు రాజకీయ పక్షాల కీచులాటలకి గురి అయి అపరిష్కృతంగా వుండిపోతున్నాయి.

డి.సి.సి.ఐ. అధ్యక్షులుగా హనుమయ్య?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 5 : డి.సి.సి. (ఐ)ం పునర్వ్యవస్థీకరణలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటి అధ్యక్ష పదవి మాజీమంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్యకు లభింపగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

డి.సి.సి. (ఐ) అధ్యక్షులు శ్రీ జంగం వెంగళరావుకు సన్నిహితులు కావడమే గాక, మాజీ మంత్రులను డి.సి.సి. (ఐ) అధ్యక్షులుగానియమింపగలనని శ్రీ జంగం చేసిన ప్రకటన శ్రీ హనుమయ్యకు ఈ పదవి లభింపగలదనే ఊహాగానాలకు అవకాశ మిస్తున్నది.

గుంటూరు జిల్లాలో ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులూసహా అరడజనుమంది పైగా మాజీ మంత్రులు ఉండినప్పటికీ క్రియాశీలంగా ప్రస్తుతం శ్రీ హనుమయ్య మాత్రమే కనిపిస్తున్నారు. జిల్లాలో కాంగ్రెస్ (ఐ) కు చెందిన అయిదుగురు శాసనసభ్యులలో కనీసం ఇద్దరు శాసన సభ్యులు, ఇద్దరు శాసనమండలి సభ్యులు గూడా ఆయననే సమర్థించవచ్చని భావిస్తున్నారు.

అయితే డి. సి. సి. (ఐ) అధిపత్యం కొరకై కాపు వర్గానికి చెందిన శాసన మండలి సభ్యులు శ్రీ సింగం బసవపున్నయ్య నుండి మంచి పోటీ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నవి. మైనారిటీల ప్రతినిధిగా గుంటూరు-1 శాసనసభ్యులు హుజ్ తానీ గూడా ఈ పదవిని ఆశించవచ్చనుకొంటున్నారు. మాజీ శాసనసభ్యులు శ్రీ ఎల్. రంగేశ్వరరావు సహితం ఒక పోటీదారుగా కాగల సూచనలు కనిపిస్తున్నవి.

ఈ నెలాఖరులో గుంటూరుకు రానున్న శ్రీ జంగం వెంగళరావు డి. సి. సి. (ఐ) అధ్యక్షుడిని నియమిస్తూ ప్రకటింపగలరని భావిస్తున్నాడు. ఏవర్గానికి చెందనివారిని ఈ పదవికి నియమింపాలని పార్టీలో బలమైన వర్గం కోరుతున్నది.

మిత్ర పక్షాలు: వాటి పాత్ర

గ్లామర్

1985 మార్చి 6న జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విధాన సభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీతో పొత్తు పలన శ్రీ రామారావు గ్లామర్‌వల్ల మాత్రమేమిత్ర (ప్రతి)పక్షాలు సంతృప్తికరమైనసీట్లుసాధించాయన్నదినగ్నసత్యం. "ఏరుదాటాక తెప్ప లెగలేసిన సామెతను బోలి ఇపుడు మిత్రపక్షం వారు వారిగొప్పతనాన్ని, బలాన్ని గూర్చి డబ్బాకొట్టుకోవడం వింతగా కల్పిస్తున్నది. అదివరకు 1983 అసెంబ్లీ ఎన్నికలపుడు ప్రతిపక్షాలు తెలుగుదేశం పార్టీ విడివిడిగా పోటీ చేసి నపుడే మిత్ర పక్షాల బలం ఏపాటిదో తేలిపోయింది. గతంలో భా. జ. పా, భా.క.పా, భా.మా.క్మ్యూపా, పార్టీలు నాలుగైదు సీట్లను మించిపోంది ఉండేవి కావు. ఎన్.టి.ఆర్,తో సీట్ల సర్దుబాటువల్ల ఇపుడీ పార్టీ సంఖ్యాబలం బాగా మెరుగైంది. ఈ "వాపును బలుపుగా భావించి ఇపుడు మిత్రపక్షాలు "పార్టీ వ్యక్తిత్వాలు" గురించి మాట్లాడుకుండటం హాస్యాస్పదం. ఈ మిత్రపక్షాలు తెలుగుదేశం పార్టీలో పొత్తుకుదుర్చుకోకుండా వున్నట్లయితే ఇందిరా కాంగ్రెస్ పార్టీకి మొన్నటి ఎన్నికలలో 100 స్థానాలు దక్కేవి. కాంగ్రెస్‌పై రాష్ట్రప్రజలకు వున్న అసంతృప్తిగానీయండి లేకపోతే సుస్థిరమైన ప్రభుత్వ స్థాపనోద్దేశ్యంలో "తెలుగుదేశం" పార్టీని రాష్ట్రప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించారు. ఇలాంటి పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ పక్షంలో గెల్చిన ప్రతిపక్షాలు తెలుగుదేశం పార్టీని ప్రతిదానికి విమర్శించడం వల్ల ప్రజాద్రోహం చేసినట్లు అవుతుంది. అలాగాక "తెలుగుదేశం పార్టీని" గద్దెగాలనుగరిస్తే ప్రజాస్వామ్యానికి చెరుపు చెర్చినట్లు అవుతుంది. ఇటీవల ఒకానొక సందర్భంలో రాష్ట్ర మంత్రి శ్రీశ్రీనివాసులరెడ్డి ప్రతిపక్షీయులనుద్దేశించి మీరు మా మిత్రపక్షీయులు సుమా! అని అన్నట్లు. దానికి మార్క్సిస్టుపార్టీవారు సమాధానంఇస్తూ మిత్ర పక్షాలమైనంత మాత్రాన మీరుచెప్పే ప్రతిదానికి "తలలు ఊపం" అనిఅన్నట్లు వార్తలు వచ్చాయి. మార్క్సిస్టు పార్టీ వారివ్యాఖ్య సమర్థనీయమే.

కనుక ఇపుడు మిత్రపక్షాల పాత్ర ఏమిటంటే ప్రభుత్వం తీసుకునే అన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమములకు చేయూతనిస్తూ అదే సమయంలో ప్రభుత్వం చేసే ప్రతి తప్పుటడుగులకు అడ్డుకట్ట వేయడమే. ఇది నేటి మిత్ర పక్షాల బాధ్యత కూడా.

—అబ్దుల్ రజాక్

దేవాలయం ఎల్.పి. రికార్డు

"ఈ చిత్రంలో 47 నిమిషాలపాటు పాటలున్నాయి. అవాలంగో పాలాన్ని రంజింపచే రీతిలో చక్రవర్తి కర్ణపేయమైన సంగీతాన్ని సమకూర్చారు. ఈ సంగీతాన్ని కేసెట్స్‌లో విన్న వారందరూ ఎంతగానో కొనియాడి, అభినందించడం మాకెంతో ఆనందంగా ఉంది. ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను కూడా పాటల ద్వారా రక్తికట్టించే ప్రయత్నం జరిగింది. చిత్ర కథ పట్ల, సాంకేతిక ప్రమాణాల పట్ల గల నమ్మకంతో మేం ఈ క్రొత్త ప్రయోగానికి సాహసించాం." అన్నాడు. దర్శకుడు శ్రీ టి. కృష్ణ "దేవాలయం" చిత్రం యల్. పి. రికార్డును భారత్ డిస్ట్రిబ్యూటర్స్, ఎ. వి. ఎం. ఆడియో సంస్థ విడుదల చేసిన తరుణంలో "లక్ష్మీచిత్ర" అధినేత, శ్రీ హరికృష్ణ మాట్లాడుతూ సాధారణంగా హిందీ చిత్రాలకే ఇలా ఎల్. పి. రికార్డును విడుదల చేసే సందర్భంలో ఉత్సవాన్ని జరుపుతుంటారు. ఈ అనవాయితీని ఇక్కడ మద్రాసులో ఎ. వి. ఎం. ఆడియో సంస్థవారు తొలిసారిగా నిర్వహించడం మదావహం. మ్యూజిక్ డైరెక్టర్ చక్రవర్తి ఎంత బిజీగా ఉన్నా మా చిత్రానికి ఎంతో శ్రద్ధతో, శ్రమతో వీనులవిందైన సంగీతాన్ని సమకూర్చారు. దాలు, పి. సుశీల, జానకి మృదుమధురంగా గానం చేశారు. వారందరికీ మా కృతజ్ఞతలు," అన్నాడు. అనంతరం సంగీత దర్శకుడు చక్రవర్తిమాట్లాడుతూ "కాలానుగుణంగా క్రోతల అభిరుచులు మారడం సహజం. ఎప్పటికయినా సంగీతం సామాన్య మానవుడికి సైతం అందు

అన్నా మాగోడు వింటావా? 'వెట్టిచాకిరి' నుంచి విముక్తి కల్పిస్తావా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 5

వాళ్ళంతా దగా పడ్డ తమ్ముళ్ళు వెట్టి చాకిరి విరుద్ధంగా కంకణం కట్టుకున్న "అన్న" గారి పాలనలో. రాష్ట్ర రాజధానికి అతి చేరువలోనే వున్న గ్రామంలో బ్రతుకుల్ని భారంగా వెళ్ళ దీస్తున్న బాధా వర్ణదస్థులు.

మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్ నగర్ తాలూకాలో పేర్‌గూడ భద్రయ్య వల్లి గ్రామంవుంది. దాదాపు 500 కుటుంబాలు వున్న ఈ గ్రామాన్ని పల్లగూడెం అని కూడ పిలుస్తారు. ఈ గ్రామానికి చెందినవాళ్ళే ఆ దగాపడ్డ తమ్ముళ్ళంతా.

తండ్రులు, తాతలు, అన్నలు తదితరులు చేసిన అప్పుల్ని తీర్చేందుకు వాళ్ళు "పనేళ్ళు" వద్ద "డొరల" వద్ద వెట్టి చాకిరి చేస్తున్నారట. నేటి సాయంకాలం దాదాపు 21 మంది వెట్టి కార్మికులు పత్రికా ప్రతినిధుల వద్ద తమ గోడును వెళ్ళబోసుకున్నారు. వారిలో తొమ్మిదేళ్ళ వయసువారి నుంచి పాతికేళ్ళ వయసున్న వారు కూడ వున్నారు. వారిలో ఎవరిని కదిపినా కన్నీటి కథలే వెలువడుతాయి.

దాసరి నర్సింహులు తొమ్మిదేళ్ళ వయసు టుంది. ఎరికోకొమరారెడ్డి అనే భూస్వామి వద్ద తాను పని చేస్తున్నట్లు తెలిపాడు.

"నిదురు మా నాయన దొరకాడ ఆరొందల్రూపాయలు బాకీ తీస్కున్నాడు. దాన్కి దొరకాడ నమ్మగాపం [కూలి] పెట్టినడు. ఏడాదికి మూడొందల్రూపాయలు పగేల్ నాకిస్తనన్నాడు, అంటూ అమాయకంగా చెప్పాడు దాసరి నర్సింహ.

పొద్దుగాలనే పనోళ్ళకి పోవాల దూడల్ని మేపాల పెందలెత్తాల సారూ ముల్ల అడవి టాల (మధ్యాహ్నం)కి కొంపకెల్లి అంబల్తాగొచ్చి దూడల్ని మేపి పీర్లకు కొంప కొస్తా ఉర్కూర్కునే వటేల్ నన్ను తిడ్తడు" అని కూడ అతడు తెలిపాడు.

ఎనిమిదేళ్ళ క్రితం కొడుకు పెళ్ళి చేసేందుకు కుమార [17] బుర్రకాయల నర్సింహ [18]ల తండ్రి నార్లకంటి మల్లారెడ్డి అనే భూస్వామి దగ్గిర రూ 2000 అప్పుతీసుకున్నాడట.

"మా అన్న పెండ్లి సేసి పీకి మా నాయన దొరకాడ రెండువేలు అప్పు తీస్కున్నడు. అది తీర్చటాన్కి (తీర్చటానికి) తొల్త మా నాయన గానం సేసినాడు. తర్వాత మా పెద్దన్న నడిపెన్న మూడు మూడేండ్లు గానం చేసినాడు. ఇప్పుడు మామిద్దరం వారివంతుకి దొరకాడ పనిసేస్తున్నం. రెండేండ్ల కాకినుంచి మామిద్దరం దొరకాడ పని సేస్తున్నం. పనిసేస్తున్నా అప్పు తీరలే! అంకా మిత్తి (వడ్డీ) కిందే పోతున్నయ్ సారూ. మిత్తి కింద నూటికి రెండ్రూపాయల్ ఎట్కుంటున్నాడు. ఇన్నేండ్లయినా మా అప్పు తీరడంటాదా సారూ" అని వాళ్ళిద్దరూ పత్రికా ప్రతినిధులకు ప్రశ్నించాడు.

"మా దొరకి రెండొందలెకరాల పొలం వుంది. మాము గాకుండా ఇంక ఇద్దరు దొరకాడ పనిసేస్తున్నాడు. బూదిదున్నాల, గొర్లు కాయాల, నీళ్ళు మొయ్యాల, పెల్కా (పెట్టభూమి) దున్నాల, ఇన్ని పన్లు సేసినా ఆయన తిడ్తడు, కొడ్తడు" అని కుమార్, నర్సింహ తెలిపారు.

"జొరమొచ్చినసరే పనోళ్ళకి రాకాలనేకపోతే మిత్తికింద పడిరూపాయలు పెంచేస్తాడు మా పటేలు. మేము పన్జేస్తే అదే మిత్తికింద రెండ్రూపాయలు కోస్తాడు. ఇక మా అప్పు తీరటమే లేదుకద్దా" అన్నాడు. పాతికేళ్ళ సత్యనారాయణ తన అక్కయ్య పెళ్ళి చేసేందుకు తండ్రి చేసిన రు. 4000 అప్పు తీర్చటానికి 13సంవత్సరాల నుంచి చినకోటప్ప దొరదగ్గిర పని చేస్తున్నానని సత్యనారాయణ తెలిపాడు.

వెట్టిచాకిరి చేస్తున్న మరి 10మంది వ్యక్తులు భూస్వాములకు భయపడి గ్రామంలోనే వుండిపోయారని ఆ వెట్టి కార్మికులు తెలిపారు.

స్థానిక నిటీ కళాశాలలో బి.ఎ చివరి సంవత్సరం చదువుతున్న శ్రీ అనుమగాళ్ళ చంద్రయ్య సహాయంవల్ల తాము తప్పించుకొని పోవాలనుకున్నామని వారంతా తెలిపారు.

షేరిగూడెభద్రయ్యపల్లి గ్రామం సమీపంలోనే తన స్వస్థలం పుందని వారి బాధలన్నీ చిన్నప్పట్నుండీ తనకు తెలిసినందువల్ల వారినంతా విముక్తులను చేయించేందుకు మహబూబ్‌నగర్ జిల్లాకలెక్టర్ వద్దకు తీసికెళ్తున్నట్లు శ్రీ చంద్రయ్య తెలిపాడు

నీలం, నిజలింగప్పపై కాసు విమర్శ

న్యూఢిల్లీ, మే 5

కాంగ్రెసు పార్టీ శతవార్షికోత్సవాలకు హాజరవడానికి విరాకరిస్తూ శ్రీ ఎన్. సంజీవరెడ్డివంటి కొందరు వృద్ధ కాంగ్రెసువాదులు చేసిన ప్రకటనలు "మితిమీరినవి"గా వున్నాయని కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విమర్శించారు.

ఎ. ఐ. సి. సి. [ఐ] సమావేశంలో ఆర్థిక తీర్మానంపై ప్రసంగిస్తూ కాంగ్రెస్ [ఐ] నిజమైన కాంగ్రెసు కాదంటూ ఈ ఇద్దరు నాయకులు చేసిన ఆరోపణలు వాస్తవానికి విరుద్ధమైనవి. పోదానే దిగజార్చాయని శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి అన్నారు. వారిద్దరు తమకు మంచి మిత్రులేనన్నారు.

కాంగ్రెసు (ఐ) నిజమైన కాంగ్రెసు అని, అలాగా దీనిని ఎన్నికల సంఘం గుర్తించిందని అంటూ ఆయిద్దరు నాయకులు ఉపయోగించిన భాష తమకు బాధ కలిగించినదనీ, ఇచ్చిపుచ్చుకుని పోయిన నట్లు కనిపిస్తుందని శ్రీ రెడ్డి అన్నారు.

పార్టీని విడిచిపోయిన వారితో సహా స్వాతంత్ర్య యోధులను, నాయకులను అందరినీ పార్టీ శతవార్షికోత్సవాలకు ఆహ్వానించాలని, స్వాతంత్ర్య పోరాట కాలమునాటి స్మృతులను జ్ఞప్తికి తెచ్చే అవకాశాన్ని వారికి యివ్వాలని శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సూచించారు.

ఆర్థిక రంగాన్ని ప్రస్తావించి దీర్ఘకాలిక ధరల స్థిరీకరణం, ప్రోత్సాహకాల విధానాన్ని ప్రకటించాలని, రైతులనుండి దిగుమతి పై-చే దుకు అలాంటి విధానమొక్కటే దోహదం చేస్తుందని ఆయన అన్నాడు. వ్యవసాయరంగంలో దేనం సాధించిన బ్రహ్మాండమైన ప్రగతిని ప్రశంసిస్తూ వ్యవసాయరంగాన్ని, తత్సంబంధమైన రంగాలను నిర్లక్ష్యం చేయరాదన్నారు.

నవరింపబడిన 20 అంశాల కార్యక్రమాన్ని పాఫీగా అమలు జరపడంలో లోటుపాట్లు వున్నాయని వాటిని తొలగించాలని ఈ విషయంలో పొరపాట్లు చేసే రాష్ట్ర ప్రభుత్వాలను అని కాంగ్రెసు ప్రభుత్వాలైన ప్రతిపక్ష ప్రభుత్వాలైనా వాటిని మందలించాలని ఆయన అన్నాడు. ప్రభుత్వరంగ సంస్థలు మంచి పనితీరు చూపేట్లుగా వాటిని మరింత జవాబుదారీగా వుండేట్లు చేయాలని శ్రీ రెడ్డి సూచించారు.

బస్సు చార్జీల హెచ్చింపుపట్ల తీవ్రనిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 5:

సామాన్య ప్రజానీకంపై అదనపు భారాన్ని నడపనే ఆర్. టి. సి. బస్సు చార్జీల పెరుగుదలపై విపక్ష వర్గాలనుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది. బస్సు చార్జీలను హెచ్చింపు ప్రతిపాదనను సి. పి. ఐ. ఇదివరకే వ్యతిరేకించింది. చార్జీలను హెచ్చిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జరుపుతామని పార్టీ హెచ్చరించింది.

బస్సు చార్జీలను రేపటి నుంచి పెంచనున్నట్లు ఆర్. టి. సి. చేసిన ప్రకటనను పార్లమెంటు సభ్యుడు రాష్ట్ర జనతా అధ్యక్షుడు శ్రీ బాబుల్‌రెడ్డి నేడు విమర్శించారు. పన్నులో ఉన్న అసమానతి అక్రమాలను అరికట్టి నిర్వహణను మెరుగు పరచుకుంటే బస్సు చార్జీలను హెచ్చించ వలసిన అవసరం ఆర్.టి.సి. ఉండిదోదని అయన అన్నాడు. ఒకవేళ అప్పటికి అవసరమైతే సమంజసమైన రీతిలో పెంచవచ్చునని అయన అన్నాడు. నష్ట మొస్తున్నదని అంటూ బస్సు రూట్లను పెద్ద ఎత్తున ప్రయివేటు ఆపరేటర్లకు అప్పగించాలని ప్రయత్నించడం ఆర్. టి. సి. అసమర్థతను చాటుతుందని అయన చెప్పాడు.

బస్సు చార్జీలను పెంచాలని తీసుకున్న నిర్ణయం, సిబ్బంది పూనిలో కోడుకుని పోయిన పాసూస్యాల జీవితాలకు మరో గొప్పని పెట్టు అని లబిఃభారత స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్రశాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నాడ.

డీజిల్ పైర్ ధరలు పెరిగాయన్న సాకుతో బస్సు ప్రయాణాన్ని ఒక విలాసంగా మార్చడం గర్హనీయమని ప్రధాన కార్యదర్శి శ్రీ టి. లక్ష్మీనారాయణ అన్నాడు. కార్పొరేషన్‌లో పదిలంగా ఉన్న అవినీతిని తొలగించడం ప్రయివేటు బస్సుల నిర్వహణను నిషేధించడం మంగళగిరి పైర్ కర్మాగారం స్థాపించడం వంటి చర్యలను తీసుకున్నట్లయితే నష్టాలను అరికట్టవచ్చునని చెప్పాడు. రవాణాసౌకర్యం అందుబాటులో ఉండడానికి వీలుగా అవసరమైతే ప్రభుత్వం కార్పొరేషన్‌కు సబ్సిడీ ఇవ్వాలని కోరాడు.

గ్రామాల నుంచి పట్టణాలకు ఉన్నత విద్యార్థుల కొరకు వచ్చేవారికి చార్జీల పెరుగుదల వల్ల బస్సు ప్రయాణం మరింత భారమవుతుందని, అందువల్ల రైల్వేలలో మాదిరిగా ఆర్.టి.సి బస్సులలో విద్యార్థులకు కన్సెషన్ సౌకర్యం ఇవ్వాలని లేకపోతే ఈ సమస్యపై ఆందోళన అనివార్యమని అయన హెచ్చరించాడు.

తాహాకు చంద్రశేఖర్ హితవు

కలకత్తా, మే 5:

అకలీలక్తను పడుగొట్టవద్దని, దానిని కాపాడే మార్గం ఆలోచించమని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ గురుచరణ్‌సింగ్‌తో హరాకు జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశాడు.

ఒకవేళ సిక్కులు అకలీలక్తను పునర్నిర్మించ దలిస్తే దానిని ఒకసమస్య చేయవద్దని కేంద్రాన్ని అయన కోరాడు. స్వర్ణదేవాలయం వద్ద సైనిక చర్యానంతరం ప్రభుత్వం దానిని పునర్నిర్మించాల్సిన అవసరం ఏమివచ్చిందని అయన ప్రశ్నించాడు. తిరిగి దానిసమస్యే ఒక సమస్య చేయరాదన్నాడు. అలాచేస్తే మరో సమస్య పృష్ఠించుకున్నట్లవుతుందని చెప్పారు, కలకత్తా ప్రెస్‌క్లబ్బులో విలేఖరులతో జరిగిన గోష్ఠిలో అయన ఈ మాటలు అన్నాడు.

పంజాబ్ సమస్య పరిష్కారం అయ్యే అశ కనిపించడంలేదని అన్నాడు. యీ సంక్షోభాన్ని నివారించడానికి ప్రభుత్వం కొరకు ఎదురుచూస్తున్నామని అయన అన్నాడు.

నల్లపూస అయిపోయిన గాంధీ టోపీ

న్యూఢిల్లీ, మే 5:

స్వరాజ్య పోరాటకాలంలో స్వాతంత్ర్యోన్మాదానికీ, భారత జాతీయతకు చిహ్నంగా వెలుగొందిన గాంధీటోపీ కాలక్రమాన పూర్వ వైభవాన్ని కోల్పోయి కనుమరుగౌతూ వచ్చినా ఎ. ఐ. సి. సి. మహాసభలో మాత్రం కొట్టవచ్చినట్లు కనిపించేది. మహాసభలో అంతా టోపీలు ధరించినవారే కావటంతో అదొక తెల్లసముద్రంలా కనిపించేది.

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు అందరూ గాంధీటోపీలు ధరించేవారు. పాతనాయకులందరికీ గాంధీ టోపీతో అదో విధమైన విడదీయరాని బంధం వుండేది. అందరి దృష్టికీ అలవాలమైన వండిట్ నెహ్రూ సర్వదా చక్కగా గంజిపెట్టి యిస్త్రీ చేసిన తెల్లటి ఖద్దరు టోపీ ధరించేవాడు.

సమితనంలో ఖద్దరు టోపీని ముద్దుగా ధరించిన శ్రీమతిగాంధీ కాంగ్రెస్ నాయకత్వాన్ని చేపట్టిన తరువాత ఎ.ఐ.సి.సి. సభలకు అధ్యక్షత వహించి సంతోషం తమ తలపై చీర చెరగు చెదరకుండా పుండేట్లు జాగ్రత్త వహించేవారు. ఆమె హయాంలోనూ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఆసీసులయ్యే వేళకపై అన్నింటిన్నో ఖద్దరు టోపీలు కనిపించేవి.

శ్రీ రాజీవ్‌గాంధీ అధ్యక్షతన ప్రస్తుతం జరుగుతున్న ఎ.ఐ.సి.సి. సమావేశ వేదికపై గాంధీ టోపీ వెతికితే కాని కనిపించని దశకు చేరుకుంది. అంతమంది సభ్యులలో గాంధీటోపీని ధరించిన ఒకేఒక వ్యక్తి కాంగ్రెస్ కోశాధికారి శ్రీ సీతారామ్ కేసరి.

జలంధర్ రేంజిలో పలువురు పోలీసు ఉద్యోగుల తొలగింపు

అమృత్‌సర్, మే 5

జలంధర్ రేంజిలో పోలీసు సర్కిళ్ళనుండి 31మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లను, అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్లను కానిస్టేబుల్స్‌ను కానిస్టేబుల్స్‌ను నారి రికార్డులను పూర్తిగా పరిశీలించిన పిమ్మట "పరిపేస్తున్నట్టు" జలంధర్ రేంజి డి.ఐ.జి శ్రీ బి. నేపి. జేడి తెల్పాడు.

జాతీయ సమైక్యతకు వేదవిశ్వవిద్యాలయం

న్యూఢిల్లీ, మే 5

సామూహిక భావాతీత ధ్యానంద్వారా సత్య సిద్ధాంతాన్ని భారతీయ జన జీవనంలో ప్రవేశపెట్టడానికి ఒక వేద విశ్వ విద్యాలయాన్ని మహర్షి మహేష్‌యోగి స్థాపించడానికి సంకల్పించాడు.

ఈ విశ్వవిద్యాలయం భారతజాతి నిరంతర సమైక్యతను సాధించడమే ధ్యేయంగా పెట్టుకొంటుందని మహర్షి అధికార ప్రతినిధి తెలియజేశారు.

స్వదేశానికి ఇటీవల మరలివచ్చిన మహేష్‌యోగి విద్యావిద్యాలయ స్థాపనను గూర్చి వేదపండితులతో చర్చలు జరుపుతున్నారు.

భావాతీత ధ్యానసిద్ధి చేకూరేవరకు ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను 7 వేల దాకా చేర్చుకుంటారు.

ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి భారత్‌రాక

న్యూఢిల్లీ, మే 5

ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి శ్రీ విలియం హాజ్జిహెడెన్ ఈ 18 నేదీల్లో భారతదేశం సందర్శిస్తాడు. విదేశ ప్రణాళిక కమిటీ చైర్మన్ శ్రీ జి. పార్థసారథీతోను విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ ఖుర్షీద్ ఆలంఖాన్‌తోను మంగళవారం చర్చలు జరుపుతాడు. శ్రీ హెడెన్ నతి సమేతంగా ముగ్గురు ప్రతినిధి వర్గం సభ్యులతో ఇక్కడికి వస్తున్నాడు.

సిక్కిం జనతాపార్టీ ఇం. కాం. లో విలీనం

గాంగ్‌టాక్, మే 5:

జనతాపార్టీ సిక్కిం విభాగం కాంగ్రెస్ (ఐ) తో విలీనమైనట్లు సిక్కిం విభాగం అధ్యక్షుడు శ్రీ అశోక్‌కుమార్ ఘుబ్బా తెల్పాడు.

ప్రధాని ఇందుకు అమోదం తెలిపినట్టు ఎ. ఐ. సి. సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కె. అంటోని మండి లేఖ వచ్చినట్లు శ్రీ సుబ్బా విలేకరులకు తెల్పాడు.

సౌరశక్తితో నీరుతోడే పంపు

హైదరాబాదు, మే 5:

యూబై కుటుంబాలకు పరిపరేపిడతోడగల సౌరశక్తితో నడిచే పంపును భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వారి ఆర్ అండ్ డి. విభాగం రూపొందించింది.

50 మీటర్ల లోతునుంచి నీడను ఈ "సోలార్‌పంపు" తోడగలదు. ఒక పాటి కలెక్టర్లలో సౌరశక్తిని నిల్వ చేస్తే సాయంత్రం వేళల్లోకూడా మూడు గంటల సేపు ఈ పంపు పనిచేస్తుంది.

మారుమూల గ్రామాల ప్రజలకు యిది వర ప్రసాదం కాగలదు. దేశంలోని వివిధ ప్రాంతాలలో మొత్తం పదిచోట్ల "భెల్" సంస్థ ఈ సోలార్ పంపులను ప్రదర్శన నిమిత్తం నెలకొల్పింది.

వీటికి వున్న డిమాండు దృష్ట్యా ఏడాదికి 300 పంపులు తయారు చేయాలని "భెల్" సంకల్పించింది. అప్పుడు ఇవి చౌకగా కూడా లభిస్తాయి.

ఇందిర పేరిట అవార్డు: కాసు సూచన

న్యూఢిల్లీ, మే 5

జాతీయ అవగాహనకు శ్రీమతి ఇందిరా గాంధి పేరిట ఒక అవార్డు ఏర్పాటుచేయాలని కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎ.ఐ.సి.సి. (ఐ) సభలో సూచించారు.

ఆర్థిక తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ, శ్రీమతి గాంధీ కోట్లాది పీడిత ప్రజలకు ప్రతినిధి అని అయన అన్నాడు.

"అనూరాధ" కుశలం

నాసిక్ గేటన్, మే 5:

కాస్మిక్ కిరణ పరిశోధన ప్రయోగం "అనూరాధ" ఏ యిబ్బందులు లేకుండా పని చేస్తున్నట్టు హాస్టన్‌లోని భారతవైజ్ఞానికులు తెలియజేశారు.

భూమిపై అనూరాధ దిగే కాలాన్ని రెండు గంటలపాటు పొడిగించారు. అనురాధ చేసిన ప్రయోగాలు మూడు విజయవంతమైనట్టు అమెరికా అంతరిక్ష పరిశోధన కేంద్రం తెలియజేసింది.

బెంగుళూరులో మాయమైన మరొక రాడార్ శాస్త్రజ్ఞుడు అమెరికాలో ప్రత్యక్షం

బెంగుళూరు, మే 5

ఎలక్ట్రానిక్స్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంటు (ఎల్.ఆర్.డి.ఇ.)లో పని చేస్తున్న మరో శాస్త్రజ్ఞుడు మాయమైనాడు. ఇదే ఎస్టాబ్లిష్‌మెంటులో పని చేస్తున్న శ్రీ ఎమ్. కె. షాన్‌దాస్ 1983 డిసెంబరులో అమెరికాకు రహస్యంగా వెళ్ళిపోయాడు. ఇప్పుడు కనిపించకుండా పోయిన శాస్త్రజ్ఞుని పేరు శ్రీ వై. రత్నాకరరావు.

షాన్‌దాస్, రత్నాకరరావు ఇద్దరూ ఎల్.ఆర్.డి.ఇ.లో రాడార్ డివిజన్ "బి"లో పనిచేసిన వారే. రత్నాకరరావు కాలిఫోర్నియాలోని ఎన్.ఎమ్.ఎల్. అనే సంస్థలో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. తక్కువ ఎత్తున ఎగిరే విమానాలకు పెట్టే రాడార్లకు అవసరమైన కైస్ట్రాన్ ట్రాన్స్‌మిటర్ల తయారీకి ఇదే సంస్థకు 1978లో ఎల్.ఆర్.డి.ఇ. ఆర్డర్ ఇచ్చింది.

శ్రీ రత్నాకరరావు ఇంట్లోను, ఎల్.ఆర్.డి.ఇ.లోను విచారించగా ఆయన దేశం వదలి వెళ్ళిపోయినట్లు తెలిసింది. ఇలా వెళ్ళడానికి ఆయనకు పాస్‌పోర్టు, విదేశీమారకం ఎలా లభించాయనేది అంతుబట్టని విషయం అయితే చాలా సంవత్సరాల క్రితమే అమెరికా వెళ్ళేందుకు ఆయనకు ప్రభుత్వ అనుమతి లభించినట్లు తెలుస్తోంది. తన ఖర్చుమీదే ఆయన అమెరికా వెళ్ళినట్లు తెలిసింది.

శ్రీ రావు శ్రీ షాండాస్ ఒకే ప్రాజెక్టులో పనిచేస్తున్నాడు. శ్రీ షాండాస్ మాయమయిన విషయాన్ని అప్పటి రక్షణ మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ 1983 డిశంబర్ 16న లోక్‌సభలో అంగీకరించాడు. అది అనధికారికంగా పనికి గైడు హాజరవడంగా అయన అభివర్ణించాడు. అయితే రత్నాకరరావు మాయమైన విషయం ప్రభుత్వానికి తెలిసినట్లు లేదు.

శ్రీ షాండాస్‌ను భారత్‌కు తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతుందని 1983 లోనే లోక్‌సభకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇంతవరకు అలాంటిది ఏమీ జరగలేదు.

ఇందుకు మరో వింత విషయం ఏమిటంటే ఎల్. ఆర్. డి. ఇ. కి కాలిఫోర్నియా సంస్థతో గల సంబంధం. దేశానికి అవసరమైన ముఖ్యమైన రక్షణ పరికరాలు సప్లయ్ చేయడానికి కోట్ని ఆమెరికన్ కంపెనీల కాలిఫోర్నియా నుంచి ఈ కాలిఫోర్నియా కంపెనీ ఎంపిక కావడం కూడా విచిత్రంగానే కనిపిస్తోంది. 1978లో వివిధశాస్త్రజ్ఞుల సూచనలకు విరుద్ధంగా కైస్ట్రాన్ ట్రాన్స్‌మిటర్ల దిగుమతికి ఎల్, ఆర్. డి. ఇ. నిశ్చయించింది.

అప్పట్లో ఆ ప్రాజెక్టుకు రు. 55 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. అయితే నిజానికి అది 25 కోట్లకు పెరిగింది. అవసరమైన పరికరాల సప్లయి బాగా ఆలస్యం కాగా ఆ కాలిఫోర్నియా కంపెనీ కోటిరూపాయల మేరకు విదేశీ మారకం ప్రోత్సాహంగా ఇవ్వడానికి ఎల్. ఆర్. డి. ఇ. ఆశ చూపించింది. అయినా ఇంకా ఆలస్యం కావడంతో ప్రాజెక్టు పర్యవేక్షణకు పంపిన శాస్త్రజ్ఞుడు శ్రీ షాండాస్‌ను తిరిగి రమ్మని పిలవడం, ఆయన తిరిగి వచ్చినప్పే సచ్చి, అధికార పాస్ ఆధారంగా మళ్ళీ గట్టువచ్చినవాడుగా అమెరికా చేరాడు. అయన భార్య అప్పటికే అమెరికన్ పౌరస్వతానికి దరఖాస్తు పెట్టుకుంది.

ఈ లోగా "లోప్లయింగ్" డిటెక్షన్ అని తేలిపోయింది. రాడార్‌కు సంబంధించి సాంకేతిక వివరాలన్నీ కాలిఫోర్నియా సంస్థకు, ఇతర విదేశీ సంస్థలకు చేరాయి.

షాండాస్ అమెరికాకు పారిపోయాక అయన సహచరులు శ్రీ జి ఎమ్. క్లేటన్, శ్రీ విశ్వనాథన్ అనే వారిని ఎల్. ఆర్. డి. ఇ. అమెరికాకు పంపించింది. వారిద్దరూ షాండాస్‌కు మూడేసి లక్షలకు పూచీకత్తు ఇచ్చినవారు, విశ్వనాథన్ తిరిగి వచ్చాడు గాని క్లేటన్ అక్కడేవుండి ప్రాజెక్టు పూర్తి చేయించడానికి ఇంకా యత్నిస్తున్నాడు. ఈలోగా రత్నాకరరావు కూడా వెళ్లాడు. అయన శలవు మీద వెళ్ళాడా, లేక రాజీనామా చేశాడా అన్నది ఎల్.ఆర్.డి.ఇ.లో ఎవరూ చెప్పడంలేదు.

ఈ ఇద్దరు శాస్త్రజ్ఞుల గురించి ఎల్. ఆర్.డి.ఇ. ఎమీ మాట్లాడటం లేదు ఈలోగా ఆ సంస్థ డైరెక్టరు డా॥ ఆర్ పి. పెనాయ్ కూడా విదేశం అమెరికా వెళ్ళాడ ఎల్.ఎస్.డి.ఆర్. దూ కల్పన జరిగిందని త్వరలో దానిని ప్రయోగించి చూస్తామని 1983 అక్టోబరు 7నే అయన విలేకరులకు చెప్పి ఉన్నాడు, అయితే అయన చెప్పినది ఎమిటంటే మన కోటి రూపాయల విదేశీమారకం ఖర్చుపెట్టి ఎక్స్‌ట్రాన్ ట్రాన్సిస్టర్లను తెప్పించుకోదలిచాడు. వాటిని రూపొందించి ఎల్.ఆర్.డి.ఇ. శాస్త్రజ్ఞులే మొదట్లో వాటి దిగుమతిని వ్యతిరేకించారు.

దేశంలో తయారైన విడిభాగాలతోనే బెంగుళూరు విమానాశ్రయంలో ఎల్.ఎస్.డి.ఆర్.ను ప్రయోగించి చూడడం దీనితో అమెరికాకు వాటి దిగుమతి అవసరం ఎలియేషన్ అర్హైన ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుంది.

బక్తిరస ప్రధానం అన్నమయ్య కవిత్వం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 5:

"పద కవితలో ధాతువు-మాతువులకు నేడువు కట్టినవాడు అన్నమాచార్యుడు" అని అధికారభాషా చేర్మన్ డా.సి.నారాయణ రెడ్డి పేర్కొన్నాడు.

అన్నమాచార్య భావన వాహిని అద్వర్యంలో అదివారం ఉదయం పదకవిత పితామహుడు అన్నమాచార్య 577వ జయంతి జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సాహిత్య గోష్ఠిలో డా॥ నారాయణ రెడ్డి ప్రసంగిస్తూ అన్నమయ్య పదులకు కడుల నాడి ఎరిగిన వాడని, ప్రాచీన ఆధునిక తెలుగు పదకర్తల నిగారింపులు మయం అన్నమయ్యలో కనపడుతుందని చెప్పాడు.

"కర్నాటక సంగీత ప్రపంచంలో త్యాగరాజు-క్షేత్రయ్యలకు వచ్చినంత ప్రాచుర్యం అన్నమయ్యకు రాకపోవటానికి కారణం నాదానికి, భావానికి సమపాళ్ళలో స్థానాన్ని కల్పించకపోవటమే: మాతువు అంటే కన్నడంలో మాట, ధాతువు అంటే సంగీతం అనే అర్థాలున్నాయి. త్యాగరాజ కీర్తనల్లో "ధాతువు"కువున్న ప్రాధాన్యత "మాతువుకు కనపడదు. సంగీతలోకంలో ఇది సహజమే అయితే అన్నమయ్య జీవితాన్ని పూపిరాడనీయకుండా ప్రజలపదులనుబట్టి పాటలో పొసిగినాడు. కండగలిగిన మాత్రాఛందాలు అయన పాటలో కనిపిస్తాయి. శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ అభిప్రాయం కూడా ఇదే" అని సి. నా. రె. అన్నారు.

అధునికులకు కూడ అందని భావనా పటిమ, న్యాయవహారికభిన్నంగా రాసినేదన్న అన్నమయ్య స్వంతమని. ఆధునిక పదకర్తల నిగారింపులమయం అనాదే అయినా అన్నమయ్యలో కనపడుతుందని సి. నా. రె. పేర్కొంటూ "అది ఓ అల్లది ఓ శ్రీహరి వాసము" అనే పాటని ఉదాహరించారు.

"పదివేల శేషుల పడగలమయము" అనే పదప్రయోగం ఇప్పటి వరకు అధునికులకు సైతం పట్టుబడిలేదని, భావకవితకు మార్గదర్శనం చేసిన దేవులపల్లి వారు కూడ దీనిని పట్టుకోలేకపోయారని అయన అన్నారు.

జానపదుల బాణీలలో ఏలపాటలు, ఈనాటికీ తెలుగు తల్లుల నాల్కలపై ఆడుతున్న "జోఅచ్యుతానంద జోజో ముకుందా"లాటి పాటల్నికూడ అన్నమయ్య రాశాడని అయన పేర్కొన్నాడు.

గొప్పగొప్ప ప్రౌఢ పండితులు వెతకి వెదికిపోయేలాగున అన్నమయ్య పాటలని రాస్తూ అందులో పరమ లౌకిక సత్యాలని, పరబ్రహ్మస్వరూపాన్ని వివరించాడని సి. నా. రె చెప్పాడు.

"పద్యకవితకు అధికవి సన్నయ్య అయితే గేయకవితకు అద్యుడు అన్నమాచార్యుడు" అని సభకు అధ్యక్షతవహించిన ప్రముఖ సంగీత-సాహిత్యవేత్త శ్రీ బాలాంత్రపు రజనీకాంతారావు చెప్పారు.

అన్నమయ్యకు ముందుకూడ పాట అనే ప్రక్రియ వుండేదనీ, కాగా ఆ ప్రక్రియకు అయన ఉన్నతస్థానాన్ని కల్పించాడని శ్రీ రజని చెప్పాడు.

మధురభక్తి సాంప్రదాయాన్ని అనుసరిస్తూ అన్నమయ్య శృంగారి కీర్తనలు రచించారనీ. శృంగార కీర్తనలకు అద్యులు అళ్వాడులనీ అతర్వాత శివకవులు అక్కమహాదేవి వద్దుగలకి సాంప్రదాయంలో రాశారనీ, అంతర్వాత అన్నమయ్య అదే పక్తిలో రాశాడని శ్రీ రజని పేర్కొంటూ అయన ప్రతిపదంలో భిన్నపాత్రలు రసపోషణలు వుంటాయి ఈ జగన్నాటకానికి తెలుగు సాహిత్యానికి అయన ఎదం ప్రతీక అని చెప్పాడు.

రీతి వైవిధ్యంతో పాటు శృంగార భావాల నాయిక నాయకుల ప్రసంగాలు అన్నమయ్య పదాలలో సమతూకంగా వుంటాయని అయన అన్నాడు.

సభలో డా. వేటూరి ఆనందమూర్తి, శ్రీ యల్లంరోజు శ్రీనివాసరావు ప్రభృతులు ప్రసంగించారు. తొలుత శ్రీమతి శోభారాజు ప్రార్థగీతం పలికారు. సమావేశం తర్వాత కుమారి జొన్నలగడ్డ అనూరాధ నృత్యప్రదర్శన జరిగింది.

చిత్తూరు జిల్లాలో మరో 10 కొత్త పరిశ్రమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
చిత్తూరు, మే 5

చిత్తూరుజిల్లాలో రు. 42 కోట్ల వ్యయంతో నిర్మాణమవుతున్న పదిభారీ, మధ్యతరహా పరిశ్రమలు వచ్చే ఒకటి రెండేళ్ళలో ఉత్పత్తిని ప్రారంభిస్తాయి.

కొత్తగా వచ్చే ఈ పరిశ్రమలవల్ల 6700 మందికి ఉపాది లభించే అవకాశం వుంది. రైలు పెట్టెల మరమ్మత్తుల కర్మాగారం, పత్తి, పాలిస్టర్‌నూలు, పొటాషియం క్లోరైడ్, పండ్లు, కూరగాయల ప్రోసెసింగ్ యూనిట్లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి.

ఇప్పటికే ఈ జిల్లాలో దాదాపు రు. 53 కోట్ల వ్యయంతో స్థాపించిన 27 భారీ మధ్యతరహా పరిశ్రమలు పనిచేస్తూ 1500 మందికి ఉపాదిని కల్పిస్తున్నాయి. యీ పరిశ్రమలలో ప్రముఖంగా చెప్పుకోదగ్గవి- పండదార, సూదిదారం, పారిశ్రామిక అల్కాహాల్, పైపురోడ్లు, మామిడి గుజ్జు, చర్మాన్ని పదును పెట్టే పరిశ్రమలు. ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లు, మోపెడ్స్, గోధుమఉత్పత్

శ్రీలంక తమిళులకు సహాయానికై మానవ హక్కుల సంఘం కృషి

లండన్, మే 5:

శ్రీలంకలో మానవహక్కుల ఉల్లంఘన చట్టబద్ధపాలన లోపించడం గురించి విదేశీ దేశాలకు వివరించేందుకు, ఇతరులకు సహాయం అర్థించేందుకు చూడడానికి మానవహక్కులు చట్టబద్ధపాలన విషయాలలో అనుభవం గలవ్యక్తులతో ఒక అంతర్జాతీయ అధ్యయన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

మాజీ బ్రిటిష్ మంత్రి శ్రీ దేవిడ్ జూడిత్‌హార్ట్ ఆస్ట్రేలియన్ సెనేటర్ శ్రీ మైనెన్ ప్రముఖ న్యాయవాది శ్రీ బయాంగ్ సమోలియన్ అరబ్ న్యాయవాద సంఘ ప్రతినిధి శ్రీ రహమానీ యూసఫ్ ఇందులో సభ్యులుగా వున్నారు.

ఈ కమిటీ శ్రీలంక ప్రభుత్వంతోను తిరుగుబాటు బృందాలతోను విడి విడి సమావేశాలతోను సంబంధాలు పెట్టుకుంటుంది. నోబెల్ బహుమతి గ్రహీత దివన్ డెస్మండ్‌టుటు, సమితిలో అమెరికా మాజీ ప్రతినిధి శ్రీ ఆండ్రూయంగ్ తదితరులు ఈ శ్రీలంక వ్యవహారంలో కల్పించు కుని మూల సమస్యను వివరించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. నార్వేజియన్ శాంతి పరిశోధన సంస్థ, నెదర్లాండ్స్ మానవహక్కుల కేంద్రం ఒక అంతర్జాతీయ స్థాయి వేదిక ఈ కమిటీని సమిమిచింది,

ఈ వేదిక పత్రికా గోష్ఠి ఏర్పాటు చేసింది. ఈ కమిటి వెంటనే శ్రీలంక వెళ్ళదని అదట తీవ్ర పరిస్థితి సారాంశాన్ని వివేదిస్తుందని ఈ గోష్ఠిలో తెలుపబడింది. బ్రిటన్, హాలెండ్, పశ్చిమ జర్మనీలలోని కాథలిక్, ప్రొటెస్టెంటు మతస్థులు అభివృద్ధి ఏజన్సీలు ఈ కమిటీ ఏర్పాటును సమర్థించాయి. ఎనిమిదవ మానవహక్కులసంఘాలు ఒక మహాసభను జెనీవాలో మానవహక్కుల సంఘానికి సమర్పించాయి,



పారిశ్రామిక సత్సంబంధాలు, ఉత్పత్తిలో 1984 రాష్ట్ర ప్రభుత్వ ప్రొడక్టివిటీ ప్రథమ బహుమతిని విశాఖపట్నం కోరమండల ఫెర్టిలైజర్స్ ప్రెసిడెంట్ శ్రీ ఆర్. వి. కె. ఎం. సూర్యారావుకి ముఖ్యమంత్రి ఎన్. టి. ఆర్. అందజేస్తున్న దృశ్యం.

అందమైనక్యాబినెట్‌లో బిగించబడివున్న మ్యాజిక్ లైట్, బిల్టిన్ మైక్ కండెన్సర్, ఆటోస్టాప్, అడ్జస్టబుల్ స్పీకర్లు & ఇయర్ ఫోన్ సాకెట్ వగైరాలతో గల ఎక్స్‌పోర్టు క్వాలిటీ సోనీ-టు-ఇన్-వన్ మా-చైన్ లింక్ స్కీము క్రింద రూ. 175 లకు ప్రతిగ్రామానికి, పట్టణానికి పంపబడును. మొదటి 101 ఎంట్రీలకు జపాన్ మోడల్ కలర్ కెమెరా ఉచితంగా బహుకరించబడుతుంది.

EAGLE TRADERS (A.P.)
Darya Ganj, Post Box No. 7028, New Delhi-2

పాలిటెక్నిక్ & బి.యిడి.
ఎంట్రెన్సు పరీక్షలకు
అడ్మిషన్లు: 25-4-85 } నుండి ప్రారంభం!
క్లాసులు : 6-5-85 }
బాలబాలికలకు వేర్వేరు హాస్టల్సుకలవు.
డైరక్టర్: కోనేరు రామచంద్రరావు B.A.
శ్రీవాణీ నికేతన్ సూర్యారావుపేట విజయవాడ-2 ఫోన్: 77873 & 75229

ఇతర పక్షాలతో కలిసి పనిచేయటం కాంగ్రెస్ అభిమతం

న్యూఢిల్లీ, మే 5

జాతీయ లక్ష్యాలను సాధించడానికి ఇతర పక్షాలతో కలిసి పనిచేయడం కాంగ్రెస్ (ఐ) అభిమతం అని అందుకు ఇప్పుడు ఇకముందు కూడా కాంగ్రెస్ (ఐ) సిద్ధమే నని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ "లోక్" ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ శ్రీ సీతాంశుదాస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

జాతీయపార్టీగా కాంగ్రెసుకు ఇతర జాతీయ పార్టీలతో భాగస్వామ్యం పెట్టుకుని దేశంలో ప్రజాస్వామ్యం పద్దిలేట్లు చూడటం అత్యంత ఆనందదాయకమైన విషయమన్నారు.

అయితే ఇట్టి భాగస్వామ్యం ఏర్పడేందుకు గతంలో మాదిరిగానే కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలను కొనసాగిస్తూ వుండాలని అయన చెప్పారు.

తమపార్టీ ప్రధాన లక్ష్యం ప్రజాసేవయే కాని అధికారం కాదని అయన స్పష్టం చేశారు. ఏమలో లోపాలులేవని కాదు. వాటిని చేయలేదని కాదు చెప్పడం లేదన్నారు, అయితే ప్రజల అవసరాలు అశయాలను కాంగ్రెస్‌పార్టీ పట్టించుకుంటున్నదని పార్టీ చురుకుగా పనిచేయగలుగుతున్నదని అందువల్లనే లోపాలను సరిదిద్దుకుని ఒక పార్టీగా నిలబడి దేశాన్ని ముందుకు నడిపించగలుగుతున్నదని ప్రధాని చెప్పారు.

పార్టీ దేశానికి చేయవలసినది ఇంకా ఎంతో ఉన్నదన్నారు.

అది శంకరాచార్య చిత్రం పట్ల డిస్ట్రిబ్యూటర్ల అనాసక్తి

న్యూఢిల్లీ, మే 5

ఆదిశంకరాచార్య చలనచిత్రం మరణిస్తే పట్ల డిస్ట్రిబ్యూటర్లు ఆసక్తి ప్రదర్శించడం లేదని రాజ్యసభకు తెలియచేయబడింది. సంస్కృతంలో తీసిన ఈ చిత్రానికి అవార్డు లభించింది కూడా.

కేరళ, కర్నాటకలలో ఈ చిత్రం మంచిపేరు హక్కులు అమ్మడం జరిగిందని తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లతో ఈ విషయమై సంప్రతింపులుజరుగుతున్నాయని సమాచార ప్రసారశాఖల మంత్రి శ్రీ వి.ఎన్. గాడ్గిల్ సభ్యులకు తెలియచేశారు. ఈ చిత్రాన్ని హిందీలోకి డబ్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

దేశ సమైక్యతకై గాంధీజి బోధనలు ఆచరించడం అవసరం : పి.వి.జి. రాజు

విజయనగరం, మే 5: దేశ మంతటికీ ఒకే విధమైన విద్యా విధానం వుండాలని, యువతరంలో విజ్ఞాన, వికాసాలు పెంపొందింప జేయడానికి త్రిభాషా సూత్రాన్ని సమర్థవంతంగా అమలు జరపాలని డాక్టర్ పి. వి. జి. రాజు కోరారు.

డాక్టర్ రాజు వట్టి పూర్తి మహోత్సవం ఈ నెల మూడవ తేదీన ఇక్కడ ఉత్సాహపూరిత వాతావరణములో జరిగింది.

మనదేశంలో బర్యతకు విమోచనం కలుగకపోందని, గాంధీజీ బోధనలను యువతరం మరచిపోతున్నదని ఈనాడు మహాత్ముని బోధనలకు ఎంతో ప్రాధాన్యం కలదని డాక్టర్ రాజు నొక్కి చెప్పారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున, త్రిపుర, మణిపూర్ గవర్నర్ శ్రీ కె. వి. కృష్ణారావు మాట్లాడుతూ విజయనగర సంస్థానం వారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, వీరు విద్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని ఆధ్యాత్మిక రంగానికి కూడా సేవ చేశారని అభినందించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. కె. రామకృష్ణారావు ప్రసంగిస్తూ, డాక్టర్. పి. వి. జి. రాజు గొప్ప దేశభక్తులని, సామ్యవాద సమాజస్థాపనలో ఆయన ఎనలేని కృషి చేశారని అన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ శ్రీ ఎమ్. గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యావ్యాప్తికి డాక్టర్ రాజు రమ నిరసంపదలను దానం చేశారని రాజకీయ రంగంలో కూడా ఆదర్శనీయుడుగానే వున్నారని చెప్పారు.

డాక్టర్ దివాకర్ల వెంకటావధాని కూడా ప్రసంగించారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ మంత్రి శ్రీ పి. అశోక్ గజపతిరాజు బి. టి. బి. భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ కె. రామకృష్ణారావు కాలేజీ ఆవరణలో డాక్టర్ పి. వి. జి. రాజు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఎమ్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. వెంకటపతిరాజు కవులకు స్వాగతం చెప్పారు.

శ్రీ పి. ఎల్. ఎస్. రాజు వందన సమర్పణ చేశారు. అన్ని విద్యా సంస్థల అధిపతులు శ్రీ పి. వి. జి. రాజు మొమెంటోలు బహూకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినాయి.

రాజావారికోట ప్రాంగణంలో, శ్రీ పి. వి. జి. రాజు కాంస్య విగ్రహాన్ని జనరల్ కె. వి. కృష్ణారావు ఆవిష్కరించారు. కాలేజీ ఆవరణలో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో శ్రీ పి. వి. జి. రాజు ప్రభృతులు పాల్గొన్నారు.

ఎమ్. ఆర్. మహిళా కళాశాల ఆవరణలో డాక్టర్ మాధురి విజయరామ గజపతిరాజు రాజామహల్ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. సింహాచల దేవస్థాన పండితులు వేద పఠనం చేశారు.

డాక్టర్ పి. వి. జి. రాజు గవర్నర్ కె. వి. కృష్ణారావును, డాక్టర్ మాధురి విజయరామరాజు గవర్నర్ పత్నీమణి శ్రీమతి రాధారావును సత్కరించారు.

(క)

మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్ర దుర్భిక్షం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, మే 5:

మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడి, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారనీ, తక్షణమే ప్రభుత్వం సహాయ కార్యక్రమాలను చేపట్టాలని కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటి కార్యవర్గం సభ్యులు శ్రీ ఎస్. మధాకరరెడ్డి కోరారు.

కొల్లాపూర్, నాగర్‌కర్నూలు, అచ్చంపేట తాలూకాలలో పర్యటించి వచ్చిన మధాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన లో ఆయన అన్నారు.

జిల్లాలోని అన్ని తాలూకాలలో పరిస్థితి తీవ్రంగా ఉన్నదనీ, మున్నెన్నడూ లేనంత రీతిలో నీటి ఎద్దడి ఏర్పడిందని తెలిపారు.

వందలాది గ్రామాలు నీరు దొరక్క ప్రజలు కటకటలాడుతున్నారనీ, బావులు, చెరువులు ఎండి పోయాయనీ, పశుగ్రాసం గూడా లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ కూలీలు గణనీయ సంఖ్యలో వలస పోతున్నారనీ, మిగిలినవారు పనులు దొరక్క తిండి లేక మాడి పోతున్నారని ఎత్తున గొట్టపు బావులు త్రవ్వించాలనీ, ఉన్న పాత బావులను లోతు చేయించాలనీ, చెడిపోయిన బోర్లను బాగుచేయించాలని పేదరైతులకు పశుగ్రాసంసరఫరా చెయ్యాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పాత బకాయిలతో పాటు రైతుల బకాయిల వసూళ్ళను బాయిదా వేసి, కొత్తగా అప్పులు, విత్తనాలు ఎరువులు ఇవ్వాలనీ, పేద రైతులకు రు. 2 లకు కిలో బియ్యం సప్లయి చేయాలనీ, పేద ప్రజలకు పనులను కల్పించాలనీ, వచ్చే వంట కాలం వరకు విద్యుత్ బిల్లులను మాఫీ చెయ్యాలని శ్రీ రెడ్డి కోరారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి పెద్ద

నదిలో స్టీమర్ తల్లకిందులై 33 మంది మృతి

భోపాల్, మే 5

నర్మదానదిలో స్టీమర్ తల్లకిందులై 33 మంది నదీప్రవాహంలో మునిగి పోయారు. ఇక్కడికి అందిన అధికార వార్తలు ఈ సంగతి తెలియచేశాయి.

మరణించినవారిలో 18 మంది స్త్రీలు, పదిమంది పిల్లలు ఉన్నారు. వారంతా ఒక పెండ్లి బృందములోనివారు. ఇంత వరకు ఆడుకవాలను బయటికి తీశారు. మిగతావాటికోసం గజఈతగాళ్లు నదిలో గాలిస్తున్నారు.

ఆ స్టీమరు 90 మందిని మించి తీసుకు పోలేదు. అయితే ప్రమాదం జరిగినప్పుడు దానిలో 74 మంది ప్రయాణం చేస్తున్నారు. 81 మందిని రక్షించారు. మరో పదిమందికోసం వెదుకుతున్నారు. బలోదా నుంచి రమిమాన్‌కు వెడుతుండగా స్టీమర్ ప్రమాదానికి గురయింది,

ప్రమాదం సంగతి తెలియగానే జిల్లా కలక్టరు మంజసార్ పోలీసు సూపరింటెండెంటు, బలోద్ సబ్ డివిజన్ ఆఫీసర్ అక్కడికి వెళ్ళి సహాయచర్యలు పర్యవేక్షిస్తున్నారు.

హెలికాప్టర్ కార్పొరేషన్: ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, మే 5:

దేశంలో ప్రయాణికుల అవసరాల్లో వైవిధ్యం పెరుగుతున్న దృష్ట్యా ఒక హెలికాప్టర్ కార్పొరేషన్‌ను ఒక జాతీయ విమాన రవాణా సంస్థ, ట్రాఫిక్ కంట్రోల్ సంస్థను నెలకొల్పాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

పర్యటన పౌరవిమానయాన మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘం సమావేశంలో శుక్రవారం మాట్లాడుతూ ఈ శాఖ సహాయమంత్రి శ్రీ అశోక్ గెహ్లోట్ ఈ విషయం చెప్పారు.

ఈ సమావేశానికి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అధ్యక్షత వహించారు. విదేశాల్లో స్థిరపడ్డ భారతీయులు భారతదేశంలో తమ జాతి సంప్రదాయాలను, స్మరించుకునేందుకు చర్యలు గైకొనాలని ప్రధాని సూచించారు.

విశాఖ కేంద్రంగా కొత్త పోస్టల్ రీజియన్

(ఆంధ్రప్రతిక ప్రతినిధి)

విశాఖపట్నం, మే 5: విశాఖపట్నం కేంద్రంగా నార్త్ ఈస్ట్రన్ రీజియన్ అనే పేరున ఒక కొత్త పోస్టల్ రీజియన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కొత్త పోస్టల్ రీజియన్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఉంటాయి. ఈ రీజియన్‌కు ఒక డయిరెక్టరు అధికారిగా ఉంటారు.

కొత్త పోస్టల్ రీజియన్ మే నెల 16వ తేదీనుండి విశాఖపట్నం నుంచి పని ప్రారంభిస్తుందని సీనియర్ సూపరింటెండెంటు ఆఫ్ పోస్టాఫీసెస్ శ్రీ సి. ఎస్. రావు విశాఖపట్నంలో ఈ రోజు తెలియజేశారు. ఇప్పటివరకు ఈ రీజియన్ హైదరాబాద్‌లోని పోస్టల్ కార్యాలయం క్రింద పనిచేస్తూండేదని తపాలా వికేంద్రీకరణ లక్ష్యంతో విశాఖపట్నం కేంద్రంగా ఈ కొత్త పోస్టల్ రీజియన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని శ్రీ సి.ఎస్. రావు తెలియజేశారు.

గుజరాత్ పత్రికలపై జరిగిన దాడిగురించి దర్యాప్తు

అహమ్మదాబాద్, మే 5

ఏప్రిల్ 22వ తేదీన గుజరాత్ సమాచార తదితర పత్రికా కార్యాలయాలపై జరిగిన దాడిని గురించి దర్యాప్తు జరుపవలసిందిగా నగర పోలీసు కమీషనర్ శ్రీ బి.తెరూ ఉత్తర్వు చేశారు. ఈ దాడుల సందర్భంగా అనేకమంది పోలీసులు తమ తమ నియుక్త స్థానాలను వదలి వెళ్ళిపోయారు.

క్రైంబ్రాంచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ పి.సి. గణత్రాను శిక్షించటం జరుగుతుందని పోలీసు ఉన్నతాధికారి వెల్లడించారు.

గుజరాత్ సమాచార వెస్ట్రన్‌టైమ్స్ పత్రికలపై దాడి చేసినవారు ఆయా కార్యాలయాలకు తీవ్రనష్టం కలిగించారు.

అదే భవనంలో వున్న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జనసత్తా కార్యాలయాలు కూడా దాడికి గురయ్యాయి. ఆ సమయానికి సైనికదళం అక్కడికి చేరుకోవటంతో ఆ ప్రమాదం తప్పిపోయిందని ఒక సైనికాధికారి వెల్లడించారు.

పత్రికలపైనా అమాయకులపైనా పోలీసులు జరిపిన అత్యాచారాలకు నిరసనగా నిన్నటి మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో ప్రతిపక్షాలు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని మేయర్ బాధాలాల్ పార్మర్ అనుమతించకపోవటంతో ప్రతిపక్షాలవారు సభ నుంచి వాకౌట్ చేశారు.

అంతకు ముందు ప్రతిపక్షాలకు చెందిన సలుగురు సభ్యులు, ఏప్రిల్ 22 వ తేదీన పోలీసులు రెండు మునిసిపల్ శకటాలను హైజాక్ చేసి వాటిని గుజరాత్ సమాచార్‌పై జరిపిన దాడిలో వినియోగించారని ఆరోపించారు. అందుతో నిజాలో పెద్ద గందరగోళం చెలరేగింది.

ఖాదివో ప్రాంతంలో కత్తిపోట్లకు గురియైన ఒక కానిస్టేబుల్ వి. ఎస్. మున్సిపల్ హాస్పిటల్లో మరణించగానే పోలీసులు ఆ హాస్పిటల్ ఆవరణలో వున్న ఒక మునిసిపల్ జీపును, పటేదార్ బాన్‌నూ హైజాక్ చేశారని డి.ఎం.కె.పి., జనతా కౌన్సిలర్లు ఆరోపించారు.

ఈ రెండు శకటాల డ్రైవర్ల నుంచి మున్సిపల్ కమీషనర్ వాంగ్మూలాలు తీసుకున్నారని కూడ వారు అన్నారు.

ఎ.పి.ఎస్.ఐ.డి.సి. రాత పరీక్షలు

హైదరాబాదు, మే 5:

ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ఆధ్వర్యంలో రిక్రూట్‌మెంట్ సందర్భంగా ఎ.ఇ.ఇ.లకు ఎ.ఇ.లకు రాత పరీక్షలు ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 2నుండి 4వరకు హైదరాబాదులో జరుగుతాయని మేనేజింగ్ డైరక్టరు ప్రకటించారు.

రాత పరీక్షకు అర్హత గలవారికి హాల్ టికెట్లు పంపడమైంది. అందని వారు ఈ నెల 10, 11 తేదీల్లో అమీర్ పేటలోని ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ఆఫీసుకు ఉదయం 10 గంటలకు వెళ్ళి తెప్పించుకోవచ్చు.

రంగురంగుల ముఖచిత్రంతో

బాలరంజని

మే 85 సంచిక వెలువడింది!

ఈ సంచికలో...

కథలు -
సమయస్ఫూర్తి
సరియైన గురువు
అనుభవం నేర్పిన పాఠం
బ్రతకనేర్చిన నక్క
చిలుక తెలివి
ధర్మాత్ముడి దెయ్యం
గురు దేవో భవ
అనుమానం పతనం
మాలన్ కుంతంగ్

సీరియల్ కథలు -
బుడుతడు
గడుసుపిండం
రాము సాహసయాత్ర
కాంచనవల

బొమ్మల కథలు -
కపీష్
చిట్టి రాజి

వ్యాసాలు -
ప్రవక్త మహమ్మద
చంద్రశేఖర వెంకట రామన్
శంకరాచార్యులు
శ్రీ షిరిసాయి
ఇండియన్ స్టాండర్డ్ టైమ్
తుపానుల చరిత్ర (సీరియల్)
పలాలు కాని పలాలు
అల్సా సోనిక్ చికిత్స
మనిషి శరీరం అద్భుత యంత్రం!

శీర్షికలు -
మేలు చేసే మొక్కలు
బడిలో మొదటి రోజు
మొదటివారు
చెప్పుకోండి చూద్దాం!
ఆరోగ్యానికి చిట్కాలు
అంకెల గారడి
వింతలు విచిత్రాలు

ఇవికాక....
మీకు తెలుసా? అందాల జాబిల్లి (గేయం), ఎనినోడర్మల తోట! కార్టూన్‌లు, జోకులు, ఇంకా ఎన్నెన్నో!

విడిప్రతి వెల : 150 పైసలు

నేడే మీ కాపీ రిజర్వు చేసుకోండి!

సంవత్సర చందా 18 రూపాయలు

భూసేకరణ విరమణ సవరణ ప్రతిపాదన

జి.ఓ.ఆర్.టి. నం. 170 టిటి పాడుదల శాఖ తేది: 20-2-85

1894 భూసేకరణ చట్టము సెక్షను 48 (1) ననుసరించి ఆంధ్రప్రదేశ్ గవర్నరు యీ క్రింది విధానములో నమోదు చేసిన భూములు సెక్షను 4 (1) మరియు సెక్షను (6) భూసేకరణ బడ్జెట్ క్రింద ప్రభుత్వము మీద ఆశించిన జి. ఓ. ఆర్. టి. నం. 252 తేది 27-1-84 మరియు గవర్నమెంటు మెమో నం. 224 టి.జి.పి. తేది 27-2-84 తెలియచేయబడి. ఆంధ్రప్రదేశ్ గెజెటు నం. 190 తేది 9-4-84 పేజి 1 నుండి 10 వరకు విరమించబడినది.

షెడ్యూలు

జిల్లా : చిత్తూరు గ్రామము : సత్యవేడు
తాలూకా : సత్యవేడు

సర్వే నం.	భూమి విస్తీర్ణము	అనుభవదారుడు/పట్టాదారుడు	విస్తీర్ణము యు. సెం.
366/1ఎ	పంజ	యం. యం. రాజమ్మ భర్త వెంకటరాయలు శెట్టి	0-16
366/1బి	"	కె. కుమారస్వామి తండ్రి కృష్ణస్వామి మొదలి	0-14
366/2	"	కె. కుమారస్వామి తండ్రి కృష్ణస్వామి మొదలి	0-35
366/3ఎ	"	యం. యం. వెంకటయ్య తండ్రి లింగప్ప శెట్టి	0-42
366/4ఎ	"	అదం దాలక్రిష్ణన్ తండ్రి వేణుగోపాలరెడ్డి	0-40

(సం.) కె. కృష్ణయ్య,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

భూసేకరణ నోటిఫికేషను సవరణ ప్రతిపాదన

గవర్నమెంటు మెమో నం. 174/టిటిపి. 11/85-1 తేది. 20-2-85

1923వ సంవత్సరము భూ సేకరణ చట్టము అనుసరించబడిన 1894 భూ సేకరణ చట్టము 6 సెక్షను నిబంధనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తమ మెమో నం. 174 టిటిపి. 11/85-1 తేది. 22-2-85 ప్రకారము ఆమోదించి ఆంధ్రప్రదేశ్ గజెట్ నం. 190 తేది. 9-4-84 ప్రత్యేక సంచిక భాగము పుటలు 15 నుండి 25 వరకు ప్రచురించబడిన షెడ్యూలయందు ఈ క్రింద చూపబడిన సవరణలను ప్రతిపాదించడమైనది.

జిల్లా : చిత్తూరు
తాలూకా : శ్రీకాళహస్తి
గ్రామము : కాపారం

కారకు	చదువుము
సర్వే నం. 134/8ఎ అనుభవదారు షేక్ తానీషా సాహెబ్ తండ్రి జమాల్ సాహెబ్	సర్వే నం. 131/8ఎ షేక్ ఖాలీషా సాహెబ్ తండ్రి జమాల్ సాహెబ్
సర్వే నం. 222/7ఎ బొక్కసం సంజీవి	బొక్కసం సంజీవి
సర్వే నం. 223/1బి అడపాల రాజగోపాలు తండ్రి నరసయ్య	అడపాల రాజగోపాల్ తండ్రి నారయ్య
సర్వే నం. 223/12బి అక్కసం క్రిష్టయ్య తండ్రి ఎర్ర సంజీవి	బొక్కసం క్రిష్టయ్య తండ్రి సంజీవి
సర్వే నం. 223/13ఎ పట్టాదారు బొక్కసం సంజీవి	బొక్కసం సంజీవి
సర్వే నం. 219/1ఎ అనుభవదారు చినంబదూరు కొండయ్య తండ్రి మస్తానయ్య	అనుభవదారు చినంబదూరు కొండయ్య తండ్రి మస్తానయ్య
సర్వే నం. 133/10ఎ అనుభవదారు వెలంపాటి సుబ్బరామయ్య వెలంపాటి బుడ్డిపోలయ్య	అనుభవదారులు ఎలంపాటి సుబ్బరామయ్య, ఎలంపాటి బుడ్డిపోలయ్య
సర్వే నెం. 131/4బి అనుభవదారు బొగ్రా చెంగయ్య	అనుభవదారులు బొగ్రా చెంగయ్య తండ్రి చెంగయ్య
సర్వే నం. 222/7ఎ పట్టాదారు బొక్కసం సంజీవి	పట్టాదారు బొక్కసం సంజీవి
సర్వే నం. 222/10ఎ పట్టాదారు చెన్నూరు నసరమ్మ భర్త నరసారెడ్డి	పట్టాదారు చెన్నూరు నరసమ్మ భర్త నరసారెడ్డి
సర్వే నం. 223/1బి అనుభవదారు అడపాల రాజగోపాల్ తండ్రి నరసయ్య	అనుభవదారు అడపాల రాజగోపాల్ తండ్రి నారయ్య
సర్వే నం. 223/12బి పట్టాదారు అక్కసం క్రిష్టయ్య తండ్రి ఎర్ర సంజీవి	అనుభవదారు బొక్కసం క్రిష్టయ్య తండ్రి ఎర్ర సంజీవి
సర్వే నం. 223/13ఎ పట్టాదారు బొక్కసం సంజీవి	పట్టాదారు బొక్కసం సంజీవి
సర్వే నం. 219/1ఎ అనుభవదారు చినంబదూరు కొండయ్య తండ్రి మస్తానయ్య	అనుభవదారు చినంబదూరు కొండయ్య తండ్రి మస్తానయ్య

(సం) కె. క్రిష్ణయ్య,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

"అనంతపురం గాంధీ" అస్తమయం

గుంటూరు, మే 5: ఇంట్లో మరణించారు. శ్రీ సుబ్బరాయుడు "అనంతపురం గాంధీ"గా ప్రసిద్ధి రాయుడు వయస్సు 88 సంవత్సరాలు. పెక్కిన స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీయుతులు కలూరు సుబ్బారావు, వీలం (శ్రీ) గుంటూరు సుబ్బరాయుడు గతఏప్రిల్ సంజీవరెడ్డి సహవర్తిగా స్వాతంత్ర్య 28న అనంతపురంలోని తన సహచరుని నివాసంలో పాల్గొన్నారు. రాజకీయ సాంఘిక సేవారంగాలలో బహుదక్షుడుగా ప్రజలకు సేవచేసి "అనంతపురం గాంధీ" అనిపించుకున్నారు.

శ్రీ సుబ్బరాయుడుకు 85 సంవత్సరాలుగా సహకార రంగంలో సంబంధాలున్నాయి.

పాతఇళ్లు కూలి మరణిస్తే రు.10 వేలు చెల్లించే పథకం

బొంబాయి, మే 5:

బొంబాయినగరంలో పాత, జీర్ణదశలో ఉన్న భవనాలు మరమ్మతులు, పునర్నిర్మాణ నిమిత్తం చెల్లించేవారు అ భవనాలు కూలడంవల్ల మరణించిన వికలాంగులైన వారికి భీమానిధి ఒకదానిని మే 1 నుంచి ప్రవేశపెడుతున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ప్రకటించింది.

దీని ప్రకారం ఇల్లుమారి మరణించిన వారిని, లేక అంగవికలులైనవారి సమీప బంధువులకు రు. 10 వేలు చెల్లిస్తారు. నగరంలో జీర్ణదశలో ఉన్న ఇళ్ళసంఖ్య 19,612 దాకా ఉంది. వీటిమీద పునర్నిర్మాణ నిమిత్తం వ నూ లు చేస్తున్నారు. ఇందుకు పరిపుష్టిచిన భీమాపాలసీపత్రాలను సాధారణ భీమాసంస్థ అధ్యక్షుడు శ్రీ అశోక్ గోదాంబా ముఖ్యమంత్రి శ్రీ అంతు బాబా పాటిల్‌కు అందజేశారు.



రాష్ట్ర వయోజన విద్య వార్షిక శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ప్రసంగిస్తున్న విద్యా మంత్రి శ్రీ ముద్దుకృష్ణమ నాయుడు. గౌరవ డైరక్టర్ శ్రీ వి. ఈశ్వరరెడ్డి, వయోజన విద్యాశాఖ డైరక్టరు శ్రీ జి. మనోహర్‌రావు చిత్రంలో ఉన్నారు.

9వ తేదీ గురువారం బ్రహ్మాండమైన విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం:

9వ తేదీ గురువారం నుండి 12వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

గమనిక:— సుదర్శన్ 70 ఎంఎం మరియు కోణార్క్ 70 ఎంఎం నందు 9వ తేదీ గురువారం 5 ఆటలు



సుదర్శన్ 70 ఎంఎం ఎ/సి హైదరాబాద్ 8.30 11.15 2.00 6.00 9.00 — కోణార్క్ 70 ఎంఎం ఎ/సి సికింద్రాబాద్ 9.30 12.00 3.00 6.45 9.45

ప్రకాశ్ సికింద్రాబాద్ 1.00 2.00 6.00 9.00 — మెజెస్టిక్ ఎ/సి హైదరాబాద్ — శోభన బాలానగర్ — సరస్వతి అల్వాల్

సత్యం 70 ఎంఎం అమీర్‌పేట 1.45 2.45 6.45 9.30 — శ్రీదేవి ఎ/సి మలక్‌పేట — రాధిక ఎ/సి కాప్రా

శ్రీనివాస వెంకటేశ్వర సీతారాము వెంకట్రామ్ అశోక్ రామచంద్రపురం పటాన్‌చెరు కుత్బుల్లాపూర్ వరంగల్ హనుమకొండ

నర్తకి అమీర్‌పేట్ రాజరాజేంద్ర సికింద్రాబాద్ నటరాజ్ సికింద్రాబాద్ శ్రీనివాస మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్: నేటి నుండి రోజూ ఉ॥ 11 గం. నుండి మ. 1 గం. వరకు మరియు సా. 4 గం. నుండి 5 గం. వరకు.



కొంతకాలం సెంట్రల్ బ్యాంకు రాయ అనేక సహకార బ్యాంకు శిక్షణాసంస్థ డైరెక్టరుగా వ్యవహరించారు. జిల్లా రోడ్డు మెంబరుగా పట్టిపుట్టులో పాతాళాల స్థానానికు యిరోడిలుగా కృషిచేశారు.

అనంతపురం జిల్లాకు పి. సిద్ధరాంపురం గ్రామంలోని సామాన్య కుటుంబంలో జన్మించిన శ్రీ సుబ్బరాయుడు మహాత్మాగాంధీ త్యాగాలవల్ల ప్రభావితుడై స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. గ్రామ కాంగ్రెస్ మొదలు జిల్లా రాష్ట్ర, కేంద్ర కమిటీలలో కార్యకర్తగా కృషిచేశారు. అనేకసార్లు జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యారు. మహాత్ము నిరాడంబరతలో పాల్గొన్నారు. మహాత్ము 1934లో అనంతపురం వచ్చిన సమయాలు తన బంగారు ఉంగరాన్ని బిరాళంగా యిచ్చారు. గాంధీజీ పిలుపు మేరకు 1941 ఫిబ్రవరి 13వ తేదీన అమ్మబడుడు వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయ్యారు.

కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న శ్రీ సుబ్బరాయుడు సు ఏప్రిల్ 29న మృత్యువు కబళించింది. (కం)

లారీఢీకొనిబాలరిమృతి

ఆలూరు, మే 5:

స్థానిక బస్టాండు సమీపంలో గత నెల 28న లారీ ఢీకొని గాయపడిన తిమ్మయ్య 30వ తేదీన ఆస్పత్రిలో మరణించాడు. లారీ డ్రైవరు వెంకటరెడ్డిని అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్. ఐ. శ్రీ టి. రమణాచారి తెలిపారు. (కం)

తినుబండారాలపై పన్ను : వినిమయదార్లకు బాధ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, మే 5: అమ్మకం పన్ను అనేది మీదో అనేక పన్నులు మీద పన్నులు ప్రారంభమైంది. అప్పరపన్నులు కొన్ని చిన్నవుల మీద పన్ను తొలగిస్తూ మరికొన్ని, కొన్నింటిని క్రొత్తగా ఈ పరిధిలోకి తీసుకొని లాభం, జరిగిన లాభం లేదనుకొన్నప్పుడు వాటిని పెంచడం జరుగుతూ వస్తోంది.

ఇంతకుముందు ఎవరైనా ఎరిగున్నారో లేదో తెలియదు కాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తినుబండారాలపై పన్ను విధించింది. బండకు సంబంధించిన అర్డినెన్సు ఏప్రిల్ 10న జారీ కాగా, 11న గెజిట్‌లో ప్రచురించబడింది.

తినుబండారాల ధరలను అమాంతం లాభ లక్ష్యంతో ప్రస్తుతం కొట్టు వరకు పెట్టి కేవలం గరిష్ట. సుమారు ఏడాది క్రితం హోటళ్లలో కొన్ని పదార్థాలపైన, స్టేట్ బోర్డరుపైన ధరలు నిర్ణయించిన ప్రభుత్వమే ఇప్పుడు ఆ తినుబండారాలపై పన్ను విధించడం చూసి అందరూ విస్తుపోతున్నారు.

ఈ క్రొత్తగా వచ్చిన అర్డినెన్సు అటు హోటళ్ళ వారికి నిరాశపరచేస్తూ వుండగా, వినిమయదారులకు భారాకరంగా తయారు నెన్సు వీలు కల్పిస్తోంది.

గత ఏడాది మార్చిలో ఇడ్లీ, కాఫీ, టీ, మంచి పదార్థం ధరలు పెరగడం, ఉప్మా, ప్లేటు భోజనంలపై ప్రభుత్వం ధరలు నిర్ణయించింది. బాహాటంగా రాష్ట్రంలోని హోటళ్ళన్నీ అయా చోట్లలోనూ ప్రత్యేక పదార్థాలపేరిట దండుగ విధానం ప్రవేశపెట్టాయి. మరో పదేపదేపంటే ఇప్పుడు అమ్మకంపన్ను ప్రభుత్వం విక్రయించిన ధరలకు ప్రత్యేక పదార్థాల ధరలకు కూడా వర్తిస్తుంది.

విజయవాడలో ఒకటిరెండు రోజులుగా అమ్మకం పన్ను వసూలుప్రారంభమైంది. ఉదాహరణకు మూడు రూపాయల కిల్లాపై 20 పైసలు, మూడున్నర రూ పాయల కిల్లాపై 25 పైసలు చొప్పున వినియోగదారుల నుంచి వసూలు చేయబడుతోంది.

ఇప్పుడు క్రొత్తగా అమ్మకం పన్ను వేస్తే ఇబ్బందిలేదు. గత రెండేళ్ల నుంచి కట్టాలని ఆదరలో కొనిత్యం పేమిటని, వినియోగదారులు నుంచి వసూలు చేయనిదే మాము ఎలా కట్టడం సాధ్యం అవుతుందని విజయవాడ హోటళ్ల సంఘం అధ్యక్షుడు శ్రీ హెచ్. టి. మురళీధరరావు వ్యాఖ్యానించారు.

ఉదాహరణకు రు. 10 లక్షలు టర్నోవరు చేసే హోటలు యజమాని గత రెండేళ్లకు రు. 1.30 లక్షలు ఇప్పుడు సుంకం రూపంలో తన స్వంత సొమ్ము కట్టాల్సి వుంటుంది.

హోటళ్ళతో ప్రభుత్వ వివాదం ఇవాళ క్రొత్తది కాదు. 1972నుంచీ సాగుతోంది. గదులు అద్దెకు ఇచ్చి, తినుబండారాలు సరఫరా చేయడం "సేవ" క్రిందకు వస్తుందని అప్పట్లో హోటళ్ళవారు సుప్రీం కోర్టు ద్వారా తీర్పు పొంది సుంకంనుంచి మినహాయింపు పొందారు. 78లో తిరిగి వివాదం తలెత్తగా పార్శ్వెల్లమీద మాత్రం సుంకం చెయవల్సిన, రెస్టారెంట్లలో పదార్థాలను తినడానికి అమ్మడం "సేవ" క్రిందకే వస్తుందని తీర్పు నచ్చింది. దరిమిలా 1983 ఫిబ్రవరి 23న 48వ రాజ్యాంగ సవరణ అమలులోనికివచ్చింది. సుప్రీంకోర్టు వేలకైకే మినహాయింపు ఇచ్చిందో వాటన్నిటికీ అమ్మకం పన్ను వసూలుకు తీసుకొని వచ్చేందుకు దాని ద్వారా వీలుకలిగింది.

ఆయా రాష్ట్రాలు తదనుకూలంగా అమ్మకం పన్ను చట్టాన్ని సవరించుకోవలసి వుండగా, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ మినహా తక్కిన రాష్ట్రాలు మించిన ప్రతి హోటలుకు అమ్మకంపన్ను వర్తించేలా ఈ అర్డినెన్సు జారీ అయింది.

5 శాతం అమ్మకంపన్ను విధించబడగా, అదైన అరశాతం టర్నోవరు టాక్స్, అమ్మకం పన్నుపైన 10 శాతం సర్‌ఛార్జి, సుంకంపై సుంకం కలిగి 6.5 శాతం లేదా నూటికి రు. 6.44ం చొప్పున చెల్లించాల్సి వుంటుంది.

రు. 3 లక్షల టర్నోవర్ పైబడినవారు నూటికి రు. 6.44 లు. అంతకు లోబడి వున్నవారు రు. 5.82 లు చెల్లించాల్సి వుంది.

ఏప్రిల్ 10న అర్డినెన్సు జారీఅయినా 10 రోజులపాటు దీని సంగతి ఎవరికీ తెలియదు. 16న హోటళ్ళ సంఘం వారు కార్యనిర్వహణాధికారి కలుసుకొని అమ్మకం పన్ను గడం నుంచి గాక, ఇకపై జరిగే అమ్మకాలపై తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. అంటే అప్పటికే అర్డినెన్సు జారీ అయిపోయిన విషయం ఎవరికీ తెలియదు.

ఈ అర్డినెన్సు 2.2.1983 నుంచి అమలులోనికి వచ్చేవిధంగా జారీఅయింది. ఆలోగానుండా 1978 నుంచి అనేక మెంట్లను తిరగతోడటానికి కూడా అర్డినెన్సు వీలు కల్పిస్తోంది.

గత ఏడాది మార్చిలో ఇడ్లీ, కాఫీ, టీ, మంచి పదార్థం ధరలు నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పుడు ఆ తినుబండారాలపై పన్ను విధించడం చూసి అందరూ విస్తుపోతున్నారు.

రాలామహేంద్రపై కేసు కొట్టివేత

పూనే, మే 5:

ప్రముఖ సినీదర్శకుడు శ్రీ బాలా మహేంద్రపై చేయబడిన ఫిర్యాదు, దగా వారోపణలను కొట్టివేస్తూ జ్యుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ ఆర్.ఎన్. పండిట్ తీర్పునిచ్చారు. సినీమా అండ్ "టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్‌లో 1980లో ప్రవేశం పొందినప్పటి అయిన అనుసరించి మార్గాలు పట్ల విరుద్ధ మయినవని ప్రాసిక్యూషన్ చేసిన ఆరోపణలు రుజు కాలేదని మేజిస్ట్రేటు పేర్కొన్నారు. పత్రికలపై సంతకాలు చేసిన ముగ్గురు శ్రీలంక జాతీయులకు హైకమీషన్ ద్వారా సమన్లు కూడా పోలీసులు పంపలేక పోయారని తెలిపారు.

తమిళనాడు ప్రభుత్వం 1980 లో మాకే లాభాలు చేసింది. ఒక డిప్లొమా పిల్లవాడు ఇందుకు అవకాశం చేసుకున్నది. పోస్టులో నిరూపించగలిగినా ఆ నేరానికి ఏ దిగంతో సంబంధం పుట్టలు ప్రాసిక్యూషన్ విడుపించలేక పోయిందని మేజిస్ట్రేటు భావించారు. అదీగాక ఇన్స్టిట్యూట్ అప్పటి విద్యార్థిని అసలు ఇలాంటి ఫిర్యాదు చేయనేలేదని కోర్టు ఎదుట సాక్షిగా కూడా అయినప్పటికీ హాజరు పరచలేక పోయి దని పేర్కొన్నారు, అలుగేంద్రగా కేసు నడచింది.

బాలా మహేంద్ర ప్రతిభకు ఇన్‌స్టిట్యూట్ బంగారు పతకం బహుమతిగా నిలిచింది. అగ్రశ్రేణి ఛాయాగ్రాహకుడుగా ఎదిగిన పొందాడు. కొన్ని చిత్రాలకు దర్శకుడుగా వున్నాడు. వాటిలో శ్రీదేవి కథానాయకి గల హిందీ చిత్రం "బ్రా" చెప్పుకొంటోంది.

దోపిడిదొంగల ముఠా చెతిలో పదిమంది హతం

ఆగ్రా, మే 5

ఆర్థిక పోదరుల కుటుంబాలకు చెందిన పదిమందిని ఒక దోపిడి దొంగల ముఠా అగ్రజిల్లా మఠాబారి గ్రామంలో గుడివారంలో తి కాల్చి చంపేట్టు పోలీసులు తెలిపారు.

మృతి చెందిన వారిలో ఇద్దరు స్త్రీలు అదుగురు పిల్లలు పనిచేసుకుంటున్న ఒక పోలీసుని ముందు చంపి ఈ ముఠా అనంతరం ఇంటిపై దాడిచేసింది. వ్యక్తిగత కక్షలే ఇందుకు కారణం గుని ఉత్తరప్రదేశ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. యస్. చతుర్వేది విలేకరులతో చెప్పారు.

రక్తశుద్ధికి మరో ప్రక్రియ

న్యూఢిల్లీ, మే 5:

రక్తనాళాల్లో ప్రవహించే రక్తం నుంచి పనికరానివదార్థాలను తొలగించే క్రొత్త ప్రక్రియను శాస్త్రజ్ఞులు అభివృద్ధి చేశారు. దీనివల్ల మధుమేహ వ్యాధి సంక్రమించిన వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

రక్తశుద్ధికి ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతి బట్టతో కూడుకున్నదే గాక కొంగికి చాలా బాధాకరంగా ఉంటున్నది. ఈ పద్ధతిలో ఇప్పుడు చాలా పరిమితులు ఉన్నాయి.

ఆధునికతం దుష్ఫలితాలు బట్టతో జరిగే కొత్త ప్రక్రియలోనికి ఎక్కువగా బాధను కలిగించదు. మూత్రపిండాల పనితీరుమీద విశేషమైన ఎక్కువగా అయ్యేట్లు చేయగల ద్వారా రక్తంలో మలినాలను తొలగించడానికి జరిగిన ఈ పరిశోధన పిలుపునిస్తుంది. సంస్థలోని మూత్రపిండాల విభాగం అధిపతి ప్రొఫెసర్ కె. కె. సుబ్బయ్యగారు పిలుపుకి ఈ విషయాలు తెలిపారు.

ఈ ప్రక్రియ క్రింద ప్రత్యేకంగా తయారుచేసిన ఎక్కువ రసాయనిక ద్రావణాన్ని గంటకు పదిహేనుసార్లు ప్రతి బాగు మనుషులకు పరిశీలించి 2000 మిల్లీలీటర్ల రోజు కొనుగోలు తాగిస్తారు. వారికి మందు మూడు వ్యాయామాలు చేస్తారు.

ఈ కొత్త ప్రక్రియను రూపొందించినందుకు శ్రీ సుబ్బయ్యగారికి ఏ పి. సంస్థవారు 1981 బహుమతి అందించింది.

అయితే ఈ ప్రక్రియను మూత్రపిండాలు అనర్హమని చేయక శీఘ్రంగా ప్రయోగించకూడదు. ప్రయోగం అయితే ఇప్పుడు రక్తశుద్ధి పద్ధతిలో పోలిస్తే కష్టతరం అంగీకారం అవిపనిచేయడమే శ్రీ సుబ్బయ్య అన్నారు.

విమలా శర్మపై ఎన్నిక దావా

జబల్‌పూర్, మే 5:

ఇటీవలి శాసనసభ ఎన్నికలలో ఉదయపుర (భోపాల్) నియోజకవర్గం నుండి ఎన్నికైనట్లు ప్రకటించబడిన శ్రీమతి విమలా శర్మ (కాంగ్రెస్-ఐ)పై ఓడిపోయిన వి. ఇ ఎ. అభ్యర్థి శ్రీ కౌషల్‌సింగ్ మధ్య ఎదేశ్ హైకోర్టులో ఎన్నికల దావా వేశారు.

శ్రీమతి విమలాశర్మ ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఎన్. డి. శర్మ భార్య. ఆమె ఎన్నికల ప్రచారంలో అక్రమ పద్ధతులకు పాల్పడ్డారని, ప్రభుత్వోద్యోగి అయిన తన భర్తనుపయోగించి ఓటర్లను ప్రలోభపరచి విద్యార్థులు ఆరోపించారు పిటిషనరు. ఆమె ఎన్నికను సవాలు చేశారు.

నేడే చూడండి



రోజూ 3 ఆటలు

సుభాష్ ముషీరాబాద్ రాధిక కాప్రా 2.30 6.00 9.00

మీరాలిక్స్ లక్డికాపూల్ 2 6 9 — శీష్‌మహల్ ఆమీర్‌పేట్ 2.45 6.45 9.45

రామకృష్ణ 70 ఎంఎం హైదరాబాద్ రోజూ ఉ. 11-15 గం.కు — రాజేశ్వర్ సికింద్రాబాద్

నవీన్ వరంగల్ విజయమహల్ కొత్తగూడెం

సుందర్ కమ్మం

— చిత్రమా ఫిలింస్ విడుదల

కేవలం 9 రోజులు మాత్రమే!

సికింద్రాబాద్‌లో ఆదివారం మే 14 అనియాలో కెల్ల గొప్ప ప్రదర్శన

"నేషనల్ సర్కస్"



పేరేడ్ (జింఖానా) గ్రౌండు

సికింద్రాబాద్

(ఫోన్: 77644)

రోజూ 3 ప్రదర్శనలు: 3.00 6.30 & 9.30

ప్రవేశపు రేట్లు: రు. 10, 7, 5 & 3. 3 & 10 ఎండ్ల వయస్సు వరుసగా పిల్లలకు: రు.7/- రు.5/-రు.3/-& రు 2/- అడ్వాన్సు బుకింగ్: రూ. 10/- & రూ. 7/. రి సి, తరగతికి (రూ.10/) సీటు నెంబర్లతో వర్కస్ ఆవరణలో ఉ. 9 గం. & మ. 1 గం. మధ్య యివ్వబడును.

హైదరాబాదులో వర్కస్ ప్రదర్శ...

కలుపు తప్పక చదవ...

విశ్వనాథ సత్యనారాయణ, దేవులపల్లి కృష్ణశాస్త్రి, వేలూరి శివరామశాస్త్రి, చెల్లపిల్ల వెంకటశాస్త్రి, శ్రీశ్రీ, తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రి, కాటూరి వెంకటేశ్వరరావు, వేదుల సత్యనారాయణశాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, మల్లంపల్లి సోమశేఖరశర్మ, భావరాజు వెంకట కృష్ణారావు, ... సుబ్బారావు, పుట్టపర్తి నారాయణాచార్యులు, ... రామచంద్ర పిలకా గణపతిశాస్త్రి, విద్వాన్ విశ్వం, ... నరసింహం, ... రంగనాథరామ ... కట్టెట్ట తిమ్మవా ... అనంతకృష్ణశర్మ, పానుగల్లు లక్ష్మీ నరసింహం, ... మూర్తి, జి. కృష్ణారావు, కె. వి. ... శరణ్య, కొత్త సత్యనారాయణ ... రామన, కవి ... చిలుకూరి ... మూరి ... వేదం వెంకటరాయశాస్త్రి, ... పాము ... దర్శనం, చలం, రాచకొండ ... రావు, చక్రవర్తి రాజగోపాలాచారి, ... సీతారామ మూర్తి, బి. జి. ఎల్. స్వామి, నిడుదవోలు వెంకటరావు, హెచ్. ఎస్. బ్రహ్మానంద, సర్వేశాయి తిరుమలరావు, ఆరుద్ర, కవికోకిల దువ్వూరి రామిరెడ్డి, విక్రాల శేషాచార్యులు, దాశరథి, డా. సి. నారాయణరెడ్డి, గుంటూరు శేషేంద్రశర్మ, దుర్గాబాయి దేశముఖ్.

భారత సుందరి

జపానువారి సాంకేతిక పరిజ్ఞానములో అద్భుతము

అడ్వాన్సు విడీ వంపనవసరం లేదు. గొప్ప అవకాశము — భారత దేశంలో మొట్టమొదటిసారిగా టు-ఇన్-వన్ (స్టీరియో & రేడియో రికార్డర్) కేవలం రు.170/- లకే పొందవచ్చును. రెండు సంవత్సరాల గ్యారంటీ స్టాకున్నంత వరకే ఈ అవకాశం మొదటి 50 అడ్డుకు మిమ్ మిక్సర్ - కం - రైస్ కుక్కర్ ఉచిత బహుమతితో సరుకు రేట్లకు సరఫరా చేయబడును. వేడే అడ్డు వంపండి. మొదటివచ్చినవారికి మొదటి ప్రాధాన్యత.

MUSIC MAHAL
P.B.No.9405, Delhi-110031.

ఉన్నత మైనది రక జన్మ!



అంబికా దర్బార్ బత్తి తయారు చేయువారు:

అంబికా కెమికల్ ప్రొడక్ట్స్ (రిజిస్టర్డ్) ఏలూరు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radka Krishna. Phones: 36992, 35867.